RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :129 ఆదివారం , ఆగష్టు 24, 2025, పేజీలు -20 వెల :5/-



## పేద బడుగు బలహీన వర్గాల కోసం రేవంత్ సర్కార్

తెలంగాణ పత్రిక ప్రతినిధి

తెలంగాణలో పేదల గుండెల్లో వెలుగులు నింపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం. బడుగు, బలహీన వర్గాల జీవితాలను మార్చే విధంగా ఒకటి కాదు, రెండు కాదు.. ఎన్నో ఎన్నో మరెన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు కొత్త ఊరట కలిగిస్తోంది. వృద్ధుల పెన్షన్లు రైతుల బంధు నుండి ఇళ్లు ఉచిత బస్సు ప్రయాణం నుండి విద్యార్థుల భవిష్యత్తు వరకు ప్రతి వర్గానికీ చేయూత అందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం "ప్రజల పాలన ప్రజల కోసం" అనే స్ఫూర్తితో ముందుకు సాగుతోంది. ప్రజల కష్టాలు అర్థం చేసుకుని ఒక్కొక్కరి కలను నెరవేర్చే దిశగా కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కారు రాష్ట్ర వ్యాప్తంగా ప్రశంసల వర్షం కురిపిస్తోంది. ఇంత మంచి ప్రభుత్వం మునుపెన్నడూ చూడలేదు అని ప్రతి ఊరి ప్రతి వాడ, ప్రతి గల్లీ ప్రజలు గొంతెత్తి చెబుతున్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పథకాలు పేదలకు పునాదిగా మారిన సంక్షేమం అందుకే ఈనాడు తెలంగాణ అంతటా కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రశంసల జల్లు కురిపిస్తున్న ప్రజలు.

## కెసిఆర్ సవరణతో బిసిలకు తీరని అన్యాయం

- ఓట్ల చోరీపై రాష్ట్రంలోనూ నిరసనలు
- పార్టీపరంగా బీసీలకు 42 శాతం టికెట్లు
- బిసి బిల్లుపై సుప్రీంలో సవాల్‌కు నిర్ణయం
- గాంధీభవన్ సమావేశంలో సిఎం రేవంత్ వ్యాఖ్యలు



హైదరాబాద్,ఆగస్ట్23: ఓట్ల చోరీ వ్యవహారంపై ఏఐసీసీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించేందుకు అధికార కాంగ్రెస్ పార్టీ సిద్ధమైంది. ఈ క్రమంలోనే ఓట్ల చోరీకి సంబంధించిన ప్రచార లోగోను సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్, పీఏసీ సభ్యులతో కలిసి లోగోను విడుదల చేశారు. ఓట్ల చోరీపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల భాజపాపై విమర్శలు ఎక్కుపెట్టిన విషయం తెలిసిందే. 2లో



## సల్వాజుడుంపై అది సుప్రీం తీర్పు

-దానిని హోంమంత్రి చదివితే బాగుంటుంది

-ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి 2లో

## టెక్నికల్‌గా బిఆర్ఎస్‌లోనే ఉన్నా

సిఎం రేవంత్‌ను మాత్రం కలిశా

నోటీసులపై గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి 2





2

## స్పీకర్ నోటీసులపై సర్వత్రా ఉత్కంఠ

- ఏం జరుగుతుందో అని రాజకీయంగా చర్చ
- ఉప ఎన్నికలపై ఆశ పెట్టుకున్న బిఆర్ఎస్
- ఐదుగురు ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ



## ఉత్తరాఖండ్‌లో మరోమారు వరదలు

- యువతి మృతి...మరో వ్యక్తి గల్లంతు
- ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు, వరదల పరిస్థితి కొనసాగుతోంది. చమోలి జిల్లాలోని ధరాలి పట్టణంలో భారీ వర్షంతో తలెత్తిన వరదల వివరాలు2లో

## యూరియా కొరతపై కేంద్ర,రాష్ట్రాల హైడ్రామా

-రైతులను ఆదుకోవడంలో పూర్తిగా విఫలం

-మండిపడ్డ బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు

హైదరాబాద్,ఆగస్ట్23 :

రైతు ప్రయోజనాలు పక్కన బెట్టి, ఎరువుల కొరత విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హైడ్రామాకు తెరతీసాయని మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. యూరియా కొరత తీర్చడంపై దృష్టి పెట్టడం మానేసి, తమ తప్పు లేదన్నట్లు- చేతులు దులుపుకోవడం సిగ్గుచేటన్నారు. 'దేశంలో యూరియా కొరత లేదని ఒకవైపు కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తుంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం కేంద్రం ఇవ్వడం లేదంటున్నారు. 2

## మంచి చేస్తుంటే అడ్డుపడడం సహజం

మూసీ పునరుద్దరణలో వెనక్కి పోము

మంత్రి శ్రీధర్ బాబు స్పష్టీకరణ

హైదరాబాద్,ఆగస్ట్23 :

సాధారణంగానే ఏదైనా మంచి పని చేసేటప్పుడు కొందరూ కావాలనే అడ్డుపడుతుంటారని మూసీ విషయంలోనూ ఇదే జరుగుతోందని, భావి తరాల కోసం నీటి వనరుల పరిరక్షణలో ఇతర రాష్ట్రాలకు తెలంగాణను రోల్ మోడల్ గా నిలుపుతామని మంత్రి శ్రీధర్ బాబు పునరుద్ఘాటించారు. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టౌన్ ప్లానర్స్ ఇండియా తెలంగాణ స్టేట్ రీజినల్ ఛాప్టర్ ఆధ్వర్యంలో శనివారం బంజారాహిల్స్ లోని పార్క్ హయాత్ హోటల్ లో 'పాలసీస్ అండ్ స్ట్రాటజీస్ టూవార్డ్స్ బయోఫిలిక్ అర్బనిజం' అనే అంశంపై ఏర్పాటు- చేసిన సౌత్ జోన్ కాన్ఫరెన్స్ ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరాల అభివృద్ధికి సరైన ప్రణాళికే పునాది అని అన్నారు.పర్యావరణం, సుస్థిరత లేకుండా ఆర్థికాభివృద్ధి సాధ్యం కాదన్నారు. భవనాలను నిర్మించడమే అభివృద్ధి కాదని, ప్రస్తుత పరిస్థితుల్లో పర్యావరణ పరిరక్షణతో కూడిన వృద్ధి ఆవశ్యకమన్నారు. ఆర్థిక భవిష్యత్తుకు పట్టణ ప్రణాళికే పునాది అని నొక్కి చెప్పారు. మనం రూపొందించే ప్రతి విధానం, కాపాడే ప్రతి అడవి, పునరుద్ధరించే ప్రతి నది, సృష్టించే ప్రతి జీవనోపాధి - ఇవన్నీ తరాల మధ్య న్యాయానికి సంకేతాలని వివరించారు. పట్టణ ప్రాంతాల్లో పచ్చదనం అభివృద్ధి, కార్బన్ - న్యూట్రల్ గ్రోత్, జల సంరక్షణ, సుస్థిర రవాణాలో తెలంగాణ అవలంభిస్తున్న విధానాలు, తీసుకున్న చర్యలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించుకుంటే సుస్థిరాభివృద్ధితో కూడిన నగరాలను అభివృద్ధి చేయొచ్చన్నారు. వాతావరణ మార్పులు, పట్టణ వరదలు, - మిగతా2లో



## యూరియా సరఫరా పెంచేందుకు అన్ని చర్యలు

హైదరాబాద్,ఆగస్ట్23 : రాష్ట్రానికి యూరియా సరఫరాను పెంచేందుకు మా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని, ప్రతిపక్షాల దుష్ప్రచారంతో రైతులు ఆందోళనకు గురి కావొద్దని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు విజ్ఞప్తి చేశారు. రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్‌ఎఫ్‌సి ఎల్) యాజమాన్యం, వ్యవసాయ శాఖ, పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులతో శనివారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌ఎఫ్‌సిఎల్ లో ఉత్పత్తి నిలిచిపోవడానికి గల కారణాలపై ఆరా తీశారు. ఈ సీజన్ లో 145 రోజుల్లో 40 రోజులు మాత్రమే ప్లాంట్ పనిచేయడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. తరచూ ఇలాంటి పరిస్థితులు తలెత్తుతుంటే శాశ్వత చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ఆర్‌ఎఫ్సీఎల్ సీఈవో అలోక్ సింఘాల్ ను ప్రశ్నించారు. మిమ్మల్ని మేం కేవలం వ్యాపారవేత్తలుగా మాత్రమే చూడటం లేదని, రాష్ట్రాభివృద్ధిలో మాతో కలిసి నడిచే భాగస్వామిగా చూస్తున్నామని స్పష్టం చేశారు. ప్లాంట్ పునరుద్ధరణకు రూపొందించిన - మిగతా2లో

## 5 లక్షలతో పేదల ఇంటి నిర్మాణం అసాధ్యం



- కనీసం 12 లక్షలకు పథకం పెంచాలి
- మంత్రి పొంగులేటితో ఈటెల రాజేందర్ భేటీ
- మల్కాజిగిరి సమస్యలపై చర్చ

హైదరాబాద్,ఆగస్ట్23 :

బిజెపి ఎంపిలు అయినప్పటికీ.. రాష్ట్ర అభివృద్ధి కోసం అవసరమైన అనుమతులు, నిధులు ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతున్నామని మల్కాజ్‌గిరి ఎంపి ఈటెల రాజేందర్‌అన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు విషయంలో ఆయన శనివారం సచివాలయంలో గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణకు కేంద్రం నుంచి ఎక్కువగా నిధులు రావాలని తాము కోరుకుంటామన అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో తమను సంప్రదించలేదని పేర్కొన్నారు. తమ దృష్టికి వచ్చిన కొందరు పేదల జాబితాను మంత్రికి అందించామని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పథకం కింద ఇంటి నిర్మాణం రూ.5 లక్షలతో పూర్తి కావడం లేదని, కనీసం రూ.12 లక్షలు ఇవ్వాలని కోరారు. నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించకపోవడంతో వాటిలో దొంగలు పడుతున్నారని అన్నారు. జవహర్‌నగర్‌లో మాజీ సైనికోద్యోగులకు సంబంధించిన భూముల్లో 30 ఏళ్ల క్రితం నిర్మించిన ఇళ్లను కూల్చడం సరికాదని ఈ-టె-ల స్పష్టం చేశారు. మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని - మిగతా2లో

## హైడ్రా రాకతో తగ్గిన ఆక్రమణలు

దేశంలో ఎక్కడా ఇలాంటి సంస్థ లేదు

నాలాలను రక్షించంతో పాటు...ఆక్రమణలు తొలగిస్తున్నాం

హైడ్రా కమిషనర్ రంగనాథ్

## సిరిసిల్ల కార్మికులను ఆదుకోండి

- రూ.35.48 కోట్ల బ్యాక్ బిల్లింగ్ బకాయిలు మాఫీ చేయండి

- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు కెటిఆర్ లేఖ

వివరాలు2లో

## అమెరికాలో ఘోరరోడ్డు ప్రమాదం

ఐదుగురు యాత్రికుల దుర్మరణం

న్యూయార్క్,ఆగస్ట్ 23 : అమెరికాలోని న్యూయార్క్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పెంబ్రోక్ శివారులో యాత్రికుల బస్సు బోల్తాపడడంతో ఐదుగురు దుర్మరణం చెందారు. పలువురు గాయపడడంతో హెలికాప్టర్లలో వారిని ఆస్పత్రికి తరలించారు. 50 మంది బస్సులో నయాగారా నుంచి న్యూయార్క్‌కు వెళ్తుండగా అదుపు తప్పి బోల్తాపడింది. ప్రయాణికులు సీటు- బెల్ట్ ధరించకపోవడంతో త్వరగా బయటకు తీసి ఆస్పత్రికి తరలించారు. దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. భారత్, చైనా, ఫిలిఫ్ఫీన్స్‌కు చెందిన యాత్రికులు నయాగారా జలపాతం అందాలను వీక్షించి వస్తుండగా ఈ ప్రమాదం చోటు-చేసుకుంది. భారీగా ట్రాఫిక్ జామ్ కావడంతో క్రేన్ సహాయంతో వాహనాన్ని పక్కకు తొలగించారు. ఈ ఘటన న్యూయార్క్ గవర్నర్ క్యాథీ హోచుల్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పోలీసులు, రెస్క్యూ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## మంచి చేస్తుంటే అడ్డుపడడం సహజం

-మొదటిపేజీ తరువాయి: పర్యావరణ కాలుష్యం, భూగర్భ జలాల తరుగుదల, పట్టణీకరణ, తరిగిపోతున్న పచ్చదనం తదితర అంశాలను దృష్టిలో ఉంచుకుని నగర ప్రణాళికలను రూపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటీ-పీఐ ప్రెసిడెంట్ ఎన్ కే పటేల్, సెక్రటరీ జనరల్ కుల్ శ్రేష్ఠ, కో-ఆర్డినేటర్(-బె-స్కో అడ్మిన్) ప్రదీప్ కుమార్, ఐటీ-పీఐ - తెలంగాణ రీజనల్ ఛాప్టర్ ఛైర్మన్ ఎస్.దేవేందర్ రెడ్డి, కార్యదర్శి కె.మురళీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 5 లక్షలతో పేదల ఇంటి నిర్మాణం అసాధ్యం

-మొదటిపేజీ తరువాయి: డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు, సమస్యలను పరిష్కరించడానికి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తాజాగా రాష్ట్ర మంత్రితో భేటీ-అయ్యారు. ఈ సందర్భంగా సెక్రటేరియట్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసిన ఆయన సమస్యలపై వివరణాత్మక చర్చ నిర్వహించారు. మల్కాజిగిరి ఎంపీ పరిధిలో పేదలకు కేటాయించాల్సిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో సమస్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. గతంలో తప్పిపోయిన పేద జాబితాను మంత్రి పొంగులేటికి అందించినప్పటికీ, ఇప్పటివరకు కేటాయింపులు సక్రమంగా జరిగేవి లేవని, అలాటెమెంట్ పత్రిక పూర్తి కాకపోవడంతో భూములు దొంగల వుటకు చేరుతున్నాయని చెప్పారు. అలాగే, ఐదు లక్షల రూపాయలతో పేదవారు ఇల్లు కట్టే పరిస్థితి కుదరదని, నిజానికి కనీసం 12 లక్షలుగా ఖర్చు ఉంటుం-దని ఈటల రాజేందర్ వివరించారు. జవహర్ నగర్‌లో ఉన్న భూములు ప్రభుత్వానికి సంబంధం లేకుండా, మాజీ డిఫెన్స్ అధికారులకు కేటాయించబడినందుకు విమర్శలు వ్యక్తం చేశారు. 30 ఏళ్లుగా ఉన్న ఇండ్లను కూల్చడం కరెక్ట్ కాదని, 60-80 గజాల భూముల్లో ఇళ్ళు నిర్మించినవారు కటిక పేదలే కాక ధనవంతులైనవారే కాదని అన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబును కలిసే అవకాశం లేకపోవడంతో ఉత సమావేశం ఏర్పాటు-చేయలేకపోవడంపై బాధ వ్యక్తం చేశారు. ఇళ్ల నిర్మాణానికి కేంద్రం నేరుగా సహాకరించకపోవడం, అవసరమైతే కేంద్రంతో చర్చలు చేస్తామనే వైపు ఆయన వెల్లడించారు. కేంద్రం , రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వ్యవహారాల్లో నియమాలు, బాధ్యతలపై కూడా ఈటల రాజేందర్ స్పష్టత ఇచ్చారు. రాష్ట్ర మంత్రులు బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరాన్ని గుర్తు, కేంద్రంపై మాత్రమే ఒత్తిడి చూపడం సరైనది కాదని పేర్కొన్నారు. అంతేకాక, ఈటల రాజేందర్ ఉప రాష్ట్రపతి అభ్యర్థి కోసం పార్టీలు ఓట్ల కోసం అభ్యర్థన చేయాలని సూచించారు. ఈ భేటీ-, మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని పేదల ఇళ్ల సమస్యను పరిష్కరించడానికి కేంద్రం , రాష్ట్ర ప్రభుత్వాలు సరైన చర్యలు తీసుకునే దిశగా ముందడుగు కాగలదనే దృక్పథాన్ని ప్రసారం చేస్తుంది.

## సిరిసిల్ల కార్మికులను ఆదుకోండి

హైదరాబాద్,ఆగస్ట్23 : సిరిసిల్లలోని పవర్ లూమ్ కార్మికులు ఎదుర్కొంటున్న తీవ్ర ఆర్థిక సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. పవర్ లూమ్ కార్మికులపై పడుతున్న రూ.35.48 కోట్ల బ్యాక్ బిల్లింగ్ బకాయిలను మాఫీ చేసి, వారికి రావాల్సిన రూ.101.77 కోట్ల విద్యుత్ సబ్సిడీని వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు లేఖ రాశారు. సిరిసిల్ల ప్రాంతం పవర్ లూమ్ పరిశ్రమకు ప్రసిద్ధి చెందిందని, ఇక్కడ సుమారు 25 వేల పవర్ లూమ్‌లు నడుస్తున్నాయని లేఖలో కేటీ-ఆర్ వివరించారు. మారిన మార్కెట్ పరిస్థితులతో బతకలేక ఆత్మహత్యలే శరణ్యం అనుకున్న సిరిసిల్ల నేతన్నల తలరాత మార్చేందుకు తమ హయాంలో బతుకమ్మ చీరల పథకం తీసుకొచ్చామన్నారు. బతుకమ్మ చీరల ఆర్డర్ తో సిరిసిల్ల నేతన్నలకు చేతినిండా పని దొరకడంతో పాటు స్థిరమైన ఆదాయం లభించిందని తెలిపారు. అయితే ప్రస్తుతం పవర్ లూమ్ యూనిట్లు- ఎదుర్కొంటున్న సమస్యలు కార్మికులను తిరిగి ఆత్మహత్యల వైపు నెడుతున్నాయని కేటీ-ఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. కుటీర పరిశ్రమల కేటగిరీ కింద 50 శాతం విద్యుత్ టారిఫ్ సబ్సిడీ పొందుతున్న యూనిట్లు-, అవగాహన లోపంతో ఎస్ఎస్ఐ యూనిట్లుగా మారడంతో ఇండస్ట్రీ-÷-ర3 కేటగిరీ కిందకు వచ్చాయని కేటీఆర్ వివరించారు. ఈ క్రమంలో హైకోర్టు ఆదేశాల మేరకు 127 ఎస్ఎస్ఐ యూనిట్లకు, అలాగే 191 ఇతర యూనిట్లకు మొత్తం రూ.35.48 కోట్లు- బ్యాక్ బిల్లింగ్ బకాయిలు పడ్డాయని తెలిపారు. ఈ భారీ మొత్తాన్ని చెల్లించే స్థితిలో కార్మికులు లేరని, ఫలితంగా వారికి పవర్ లూమ్స్ నడపడం కష్టంగా మారిందన్నారు. పవర్ లూమ్స్‌కు ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ.101.77 కోట్ల సబ్సిడీ విడుదల కాకపోవడంతో, సిరిసిల్ల కో-ఆపరేటివ్ ఎలక్ట్రిక్ సప్లయ్ సొసైటీ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నదని కేటీఆర్ తెలిపారు. టీ-జీఎస్‌పీడీసీఎల్‌కు చెల్లించాల్సిన విద్యుత్ కొనుగోలు ఖర్చులను కూడా చెల్లించలేకపోతున్నదని వివరించారు. నేత కార్మికులను ఆదుకోవడానికి, వారి జీవనోపాధిని కాపాడటానికి ప్రభుత్వం వెంటనే స్పందించాలని కేటీ-ఆర్ కోరారు. బకాయిలను మాఫీ చేసి, సబ్సిడీలను విడుదల చేసి నేతన్నల జీవితాల్లో వెలుగులు నింపాలని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్కకు కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.

## యూరియా కొరతపై కేంద్ర,రాష్ట్రాల హైడ్రామా

-మొదటిపేజీ తరువాయి: వీరద్దరిలో ఎవరు నిజం? ఎవరు అబద్ధం? ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వమా? లేక రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వమా' అని హరీశ్ రావు నిలదీసారు. దేశవ్యాప్తంగా 143 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమైతే, అందుబాటు లో 183 లక్షల మెట్రిక్ టన్నులు ఉన్నాయని, ఇప్పటికే 155 లక్షల మెట్రిక్ టన్నులు విక్రయించామని కేంద్రం ప్రకటించిన విషయాన్ని గుర్తు చేసారు. ఇదే విధంగా, ఉఅ 45 లక్షల టన్నుల అవసరానికి 49 లక్షల టన్నులు అందుబాటు-లో ఉన్నాయని, కఔ 58 లక్షల టన్నుల అవసరానికి 97 లక్షల టన్నులు అందుబాటు-లో ఉన్నాయని కేంద్రం తెలిపిందని తెలిపినట్లు- గుర్తు చేసారు. కేంద్ర ప్రభుత్వ గణాంకాలు నిజమైతే, రైతులకు ఎరువులు అందించడంలో విఫలమైన రాష్ట్ర ప్రభుత్వమే తప్పిదానికి బాధ్యత వహించాలన్నారు. దేశం మొత్తంలో ఎరువుల కొరత లేకపోయినా, తెలంగాణలో మాత్రం రైతులు ఇబ్బందులు పడుతుండటం రేవంత్ సర్కారు నిర్లక్ష్యాన్ని చూపుతుందని విమర్శించారు. రైతులను మోసం చేయడం మానేసి, తక్షణమే అవసరమైన ఎరువులు రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.

## ఉత్తరాఖండ్‌లో మరోమారు వరదలు

డెహ్రాడూన్,ఆగస్ట్23(ఆర్ఎన్ఎ): ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు, వరదల పరిస్థితి కొనసాగుతోంది. చమోలి జిల్లాలోని థరాలి పట్టణంలో భారీ వర్షంతో తలెత్తిన వరదల దుర్ఘటనల్లో ఓ యువతి మృతి చెందింది. మరో వ్యక్తి జాడ తెలియకుండా పోయింది. ఈ జిల్లాలో ఇప్పటి పరిస్థితి గురించి అధికారులు శనివారం ప్రకటన వెలువరించారు. భారీ వర్షంతో ఈ పట్టణం అతలాకుతలం అయింది. అనేక చోట్ల ఇళ్ల వద్ద భారీ స్థాయిలో బురద మేటలు వచ్చి చేరాయి. అనేక మార్కెట్‌లలో అడుగుతీసి అడుగు వేయడానికి వీల్లేకుండా ఉంది. ప్రజలు ఎక్కడికక్కడ బందీ పరిస్థితిని ఎదుర్కొన్నారు.పూర్తి స్థాయిలో సహాయక చర్యలు చేపట్టినట్లు- రాష్ట్ర విపత్కర పరిస్థితుల నిర్వహణ కేంద్రం తెలిపింది. వరద కాలువ తున్ని గధేర పొంగిపొర్లుతూ సమీపంలోని పిందార్ నదిలో ఉధృత రీతిలో చేరుకునే క్రమంలో మధ్యలోని అనేక ప్రాంతాలు జలమయం అయ్యాయి. దారి పొడవునా అనేక వాహనాలు బురదలో కూరుకుపొయ్యాయి. ఓ ప్రాంతంలో జరిగి,న దుర్ఘటనలో ఓ మహిళ మృతి చెందింది. వరదల తీవ్రతకు ఓ వ్యక్తి కొట్టు-కుపోయాడు. ఇప్పటికీ అనేక చోట్ల పలువురి ఆచూకి లేకుండా పోయింది. పరిస్థితిపై ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి స్పందించారు. మహిళ మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. సహాయక చర్యలకు ఆదేశించారు.

# కెసిఆర్ సవరణతో బిసిలకు తీరని అన్యాయం

-మొదటిపేజీ తరువాయి: హై ఓట్ల చోరీని అడ్డుకుందామని.. రాహుల్ గాంధీ పోరాటానికి మద్దతిద్దామని పిలుపునిచ్చారు. రాహులం చేస్తున్న ఆందోళనకు మద్దతుగా రాష్ట్రంలోనూ ఆందోళనలునిర్వహించాలని నిర్ణయించారు. ఇకపోతే తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో కాంగ్రెస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. హైకోర్టు తీర్పు నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించిన నేతలు.. పార్టీపరంగా బీసీలకు 42 శాతం టికెట్లు- ఇవ్వాలని నిర్ణయించారు. శనివారం సాయంత్రం గాంధీభవన్‌లో నిర్వహించిన కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ- సమావేశంలో పలు అంశాలపై నేతలు చర్చించారు. రాష్ట్రస్థాయిలో పెండింగ్‌లో ఉన్న కమిటీల నిర్మాణంపై చర్చించారు. ఏఐసీసీ పిలుపు మేరకు ఓట్ చోరీ, గద్దీ ఛోడ్ ఉద్యమం చేపట్టాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన లోగోను ఆవిష్కరించారు. యూరియా కొరతపై భారత రాష్ట్ర సమితి, భాజపా చేస్తున్న రాజకీయాలు కూడా నేతల మధ్య చర్చకు వచ్చినట్టు- సమాచారం. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు 50 శాతం మించకుండా కేసీఆర్ చట్టం తెచ్చారని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఈ అడ్డంకిని తొలగించడానికి ఆర్డినెన్స్ తెచ్చామని పీఏసీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. కేసీఆర్ తెచ్చిన చట్టాన్ని సవరించడానికి ఆర్డినెన్సు తెచ్చామని.. దాన్ని గవర్నర్ కేంద్రానికి పంపారని తెలిపారు. ఎట్టిపరిస్థితుల్లో బీసీలకు మేలు జరగాల్సిందేనని సీఎం అన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట నిలబడాలన్న సీఎం రేవంత్.. కేసీఆర్ తెచ్చిన చట్టం ప్రకారం బీసీలకు ఒక్క శాతం రిజర్వేషన్ కూడా రాదన్నారు. 90 రోజులలో రాష్ట్రపతి బిల్లులను ఆమోదించాలన్న అంశంపైన సుప్రీం కోర్టులో మన రాష్ట్ర వాదనలు వినిపించడం కోసం ఇద్దరు న్యాయవాదులను నియమించామని సీఎం చెప్పారు. అందులోనే రాష్ట్రపతి దగ్గర ఉన్న మన బీసీ బిల్లు అంశం ప్రస్తావనకు వస్తుందని చెప్పారు. విడిగా సుప్రీం కోర్టుకు వెళ్తే కేసు లిస్ట్ కావడానికి చాల సమయం పడుతుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్, బీజేపీ కలిసి యూరియా కొరత పైన డ్రామాలు ఆడుతున్నాయని సీఎం విమర్శించారు. యూరియా



ఇచ్చే పార్టీకే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో మద్దతు ఇస్తానని కేటిఆర్ అనడంలోనే వాళ్ల తీరు అర్థం అవుతుందని సీఎం ఎద్దేవా చేశారు. యూరియా కోసం నాలుగు సార్లు కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, అనుప్రియా పటేల్ ను కలిశానని.. యూరియా పంపిణీ పైన క్షేత్రస్థాయిలో మానిటరింగ్ ను పెంచాలని సీఎం అన్నారు.సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, టీ-పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నేతలు వీహెచ్, జానారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## సల్వాజుడుంపై అది సుప్రీం తీర్పు

న్యూఢిల్లీ,ఆగస్ట్23: సల్వా జుడుం తీర్పుపై కేంద్రహోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి స్పందిస్తూ అది తాను ఇచ్చినది కాదని, సుప్రీం కోర్టు తీర్పు అని స్పష్టం చేశారు.కేంద్ర హోంమంత్రితో ఈ విషయంపై నేరుగా చర్చకు దిగాలని అనుకోవడం లేదు. గతంలో ఆ తీర్పు నేనే రాశాను. కానీ, అది నా తీర్పు కాదు.. సుప్రీం కోర్టు ఇచ్చినది. 40 పేజీల ఆ తీర్పును అమిత్ షా చదవాలని ఆశిస్తున్నా. ఒకవేళ అది చదివి ఉంటే ఆ వ్యాఖ్యలు చేసి ఉండేవారు కాదు. ఇదే నేను చెప్పదలచుకున్నా. ఇంతటితో ఈ చర్చను ఆపేద్దాం అని జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. దేశ ప్రజాస్వామ్యంలో లోటు కనిపిస్తోందని, రాజ్యాంగం కూడా సవాళ్లు ఎదుర్కొంటోందని ఇండియా కూటమి తరఫున ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా విపక్షాలు ఎంపిక చేయడాన్ని గౌరవంగా భావిస్తున్నానని చెప్పిన జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి కులగణన అవసరమని ఓ ఇంటర్వ్యూలో అభిప్రాయ పడ్డారు. తెలంగాణలో కులగణనకు సంబంధించి ఆయన చొరవ తీసుకున్నారు. కుల గణనపై మాట్లాడుతూ.. సామాజిక ఆర్థిక విధానాల రూపకల్పన కోసం దీనిని చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా విపక్షాలు ఏకగ్రీవంగా ఎంపికచేయడం గౌరవంగా భావిస్తున్నా. ఇది 64శాతం ప్రజల ప్రాతినిధ్యాన్ని సూచిస్తోంది. ఉపరాష్ట్రపతి ఎన్నిక అనేది ఇద్దరి అభ్యర్థుల మధ్య పోటీ కాదు, రెండు భావజాలాల మధ్య పోటీ-. ప్రజాస్వామ్యం అంటే పరస్పర చర్చ మాత్రమే. వ్యక్తులు, వారి ఆలోచనల మధ్య సంఘర్షణ కాదు. జాతీయ అంశాలపై గతంలో అధికార, విపక్ష పార్టీలు సమన్వయం చేసుకునేవి. దురదృష్టవశాత్తు ఇప్పుడది కనిపించడం లేదు. పార్లమెంటు కార్యకలాపాలకు సభ్యులు అప్పుడప్పుడు 'అంతరాయం' కలిగించడం కూడా ఒక విధమైన నిరసన మాత్రమే. అయితే, ప్రజాస్వామ్య పక్రియలో అది అంతర్భాగంగా మారకూడదు. ఒకప్పుడు లోటు- ఆర్థిక వ్యవస్థ గురించి చర్చ జరిగేది. కానీ, ఇప్పుడు మాత్రం ప్రజాస్వామ్యంలో లోటు- గురించి మాట్లాడుకుంటున్నాం. భారత్ ప్రజాస్వామ్య దేశం కాదని అనడం లేదు. ఇప్పటికీ మనది రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్యమే. అయితే, ప్రస్తుతం అది ఒత్తిడికి గురవుతోందని భావిస్తున్నా అని జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు.

## యూరియా సరఫరా పెంచేందుకు అన్ని చర్యలు

-మొదటిపేజీ తరువాయి: యాక్షన్ ప్లాన్ ను సమీక్షించి మార్గనిర్దేశర చేశారు. ఇతర రాష్ట్రాల మాదిరిగానే తెలంగాణను చూడవద్దన్నారు. రామగుండంలో ఉత్పత్తి ప్రారంభమయ్యే వరకు ఆర్ఎఫ్సీఎల్ మాతృ సంస్థ ఎన్ఎఫ్ఎల్ కు సంబంధించిన ఇతర ఎ÷-లాంట్ల నుంచి తెలంగాణకు ప్రతి రోజు ఒక రేకు యూరియాను సరఫరా చేసేలా చొరవ చూపాలని కోరారు. ఈ విషయంలో మీకేమైనా ఇబ్బందులుంటే కేంద్రంతో మాట్లాడి పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుంటుందని భరోసానిచ్చారు. సమావేశంలో స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, ఆర్ఎఫ్సీఎల్ రామగుండం యూనిట్ హెడ్, జీఎం రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## స్పీకర్ నోటీసులపై సర్వత్రా ఉత్కంఠ

హైదరాబాద్,ఆగస్ట్ 23 : సుప్రీం కోర్టు తీర్పును గౌరవించి బీఆర్ఎస్ ఫిర్యాదులపై విచారణ చేపట్టాలని స్పీకర్ నిర్ణయించుకున్న క్రమంలో ఏం జరగబోతుందన్న చర్చ సాగుతోంది. స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారని అంతా ఉత్కంఠగా చూస్తున్నారు. ముఖ్యంగా విపక్ష బిఆర్ఎస్ ఈ విషయంలో ఆసక్తిగా ఉంది. ఎలాంటి నిర్ణయం రాబోతందున్నది ఇప్పుడు ఆసక్తిగా మారింది. ఉప ఎన్నికలు రావఆలని కూడా బిఆర్ఎస్ కోరుకుంటోంది. సుప్రీం తీర్పు ఆధారంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఐదుగురు ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేశారు. అయితే మిగిలిన మరో ఐదుగురికి కూడా త్వరలో నోటీసులు జారీ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఫిరాయింపుల కేసు విచారణకు సంబంధించి నిర్దేశిత సమయాన్ని ఆ నోటీ-సుల్లో పేర్కొనలేదని సమాచారం. ఈ నేపథ్యంలో సుప్రీం కోర్టు నిర్దేశిరచిన గడువు లోపల పది మంది ఎమ్మెల్యేలపై విచారణ పూర్తి చేసి స్పీకర్ ప్రసాద్‌కుమార్ నిర్ణయం ప్రకటిస్తారా..? లేక పెండింగ్‌లో పెడతారా..? అన్నది చర్చనీయాంశంగా మారింది. మరోవైపు, ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటు-న్న పలువురు ఎమ్మెల్యేలు తాము బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నామంటూ పలు సందర్భాల్లో ప్రకటించారు. శాసనసభ రికార్డుల్లోనూ పది మంది ఎమ్మెల్యేలూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలుగానే ఉన్నారు. సుప్రీంకోర్టు గడువు ముగిసేలోపు స్పీకర్ ఏ నిర్ణయం తీసుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నోటీసులు జారీ చేశారు. బీఆర్ఎస్‌లో గెలించి కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేల్లో ఐదుగురికి శుక్రవారం నోటీసులు పంపించారు. వీరి విచారణ ముగిసిన తర్వాత మరికొందరికి నోటీసులు ఇచ్చే అవకాశం ఉన్నది. వచ్చే వారం నుంచి వీరి విచారణ ప్రారంభమయ్యే అవకాశం ఉన్నది. బీఆర్ఎస్ కు చెందిన 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారని, ఫిరాయింపు నిరోధక చట్టం కింద వారిని అనర్హులుగా ప్రకటించాలని దాఖలైన కేసులో 3 నెలల్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని గత నెల 31న సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో దానిపై అడ్వొకేట్ జనరల్, సీనియర్ న్యాయవాదులతో స్పీకర్ చర్చించారని సమాచారం. ఆ తర్వాతే ఆ ఎమ్మెల్యేలకు నోటీసులు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు- తెలుస్తున్నది. పార్టీ ఫిరాయించిన కడియం శ్రీహరి, దానం నాగేందర్, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, సంజయ్‌కుమార్, తెల్లం వెంకట్రావు, అరెకపూడి గాంధీ, కాలె యాదయ్య, ప్రకాశ్‌గౌడ్, కృష్ణమోహన్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డిలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ కోరింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు వారందరికీ నోటీ-సులు ఇచ్చి, వివరణ తీసుకొన్న తర్వాత స్పీకర్ తుది నిర్ణయం తీసుకొనే అవకాశం ఉంది. స్పీకర్ నోటీసులతో ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఏం చేస్తారనే అంశంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొన్నది. కాగా, తనకు నోటీసులు అందాయని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు.

## టెక్నికల్‌గా బిఆర్ఎస్‌లోనే ఉన్నా

గద్వాల,ఆగస్ట్ 23 : టెక్నికల్‌గా తానింకా బీఆర్ఎస్‌లోనే ఉన్నానని గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి తెలిపారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీస్‌లపై గద్వాల ఎమ్మెల్యే స్పందించారు.బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన ఫిర్యాదులపై వెంటనే వివరణ ఇవ్వాలని అందులో పేర్కొన్నారని చెప్పారు. నోటీసుపై న్యాయనిపుణులతో మాట్లాడి వివరణ ఇస్తానని తెలిపారు. తాను అసలు పార్టీ మారలేదని, టెక్నికల్‌గా బీఆర్ఎస్‌లోనే ఉన్నానని వెల్లడించారు. గద్వాల నియోజకవర్గ అభివృద్ధి కోసమే తాను సీఎం రేవంత్ రెడ్డిని కలిశానని చెప్పారు. ఇప్పటికీ తాను బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నానని స్పష్టం చేశారు. మా కార్యాలయానికి స్పీకర్ నోటీ-స్ పంపారని తెలిపారు. నోటీ-స్‌పై న్యాయనిపుణలతో మాట్లాడి రి÷-లపై ఇస్తానన్నారు. అభివృద్ధి లక్ష్యంగానే తన చర్యలు ఉంటాయని చెప్పారు. తన నియోజక వర్గ అభివృద్ధి కోసమే సీఎం రేవంత్‌రెడ్డిని కలిసినట్లు చెప్పుకొచ్చారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు- వేయాలని బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. విచారించిన న్యాయస్థానం స్పీకర్ చర్యలు తీసుకోవాలని సూచించింది. ఈ నేపథ్యంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ యాక్షన్‌లోకి దిగారు. వచ్చే వారం నుంచి విచారణ ప్రారంభించనున్నారు. ఈ క్రమంలో ఐదుగురు ఎమ్మెల్యేలకు నోటీ-సులు ఇచ్చారు. వారి విచారణ ముగిసిన తర్వాత మరికొందరికి కూడా నోటీ-సులు ఇచ్చే అవకాశం ఉంది. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు కేసులో స్పీకర్ ఎమ్మెల్యేలకు నోటీ-సులు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే నోటీ-సులపై తాజాగా గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి స్పందించారు. స్పీకర్ తమ కార్యాలయానికి నోటీసులు పంపారని.. వాటిని తమ పీఏలు తీసుకున్నారని తెలిపారు. తాను ఇంకా నోటీసులో ఏం ఉందో చదవలేదని పేర్కొన్నారు. తాను కాంగ్రెస్ పార్టీలో చేరానన్నది అవాస్తవమని కీలక వ్యాఖ్యలు చేశారు. తనని నమ్ముకున్న ప్రజల అభివృద్ధి ధ్యేయంగా తన అడుగులు ఉంటాయని ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కోసమే సీఎం రేవంత్ రెడ్డిని కలిశానని వివరించారు. చట్టాలను గౌరవించే వ్యక్తిని.. చట్టానికి లోబడి నిర్ణయం తీసుకుంటానని పేర్కొన్నారు. స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకున్న గౌరవిస్తానని ఎమ్మెల్యే అన్నారు. తనకి బీఆర్ఎస్ నేతలతో సహ సంబంధాలు బాగానే ఉన్నాయన్నారు. తనకు మాజీ సీఎం కేసీఆర్ అంటే అపారమైన గౌరవం ఉందని తెలిపారు.

## హైడ్రా రాకతో తగ్గిన ఆక్రమణలు

హైదరాబాద్,ఆగస్ట్23 : హైదరాబాద్‌లో వరదలు, మురుగునీటి సమస్యలు, చెరువుల కబ్జాలు, పర్యావరణ సమస్యలు వంటి క్లిష్ట అంశాల పరిష్కారానికి ఒక ప్రత్యేక సంస్థ అవసరమని భావించిన ప్రభుత్వం, గత ఏడాది జూలైలో హైడ్రా అనే ప్రత్యేక సంస్థను ఏర్పాటు- చేసింది. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ మీట్ ద ప్రెస్ కార్యక్రమంలో మాట్లాడుతూ సంస్థ పనితీరు, భవిష్యత్ దిశపై కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా లాంటి సంస్థ దేశంలో ఎక్కడా లేదు. ఇది కొత్త ప్రోగ్రామ్, కాబట్టి ఇంకా చాలా తెలుసుకోవాల్సి ఉంది. సిబ్బంది తక్కువ ఉన్నప్పటికీ, మేము బాగానే పనులు చేస్తున్నాం. తప్పులు జరిగితే వాటిని సమీక్షించుకుంటాం అన్నారు. హైడ్రా ఏర్పాటు- తర్వాత ప్రభుత్వమే జిహెచ్ఎంసి యాక్ట్‌లో మార్పులు చేసి సంబంధిత అధికారాలు కల్పించిందని కమిషనర్ తెలిపారు. ముఖ్యమంత్రి, ప్రజా ప్రతినిధులు, అధికారులు అందరూ సహకరిస్తున్నారని చెప్పారు. వరదల్లో మురుగు నీరు సమస్యలను పరిష్కరించడం, అకాల వర్షాల సమయంలో ముందస్తు చర్యలు చేపట్టడం, పర్యావరణ పరిరక్షణ, చెరువులు-నాలాలను రక్షించడం హైడ్రా ప్రధాన లక్ష్యమని కమిషనర్ చెప్పారు. నాలాల్లో వేలాది ట్రక్కుల పూడికతీత పనులు చేశాం. సిబ్బంది చేతనే మ్యాన్‌హోల్స్, నాలాలు క్లీన్ చేయించాం. డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌లో కొన్ని ఫోర్కాస్ట్ ఇబ్బందులు ఉన్నా, ఇప్పుడే చేస్తున్న పనులు వచ్చే 100 ఏళ్లకు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. 65 శాతం చెరువులు మాయం అయ్యాయి. పొల్యూషన్ వల్ల అనేక సమస్యలు వచ్చాయి. వాటిని అడ్డుకోవాలి. ఈ÷ూ పేరుతో చెరువులు కొట్టేయాలని చూస్తే ఊరుకోం. చెరువుల మాదిరిగా నాలాలను కూడా నోటిఫై చేసి కబ్జాలను నిరోధిస్తాం అని హెచ్చరించారు.అలాగే, బతుకమ్మ కుంట, కూకట్పల్లి చెరువుల అభివృద్ధి పనులు చేపట్టిన తర్వాత స్థానికులు సంతోషంగా ఉన్నారని తెలిపారు. హైడ్రా ఏర్పడి సంవత్సరం పూర్తయిందని, ఈ కాలంలో అనేక కార్యక్రమాలు అమలు చేశామని కమిషనర్ తెలిపారు. తక్కువ మ్యాన్‌పవర్‌తో ఎక్కువ ప్రొడక్టివిటీ-సాధించాం. ఇప్పటి వరకు 500 ఎకరాలను కాపాడగలిగామని గర్వంగా చెప్పారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# కొమురం భీం ప్రాజెక్ట్ వరదతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**వాంకిడి, ఆగస్టు 23 (తెలంగాణ పత్రిక):-**

వాంకిడి మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కొమురం భీం ప్రాజెక్టు వరద తో పంటలు నష్టపోయిన మండలం లోని రైతుల పంట పొలాలను జిల్లా సిపిఎం బృందం పరిశీలించింది . కొమురం ప్రాజెక్టు ఏడు గేట్లు ఎత్తి నీరు వదలడం వలన దిగువ ప్రాంతాలలో ఉన్న రైతుల పంటలు దెబ్బతిన్నాయి. ఈ సందర్భం గా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం దినకర్ మాట్లాడుతూ... జిల్లా లోని కొమురం ప్రాజెక్టు ఏడు గేట్లు ఎత్తి నీరు వదలడం వలన దిగువ ప్రాంతాలలో ఉన్న జైత్ పూర్ బోర్ద గ్రామ రైతుల పంటలు దెబ్బతిన్నాయి. సుమారుగా 20 మంది



రైతులకు సంబంధించిన 50 ఎకరాల వరకు పత్తి పంట నష్టం జరిగిందని ఆ రైతు కుటుంబాలు పూర్తిగా వ్యవసాయ ఆధార పడి జీవనం కొనసాగిస్తున్నారని, పేద రైతుల కుటుంబాలు లక్షల రూపాయలు అప్పులు చేసి పత్తి పంటను సాగు చేస్తున్న తరుణంలో ఆడ ప్రాజెక్టు నీటి ప్రవాహం రైతుల పాలిట శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ గారు ప్రత్యేక చొరవ తీసుకొని రైతులకు ఎకరానికి 50 వేల నగదును చెల్లించి రైతు కుటుంబాలను ఆదుకోవాలని సిపిఎం పార్టీగా డిమాండ్ చేస్తున్నాం లేనట్లయితే, రైతులకు న్యాయం జరిగే వరకు జిల్లా కేంద్రంలో పోరాటం చేస్తామని అధికారులను హెచ్చరించారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గుడిసెల కార్తీక్, గేడం టీకానంద్, అశోక్, మండల నాయకులు తిరుపతి, వడ్లూరి శ్రీకాంత్, దుర్గం నిఖిల్ వడ్లూరి మల్లేష్, రైతులు, లక్ష్మణ్, మారుతి, రమేష్, గణేష్, తిరుపతి సుభాష్, సంతోష్, గోపాల్, ధర్మాజీ వినోద్, పెంటూ, తదితరులు పాల్గొన్నారు

# ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలలో భాగంగా మహిళలకు జీవన పాదులు చూపించాలి

**-సేర్ప్ సీఈవో దివ్య దేవరాజన్**

**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - ఆగష్టు 23:-**

ఇందిరా మహిళా శక్తి కార్యక్ర మాలు అమలులో భాగంగా గ్రా మీణ ప్రాంతాలలో పేద, నిరు పేద మహిళలకు జీవనపాదు లు కల్పించాలని సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ కోరారు. గురువారం సాయంత్రం హైదరాబాదులోని ఇన్స్టిట్యూషన్ ఆఫ్ మేనేజ్మెం ట్ హైదరాబాద్ కార్యాలయం లో ఈ కో టూరిజం ఒక్కరోజు వర్క్ షాప్ లో కార్యక్రమంలో భాగంగా హైద రాబాద్ లోని ఐ హెచ్ ఎం హె చ్ తెలంగాణ రాష్ట్రంలోని 12 జిల్లాలోని నాన్ ఫామ్ డిపిఎం లకు, ఏపిఎంలకు, టూరిజం స్థ లాలు ఉన్న ఏపీఎంలకు నాన్ ఫామ్ సిఆర్పి లకు ఈకో టూరి జం లో హోం స్టే స్థాపనలో పుణ్యం పైన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజ న్ మాట్లాడుతూ చాలా జిల్లా లలో చూడదగిన ప్రదేశాలు పచ్చని కొండలు వాటర్ ఫాల్స్ నదులు కొండలు ఉన్నా కూడా అక్కడ సరియైన సౌకర్యాలు టూరిజం లేకపోవడం వల్ల ఎంతో ప్రకృతితో విలవల లా డుతున్న కొండలను జలపా తాలను ప్రసిద్ధి చెందిన దేవా లయాల



స్థలాలను సందేశించ దానికి సరైన వెసులుబాటు లే కపోవడం వల్ల సందర్శకులు విహారయాత్రికులు చూడలేకపోతున్నారని అన్నారు. హైదరాబాద్ నుంచి ఆదిలాబాద్ వరకు పచ్చని అడవి కుంటాల పోచ్చర జలపాతాలు ప్రకృతి అందమైన కొండలు కుప్తి వద్ద రోడ్డు మలుపు ఇలా చెప్తే చాలా ఉన్నాయని అన్నారు. ఫెసిలిటీస్ లేదని అన్నారు ప్రతి టూరిజం జలపాతం వద్ద ప్రసి ద్ధిగాంచిన దేవాలయాలలో ఉండే ప్రదేశాలలో మహిళలకు టూరిజం దగ్గర ఒంటెజ్లో ప్రోత్స హించాలని. అన్నారు. హోం స్టే జ్ పరిసర ప్రాంతాలను అలం కరంగా తీర్చిదిద్ది సందర్శకుల ను ఆకట్టుకునే విధంగా ప్రెస్టేజ్ ఉండాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న జనరేషన్ పాత సాంప్ర దాయ



సంస్కృతి ని పూర్తిగా మర్చిపోయి మొబైల్ టీవీ ల తో నిమగ్నం అవుతున్నారని అన్నారు.పాత తరాలలో ఉన్న సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేసే గురుతర బాధ్యత నేటి యువతీ యువకులకు ఈ తరం తల్లిదండ్రుల సమాజంపై ఉందని పై ఉందని అన్నారు. టూరిజం ఉన్న ప్రదేశాలలో హోమ్ స్టే టూరిజం కోసం ముందుకు వచ్చే మహిళా సంఘాల సభ్యులకు మంచి నైపుణ్యము తో కూడిన శిక్షణ ఇచ్చి ఆర్థిక తోడ్పాటు అందించడానికి సిఐఎఫ్ బ్యాం కు నిధులు మంజూరు చేస్తామ ని అన్నారు. ఈ కార్యక్రమంలో నాన్ ఫామ్ డైరెక్టర్ జాన్సన్, రిసోర్స్ పర్సన్స్ అర్చన, రాజేష్, నాగరాజు, రిసోర్స్ పర్సన్ గా వ్యవరించారు. ఈ వర్క్ షాప్ కార్యక్రమంలో 12 జిల్లాల నుంచి వచ్చిన నాన్ ఫామ్ డిపిఎంలు ఏపీఎం లు టూరిజం ప్రాంతాల ఉన్న మం డలాల ఏపీఎం లు కార్యాల య ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ లు తదితరులు పాల్గొన్నారు

# నూతన గ్రంథాలయాల భవనాల నిర్మాణానికి సహకరించండి

**-కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు**

**కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 23 (తెలంగాణ పత్రిక )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. జిల్లాలోని చంద్రుగొండ దమ్మపేట మండల కేంద్రాల్లో నూతన గ్రంథాలయ భవనాల నిర్మాణం కొరకు సహకరించాలని కోరుతూ జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి బాటిల్ కు వినతి పత్రం అందజేశారు. ప్రస్తుత రోజుల్లో గ్రంథాలయాలకు మరింత ఆదరణ పెరిగిందని, పోటీ



పరీక్షలకు సిద్ధపడే యువత పెద్ద ఎత్తున గ్రంథాలయాల పై ఆధారపడి చదువుకుంటున్నారని చెప్పారు. వారికి సరైన వసతులు కల్పిస్తే మరింతగా అభివృద్ధి పథంలో సాగేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. దీనిపై స్పందించిన కలెక్టర్ మాట్లాడుతూ సమన్వయంతో ముందుకు సాగుతూ నూతన భవనాలను నిర్మించుకుందామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ వాసం రాణి,మండల నాయకులు వాసం శ్రీను, చిన్ని, చెట్టి యువజన నాయకులు, భవన నిర్మాణ దాత కక్కిరాల రమేష్,చిట్టిబాబు, పగడాల రాంబాబు, అత్తులూరి రాంబాబు మాజీ సర్పంచ్, శివ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తు కోసం నాణ్యమైన విద్యను అందించాలి

**-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 23 (తెలంగాణ పత్రిక )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శుక్రవారం మణుగూరులోని మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాల మరియు తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ బాలుర పాఠశాల మరియు వసతి గృహం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్ తరగతి గదులు, భోజనశాల, వసతి గృహాలు, పాఠశాల పరిసరాలను సమగ్రంగా పరిశీలించారు. హాస్టల్ తనిఖీ సమయంలో విద్యార్థులతో ప్రత్యక్షంగా ముచ్చటించి, వసతి సౌకర్యాలు, పరిశుభ్రత, త్రాగునీరు, మంచం, దుప్పట్లు, స్నానాల గదులు తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు.తరగతి గదులను సందర్శించిన ఆయన, విద్యార్థుల చదువుపై ఆసక్తి, ఉపాధ్యాయుల బోధన నాణ్యత, అభ్యాస స్థాయి పై సమగ్ర సమీక్ష నిర్వహించారు.



విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని, ప్రభుత్వమందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని, ఉపాధ్యాయులు పాఠ్యబోధనతో పాటు పోటీ పరీక్షల శిక్షణను కూడా అందించాలని ఆయన గైడ్ చేశారు. భోజనశాల పరిశీలనలో, ఆహార పదార్థాల నిల్వ, వంటశాల శుభ్రత, విద్యార్థులకు అందుతున్న భోజన నాణ్యతను కలెక్టర్ ప్రత్యక్షంగా తనిఖీ చేశారు. తాజా పదార్థాలతోనే వంట చేయాలని, ఆహారం పోషకాహారంతోనూ, రుచికరంగానూ ఉండేలా జాగ్రత్త పడాలని సిబ్బందికి ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం నాణ్యమైన విద్యను అందించడంలో ఎలాంటి రాజీ పడకూడదు అని,



వసతి, భోజనం, శుభ్రత, భద్రతపై అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలి అని ఆదేశించారు. విద్యార్థులు పుస్తకాలతోపాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా ప్రతిభ కనబరచేలా అవకాశాలు కల్పించాలి అన్నారు. పాఠశాలల నెలకొన్న సమస్యలపై నివేదికలు అందించాలని తక్షణమే పరిష్కారం చూద్దామని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# ఘనంగా పొలాల అమావాస్య

**కోటగిరి తెలంగాణ పత్రిక ఆగష్టు 23.**

కోటగిరి ఉమ్మడి మండలాల్లో ఎడ్ల పొలాల పండుగను (అమావాస్య) ఘనంగా జరుపుకున్నారు. రైతులందరూ కలిసి ఎడ్లను రంగురంగులతో అలంకరించి హనుమాన్ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు నిర్వహిస్తారు. అనంతరం వారి వారి ఇండ్లకు ఎడ్లను తీసుకొని వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి ఎడ్లకు నైవేద్యాన్ని సమర్పిస్తారు. ఈ సందర్భంగా డిసిసి జిల్లా కార్యదర్శి కొట్టం మనోహర్ మాట్లాడుతూ.. రైతులకు అన్నప్రసాన్నం అందించే మార్గంలో బసవన్నలను ప్రత్యేక దైవంగా భావించి రైతుల రైతులు పొలాల అమావాస్యనాడు బసవన్నలకు ప్రత్యేక



పూజలను చేసి నైవేద్యాన్ని సమర్పిస్తారని ఆయన అన్నారు. ఈ రోజు రైతులు, వ్యాపారస్తులు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉన్నారంటే దానికి ముఖ్య కారణం ఈ గోమాతలే అని అన్నారు. ఆరు కాలం కష్టపడి శ్రమించి రైతుకు దిగుబడి నిచ్చే రైతులకు అభివృద్ధి బాటలో నడిపిస్తున్నాయని అన్నారు. శ్రావణ మాస అమావాస్య రోజున వీటికి పరిశుభ్రంగా చేసి వాటికి అలంకరించిపూజిస్తారు సం"లో శ్రావణమాసంలో జరిగే ఈ పండగ ను హిందువులు ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకుంటారన్నారు.ఈ కార్యక్రమంలో మారుతి పటేల్, మామిడి అశోక్, గంగపుత్ర సంఘం అధ్యక్షుడు పోశెట్టి రైతులు ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

# మంటపాలలో మట్టి విగ్రహాలను పూజించాలి

## సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకాజ్

**సంగారెడ్డి ఆగస్టు 23 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...**

మట్టి విగ్రహాలని పూజించాలి హెల్పింగ్ అండ్ మరియు ఎంబిసి కులాల ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ పరతోష్ పంకాజ్ మట్టి విగ్రహాన్ని ఇచ్చి ఎంబీ సి జిల్లా అధ్యక్షుడు రామ్ జ్యూస్ హనుమంతు. హెల్పింగ్ అండ్ జిల్లా అధ్యక్షుడు అఖిల్ గారు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.



# బసవన్నలకు పూజలు చేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - ఆగష్టు 23 :-**

పొలాల అమావాస్య సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వారి స్వగ్రామం నెరడిగొండ మండలంలోని రాజుర గ్రామంలో హనుమాన్ ఆలయంలో పూజలు నిర్వహించి ఆలయం చుట్టూ బసవన్నల ప్రదర్శనలు నిర్వహించారు. అనంతరం బసవన్నలకు కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించి పొలాల అమావాస్య పండుగలో పాల్గొన్నారు.

# సిరికొండ మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో

**-ఘనంగా బోథ్ నియోజకవర్గ ఇంచార్జ్ ..ఆడే గజేందర్ జన్మదిన వేడుకలు**

**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ -ఆగష్టు 23 :-**

సిరికొండ మండల కేంద్రంలో ఆడే గజేందర్ అన్న జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్న మండల అధ్యక్షులు షేక్ ఇమామ్ ఆధ్వర్యంలో జన్మదిన పురస్కరించుకొని కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపిస్తూ ఘనంగా



వేడుకలు జరుపుకోవడం జరిగింది..ఈ కార్యక్రమంలో అధ్యక్షులు షేక్ ఇమామ్ గారు రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ అధ్యక్షులు కుర్మా సదానందం గారు,కంచం లక్ష్మన్ డ్స్ మైనార్టీ చైర్మన్ ఎండి రంజాన్ మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు నవీన్, ఆత్మ డైరెక్టర్ జింక మల్లేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ ఇమామ్, ఎండి సాజిత్, బొడ్డు దత్తు ఎండి రషీద్ గురుమూర్తి అవినాష్, ఎండి జాకీర్, హఫీజ్, షికారి, తుకారం, మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తలమడుగుమండలం లో వైభవంగా

## మెగాస్టార్ పుట్టినరోజు వేడుకలు



**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - ఆగష్టు 23 :-**

చిరంజీవి అంటే ఓ సినిమా హీరో ఏ కాదు సమాజ సేవ ప్రజల అభివృద్ధికై కృషి చేసే ఓ గొప్ప వ్యక్తి అని మెగా ఫ్యామిలీ ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షులు శ్రీరామ్ అనిల్ అన్నారు. పద్మ విభీషణ్ మెగాస్టార్ చిరంజీవి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదిలాబాద్ జిల్లా శ్రీ అంజనీపుత్ర సేవా సమితి ,మెగా ఫ్యామిలీ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో ఘనంగా ఆయన పుట్టినరోజు సందర్భంగా తలమడుగు మండలంలోని సాయిలింగి వృద్ధాశ్రమంలో వృద్ధులకు పళ్ళు పలహారాలు అందించి దుప్పట్ల పంపిణీ చేశారు. అనంతరం అభిమానులు రక్తదానం చేసి అభిమానులు వారి అభిమానాన్ని చాటుకున్నారు. చిరంజీవి ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తున్నారని ఆయన అభిమానులు అన్నారు. అనంతరం కేకును కట్ చేసి ఘనంగా ఆయన పుట్టినరోజు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు శ్రీనివాస్, పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షుడు కార్తీక్, అభిమానులు వినయ్, సంతోష్, వివేక్ ,రవితేజ, సందీప్, సుధాకర్, ధీరజ్, రమకాంత్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# 111ప్రభుత్వ భూమిని సర్వే చేసి గుడిసె వాసులకు పట్టాలి ఇవ్వాలి

**నర్సంపేట ఆగస్టు తెలంగాణ పత్రిక**

దళిత బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాటం డిబిఆర్పివారి ఆధ్వర్యంలో శు క్రవారం రోజు నర్సంపేట లోని ఎన్టీఆర్ నగర్ 111 ప్రభుత్వ భూమి లో 2020 లో గుడిసెలు వేసుకున్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ దళితుల కు, ప్రభుత్వ భూమి



సర్వే చేసి పట్టాలు ఇవ్వాలని డిబిఆర్పి వ్యవస్థాపక అధ్యక్షులు ఇమ్మడి బాబు డిమాండ్ చేశారు,నర్సంపేటలో పలు సర్వేనెంబర్లలోప్రభుత్వ భూములు ఎస్సిల కు కేటాయించిన వి ఉన్నాయి ఎస్టీలకు కటాయించినవి ఉన్నవి బీసీలకు కేటాయించిన ప్రభుత్వ భూములు ఉన్నవి మరి ఈ రెండో విడత ఇందిర ఇళ్లలో ఈ ఇల్లులేని ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ దళితులకు ప్రభుత్వ స్థలాలలో స్థలము ఇచ్చుకుంటూ ఇల్లు నిర్మించివ్వాలని కోరుచూ ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో కోడెపాక మొగిలి అల్లం రాజక్క ఎండి పాషా కుక్కమూడి దుర్గయ్య కల్తి వీరస్వామి సామంతుల మౌనిక పెండ్యాల సరోజన పిట్టల ఏలేంద్ర ముద్దు కోమల తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## గణేష్ మండపాల కోసం ఆన్లైన్ తప్పని సరి

-ఎస్సై దుర్గం మహేందర్

వాంకిడి,ఆగస్టు 23 (తెలంగాణ పత్రిక):-



మండలం లో వినాయక చవితి వేడుకలు ప్రారంభం నేపథ్యంలో వినాయక మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా ఆన్లైన్ లో అనుమతులు తీసుకోవాలని వాంకిడి ఎస్సై దుర్గం మహేందర్ సూచించారు. ఈ సేవ ఉచితం అని, ప్రజల భద్రత మరియు బందోబస్తు కోసం ఈ ఆన్లైన్ వ్యవస్థను ఏర్పాటు చేశామని, మండపాల వద్ద 24 గంటలు వాలంటీర్లు లేదా కమీటి సభ్యులు ఉండాలని ,అధిక శబ్దం చేసే డీజే లకు అనుమతి లేదని ఆయన స్పష్టం చేశారు.ం

## సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సంజయ్

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 23



జగిత్యాల పట్టణ చింతకుంట చెరువు వద్ద నిజామాబాద్ రోడ్డు నుండి చాకలి ఐలమ్మ విగ్రహం వరకు 15 లక్షలు సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్.అనంతరం మడేలేశ్వర ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఎమ్మెల్యే సంజయ్ ని సత్కరించిన రజక సంఘం కార్యవర్గ సభ్యులు.ఈ కార్యక్రమంలో నాయకులు గోలి శ్రీనివాస్, బాలే శంకర్, సమీండ్ల శ్రీనివాస్,పంబాల రాము, పవన్ , కూసరి అనిల్,కోరే గంగమల్లు,రజక సంఘం అధ్యక్షుడు రవి,ఎఒ శ్రీనివాస్,ఎఇ శరన్, టిపిడిఒ శ్రీకర్, టిఎంసి రజిత నాయకులు అధికారులు,మహిళలు పాల్గొన్నారు.

## లోకమాత పోచమ్మతల్లికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే సంజయ్

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 23



జగిత్యాల పట్టణంలోని లోకమాత పోచమ్మ తల్లి దేవాలయం 63వ వార్షికోత్సవం సందర్భంగా హాజరై పోచమ్మ తల్లి కి ప్రత్యేక పూజలు చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముస్కు ఎల్లారెడ్డి,మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,నాయకులు గాజుల రాజేందర్,కూతురు రాజేష్ భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి సేవా సమితి ఆధ్వర్యంలో అమావాస్య రోజు అన్న ప్రసాద వితరణ

పెద్దపల్లి జిల్లా ఆర్సి ఆగస్టు 23 ఆడిచర్ల రమేష్ (తెలంగాణ పత్రిక)



పెద్దపల్లి పట్టణంలోని జెండా చౌరస్తా వద్ద గాయత్రి సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.అమావాస్య రోజున అన్న ప్రసాద కార్యక్రమంలో నేడు పొలాల అమావాస్య లో భాగంగా 26వ మాసం పురస్కరించుకుని దాతలు: గాయత్రి రైస్ అండ్ కిరాణం వారు కాసనగొట్టు శశిరేఖ - చంద్రయ్య పూజ-విజయ్ కుమార్ దంపతుల కోరిక మేరకు నిర్వహించడం జరిగినది.గత 25 నెలల నుండి దాతల సహకారంతో విజయవంతంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమం కొనసాగుతుందని నిర్వాహకుడు కాసనగొట్టు వినయ్ తెలిపారు. ఈకార్యక్రమంలో గాయత్రి సేవ సమితి సభ్యులు రావికంటి రాజు, చిట్టిమల్ల రవి,పైడా నరేందర్, కటకం సత్యనారాయణ నాగమల్ల శ్రీనివాస్, బొల్లం శ్రీనివాస్,సంకీస ఆంజనేయులు,కమటాల గురుచరణం పాల్గొన్నారు.

## పీసీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేత

జన్నారం భోజనపు సురేందర్ ఆగస్టు 23 (తెలంగాణ పత్రిక )



జన్నారం మండలం పొన్కల్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో కోడూరి శేఖర్ మృతి చెందారు.శనివారం వారి కుటుంబానికి పీసీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యాన్ని ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముడుగు ప్రవీణ్ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాదాడి సరోజన, రవీందర్ రావు, ఫౌండేషన్ సభ్యులు పొన్కల్ మాజీ ఎంపిటిసి రాగుల శంకర్, మూల భాస్కర్ గౌడ్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## సురవరం మరణం పార్టీకి తీరని లోటు

దేవరుప్పుల, ఆగస్టు 23 (తెలంగాణ పత్రిక):



భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి మరణం పార్టీకి తీరని లోటు అని సిపిఐ మండల కార్యదర్శి జీడి ఎల్లయ్య అన్నారు. శనివారం మండలంలోని కడవెండిలో ఆయన మాట్లాడుతూ కమ్యూనిజానికి నిరంతరం శ్రమించిన యోధుడని కొనియాడారు. దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన గొప్ప నాయకుడిని కోల్పోయామన్నారు. తెలంగాణ మట్టి బిడ్డ సురవరం వివిధ వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితకాలం పనిచేశారన్నారు. వామపక్ష ఉద్యమాలు, ఎన్నో ప్రజాపోరాటాల్లో ఆయన పాత్ర కీలకమన్నారు. 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించాలని పెద్ద ఎత్తున ఉద్యమాన్ని లేవదీసిన ధీరుడన్నారు. ఆయన పోరాట ఫలితంగానే ఓటు హక్కు వయసు 21 నుంచి 18 ఏళ్లకు తగ్గించారని ఆయన అన్నారు. రాజకీయ, సామాజిక, చారిత్రక విషయాలను విశ్లేషణాత్మకంగా వివరిస్తూ ఉపన్యసించడం ఆయన ప్రత్యేకత అని, ఆ వాగ్దాటితో ఎంతోమందిని ప్రభావితం చేశారన్నారు.

# సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడి గా ధనంజయ నాయుడు ఎన్నిక

నేరేడుచర్ల: ఆగస్టు 23 తెలంగాణ పత్రిక

మేడ్చల్ జిల్లా గాజుల రామారం లో జరిగిన సిపిఐ నాలుగవ రాష్ట్ర మహాసభల్లో సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల కు చెందిన ధూళిపాళ ధనుంజయ నాయుడు రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడి గా ఎన్నికయ్యారు. హుజూర్నగర్ కు చెందిన ధనుంజయ నాయుడు 1980 సంవత్సరంలో సిపిఐ అనుబంధ ఏఐఎస్ఎఫ్ లో 25 పైసల సభ్యత్వంతో విద్యార్థి సంఘంలో చేరారు. ఆ తరువాత కాలములో సిపిఐ అనుబంధ ప్రజా సంఘాల లో పనిచేస్తూ నాట్యాచార్యుడిగా, ఈ ప్రాంతంలోని అనేకమంది కి నాట్యాభ్యాసంలో శిక్షణ ఇస్తూ ప్రజానాట్యమండలి హుజూర్నగర్ పట్టణ కార్యదర్శిగా ఉమ్మడి నల్లగొండ జిల్లా కన్వీనర్ గా ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా సుమారు 15 సంవత్సరాలు పనిచేసే ఆ తర్వాత మిర్యాలగూడ లో పట్టణ సిపిఐ బాధ్యులుగా ఉంటూ హుజూర్నగర్ నియోజకవర్గం గా ఏర్పడగానే నేరేడుచర్ల ప్రాంతంలో పార్టీ ఆదేశాల ప్రకారం ఈ ప్రాంతంలో సిపిఐ పార్టీ నిర్మాణం కోసం వచ్చి నేరేడుచర్ల లోనే స్థిరపడి నేరేడుచర్ల పాలకీడు మఠంపల్లి పెన్ పహాడ్ మండలాల సిపిఐ పార్టీ నిర్మాణ బాధ్యుడిగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ గత సంవత్సరం హైదరాబాదులో జరిగిన బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర మహాసభలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా ఎన్నికయ్యారు. ఈనెల 20 నుంచి 22 వరకు జరిగిన సిపిఐ రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా ధనుంజయ నాయుడు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో సిపిఐ పార్టీ కి మళ్లీ పూర్వ వైభవం వస్తుందని శాసనసభలో ఒక ఎమ్మెల్యే శాసనమండలిలో ఒక ఎమ్మెల్సీని అలాగే సింగరేణి ఎన్నికల్లో గెలుపు మరియు ప్రెస్ అకాడమీ చైర్మన్ పదవి సిపిఐ పరం అయ్యాయని భవిష్యత్తులో కూడా మరిన్ని పదవులు వచ్చే అవకాశాలు ఉన్నందున సిపిఐ తో పాటు ఇతర వామ పక్షాల్లో పని చేసిన కమ్యూనిస్టు అభిమానులు, తిరిగి మళ్లీ ఎర్ర జండా గూటికి చేరుతున్నారని సిపిఐ పార్టీ 100 వార్షికోత్సవాలు జరుగుతున్న ఈ నేపథ్యంలో తనకు రాష్ట్ర కమిటీ లో స్థానం లభించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూనా ఎన్నిక సహకరించిన సిపిఐ జాతీయ నాయకులు పల్లా వెంకటరెడ్డి కి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ కు సూర్యాపేట జిల్లా సిపిఐ కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నిక కావడం పట్ల, నేరేడుచర్ల మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి పట్టణ సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి



వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్ష్మి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లుట్ల కనకయ్య ఏఐటియుసి మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్, ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికె భరత్, పాలక వీడు మండల సిపిఐ కార్యదర్శి ముళ్ళ జానయ్య మఠంపల్లి మండల సిపిఐ కార్యదర్శి అమరారపు పున్నయ్య, హర్షం వ్యక్తం చేశారు.

# అభివృద్ధి లో మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ల రాజీ లేని కృషి

-అభివృద్ధి లో జిల్లా లో కోదాడ అగ్ర స్థానం

-లక్ష్మీ పురం కాలనీ 1,వ వార్డు లో 3, లక్షల నిధులతో సీసీ రోడ్డు కు శంకుస్థాపన

-మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు

కోదాడ : ఆగస్టు 23 (తెలంగాణ పత్రిక)

కోదాడ నియోజక వర్గ అభివృద్ధి లో మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ల రాజీ లేని కృషి చేస్తున్నారని కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకట్ రత్నం బాబు అన్నారు. ఈ సందర్భంగా శనివారం కోదాడ పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీ పురం కాలనీ 1వ వార్డులో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రవేశపెట్టిన నిధుల నుండి మంజూరు చేసిన 3,లక్షల రూపాయలతో సీసీ రోడ్ పనులను శంకుస్థాపన చేసిన ఎర్నేని బాబు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోదాడ పట్టణం తో పాటు నియోజక వర్గంలో మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లు రైతులకు సాగు నీటి కోసం, గ్రామాల్లో, పట్టణాల్లో రోడ్లు, డ్రైనేజీలు, మంచి నీరు, విద్యుత్ , పాఠశాలలు , అంగన్వాడీ ప్రభుత్వ కార్యాలయాల భవనాల కోసం వేల కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయిస్తున్నారు. జిల్లాలోనే కోదాడ నియోజకవర్గం అన్ని రంగాల్లో అగ్రస్థానంలో ఉందన్నారు. పనుల జాతర సందర్భంగా నియోజకవర్గం లోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు. కోదాడ పట్టణం లో ఏ సమస్య ఉన్నా ఎమ్మెల్యే పద్మావతి దృష్టి కి తీసుకెళితే వెంటనే పరిష్కరిస్తున్నారన్నారు. కోదాడ ప్రజలు అభివృద్ధి లో భాగ స్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రావెళ్ల కృష్ణా రావు, లైటింగ్ ప్రసాద్,మేకపోతుల సత్యనారాయణ, ముస్తఫా, నిజాం, కృష్ణ బాబు వీరబాబు, జానీ పగ్గిళ్ల వెంకన్న, రఫీ,లక్ష్మి బొబ్బమ్మ, పున్నమ్మ, అపరాజ్యం తదితరులు ఉన్నారు.

# అంబేద్కర్ భవన్ ,పబ్లిక్ టాయిలెట్స్, బస్ షెల్టర్ కొరకు కలెక్టర్ కు వినతి

-వినతి పత్రం అందజేసిన. మాదిగ ఐక్యవేదిక నాయకులు . వేల్పుల భాస్కర్

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 23 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.సుజాతనగర్ మండల కేంద్రంలో బస్ షెల్టర్ ,పబ్లిక్ టాయిలెట్స్, అంబేద్కర్ భవన్ ఏర్పాటు చేయాలని కోరుతూ మాదిగ ఐక్యవేదిక సుజాతనగర్ మండల కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కు శనివారం నాడు వినతి పత్రం అందజేశారు, బహుజన మహాత్ముడు జ్యోతిరావు పూలే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కార్యక్రమాలు నిర్వహించేందుకు మండల కేంద్రంలో వేదిక లేక రోడ్లపై మహనీయుల చిత్రపటాలు ఉంచి కార్యక్రమాలు నిర్వహించవలసి



వస్తున్నదని ,బస్ షెల్టర్ లేనందున ప్రయాణికులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తున్నదని, పబ్లిక్ టాయిలెట్స్ లేక మహిళలు మరియు అన్ని వర్గాల ప్రజలు అవస్థలు పడుతున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు ,ఐక్యవేదిక నాయకులు స్పందిస్తూ సమస్యలపై వినతి పత్రం అందించిన వెంటనే కలెక్టర్ సానుకూలంగా స్పందించారని, అంబేద్కర్ భవన్ బస్సు షెల్టర్ త్వరలో ఏర్పాటుకు కృషి చేస్తానని ,పబ్లిక్ టాయిలెట్స్ పనులు వేగవంతం అవుతాయని కలెక్టర్ అన్నారని తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వేల్పుల భాస్కర్ ,కార్యదర్శి గుండేటి వెంకట రాములు, గౌరవ సలహాదారులు కనుకుంట్ల నిర్మల, బుడగ జంగాల జిల్లా నాయకులు సిరిగిరి మురళి, సహాయ కార్యదర్శి కేసు పాక వెంకటేశ్వర్లు ,ప్రత్యేక ఆహ్వానితులు మురిపిటి నాగేష్, సిరికొండ ప్రసాద్, మండల నాయకులు దంసలపూడి నాగరాజు ,వేల్పుల రాజు, కుక్కమూడి ప్రసాద్ ,తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్స్ ని ఆశ్రమ పాఠశాలలను తనిఖీ చేసిన ఎమ్మార్వో ఎంఈఓ

ఏన్కూర్ తెలంగాణ పత్రిక ఆగస్టు 23:

ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశాల మేరకు రాష్ట్రంలో మధ్యాహ్నం భోజనం విద్యార్థులకు ఏ విధంగా అందుతుందని స్వయంగా పరీక్షించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చిన విషయం తెలిసిందే. ఏన్కూర్ మండల కేంద్రంలోని అధికారులు ఎమ్మార్వో మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించకపోతే చర్యలు తప్పవని ఏన్కూర్ తహసీల్దార్ సి.హెచ్ శేషగిరిరావు అన్నారు. శనివారం మండల పరిధి తిమ్మారావుపేట ఎర్రబోడు తండా లోని ఎస్టీ హాస్టల్ ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందజేస్తున్న మెనూ ఆయన స్వయంగా పరిశీలించారు. వంటశాలలో భోజనం, కూరలను పరిశీలించి, ఎంతమంది విద్యార్థులకు వండినారు



అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల కోసం వండిన కూరలు తక్కువగా ఉండటంతో ఈ విధంగా ఉంటే చర్యలు తప్పకుండా ఉంటాయని హెచ్చరించారు. విద్యార్థులకు అందించే భోజనం నాణ్యతతో కూడిన మెనూ ప్రకారం అందించాలని ఆయన సిబ్బందికి సూచించారు. విద్యార్థుల సంఖ్య ఎంత, ప్రతిరోజు ఎంతమంది ఉంటున్నారు. హాజరు కాని విద్యార్థులు ఉన్నారా అని తదితర విషయాలను ఆయన ఆరా తీశారు. ప్రతిరోజు ప్రభుత్వం ఇచ్చిన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని తహసీల్దార్ శేషగిరిరావు సూచించారు. అలాగే మూల పోచారం ఆశ్రమ పాఠశాలలో మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ మదన్ మోహన్ రెడ్డి విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగింది ప్రభుత్వం ఇచ్చిన మెనూ ప్రకారం ఆశ్రమ పాఠశాలల్లో సిబ్బంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వంటకాలు నిర్వహించడం జరిగింది ఇంటి భోజనం తలపించేలా ఆశ్రమ పాఠశాలలో భోజనాలు ఉన్నాయని తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం నాగరాజు వార్డెన్ బానోత్ రవి తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థుల సౌకర్యార్థం ఉచిత బెడ్ల పంపిణీ

-కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ..

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్ ఆగస్టు 23:




కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ దుండిగల్ తాండా-1లోని ప్రభుత్వ పాఠశాలలో శనివారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ సైక్లిస్ట్ గ్రూప్ సంయుక్త వారి సౌజన్యంతో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు 100 బెడ్లను పంపిణీ చేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవతా విలువలకు పెద్దపీట వేసే ప్రయోజనంతో యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా, హైదరాబాద్ సైక్లిస్ట్ గ్రూప్ సంయుక్తంగా చేస్తున్న సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ సిఎండి దీపక్, మాజీ ఉప సర్పంచ్ లక్ష్మీ, హైదరాబాద్ సైక్లిస్ట్ గ్రూప్ ప్రెసిడెంట్ రవీందర్, సిఎస్ఆర్ ప్రొఫెషనల్ సైక్లిస్ట్ గ్రూప్ భీమ్ సింగ్ నాయక్, సిఎస్ఆర్ అడ్వైసర్ గడిలా ప్రవీణ్, వార్డు ప్రెసిడెంట్ కొర్ర అమర్ సింగ్ నాయక్, అడ్వకేట్ విజయ గోపాల్ రావు, హెడ్ మాస్టర్లు వెంకటేశ్వర్లు, వెంకటయ్య, మరియు స్థానిక నాయకులు వెంకటేష్ నాయక్, మహేష్ నాయక్, రోషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి అకాలమరణం ప్రజా పోరాటాలకు, ఉద్యమాలకు తీరని నష్టం

**-సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య**

రాజేంద్రనగర్ ప్రతినిధి ఆగస్టు 23 తెలంగాణ పత్రిక .

కమ్యూనిస్టు యోధుడు మార్క్సిస్టు మేధావి సిపిఐ అఖిలభారత మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి అకాల మరణం చెందడం దిగ్భ్రాంతిని కలిగించిందని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. శనివారం నాడు శంషాబాద్ మండల కేంద్రంలో అంబేద్కర్ కూడలిలో ఆయన చిత్రపటానికి సిపిఐ నాయకులతో కలిసి జంగయ్య నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్ననాటి నుండి విద్యార్థి యువజన ఉద్యమంలో చురుకైన పాత్ర పోషిస్తూ విప్లవా ల వైపు



రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగించి సిపిఐ అఖిల భారత ప్రధాన కార్యదర్శిగా నల్లగొండ ఎంపీగా ప్రజలకు సేవ చేసిన మహా నాయకుడు సురవరం సుధాకర్ రెడ్డి అని కొనియాడారు. ఇలాంటి విప్లవ నాయకులను కోల్పోవడం ప్రజా పోరాటాలకు ఉద్యమాలకు నష్టం కలిగిస్తాయన్నారు. సుధాకర్ రెడ్డి ఆశయాలను కొనసాగించడానికి ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. నివాళులు అర్పించిన వారిలో సిపిఐ రాష్ట్ర నాయకుడు పుస్తకాల నర్సింగరావు పానుగంటి పర్వతాలు,కే రామస్వామి, ఓరుగంటి యాదయ్య,టి రామకృష్ణ, బుద్ధుల జంగయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం ప్రభు, లింగం, ఆర్ యాదగిరి, పల్నాటి యాదయ్య,ఎం ఏ రియాజ్, నరసింహారెడ్డి, కే చందు యాదవ్, ఎం సత్తిరెడ్డి, ఆనంద గౌడ్,పాలమాకుల శ్రీశైలం, మంజుల, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రాజా బహదూర్ వెంకట రామారెడ్డి కృషి ప్రతి ఒక్కరికి ప్రేరణగా నిలుస్తాయి

**- ఆర్ బి వి ఆర్ ఆర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నరహరి జగ్గారెడ్డి, ప్రధాన కార్యదర్శి బండ గోపాల్ రెడ్డి**

కరీంనగర్ టౌన్,రాపాక శంకర్, ఆగస్టు 23(తెలంగాణ పత్రిక)

గొప్ప దేశభక్తుడు సేవాకర్త ప్రజానాయకుడు రాజా బహదూర్ వెంకట రామారెడ్డి చేసిన కృషి, సమాజానికి అందించిన సేవలు ప్రతి ఒక్కరికి ప్రేరణగా నిలుస్తాయని ఆర్ బి విఆర్ఆర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు నరహరి జగ్గారెడ్డి ప్రధాన కార్యదర్శి బండ గోపాల్ రెడ్డి అన్నారు శుక్రవారం ఎస్ఆర్ఆర్ డిగ్రీ కాలేజీ ముందుగల ఆయన విగ్రహానికి 156వ జయంతి సందర్భంగా పూలదండలు వేసి నివాళులు అర్పించిన అనంతరం నరహరి జగ్గారెడ్డి మాట్లాడుతూ రాజా బహదూర్ వెంకట రామారెడ్డి స్వాతంత్ర సమరయోధుడిగా హైదరాబాద్ మొట్టమొదటి కోత్వాల్ గా ప్రజల కోసం పనిచేసిన నేతగా తన జీవితాన్ని దేశం ప్రజల సేవలో అంకితం చేశారని అన్నారు ఆయన చేసిన సేవలు ముఖ్యంగా విద్యారంగంలో తెలుగు సమాజానికి మార్గదర్శకంగా నిలిచాయని నరహరి జగ్గారెడ్డి అన్నారు ప్రధాన కార్యదర్శి బండ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యా మందిరాలను స్థాపించడం విద్యా బోధనలను ప్రజల దగ్గరకు తీసుకు రావడం వంటి ఎన్నో కార్యక్రమాల్లో ఆయన స్ఫూర్తిదాయకంగా నిలిచారని బండ గోపాల్ రెడ్డి అన్నారు ఆయన తన జీవితంలో ఎన్నో కష్టాలు ఎదుర్కొని ప్రజల సంక్షేమం కోసం ఆరాటపడ్డారని గోపాల్ రెడ్డి అన్నారు ఆయన జయంతిని జరుపుకోవడం ఆయన ఆశయాలను నిలబెట్టడానికి మనం నిరంతరం ప్రయత్నిస్తూనే ఉండాలన్నారు ఆయన చూపించిన మార్గంలో అడుగులు వేయడానికి సిద్ధపడాలని గోపాల్ రెడ్డి సూచించారు తెలంగాణ వైతాళికుడు రాజా బహద్దూర్ వెంకట రామా రెడ్డి 156వ జయంతి ఉత్సవాలను ఆర్బివిఆర్ఆర్ బీఇడీ కళాశాలలో సైతం శుక్రవారం ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ఎంపికైన పేద రెడ్డి విద్యార్థులకు ఉపకార వేతనాలు రూపాయలు ఒక్కొక్కరికి 10వేల చొప్పున పంపిణీ చేశారు. ఈ ఉపకారవేతనాలను ఆర్ బి వి ఆర్ ఆర్ విజ్ఞాన పరిషత్ తరుపున 15 మంది ఇంటర్మీడియట్ ఎపుసెటు నీట్ జెఈ మెయిన్స్ లో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఉపకార వేతనాలను అధ్యక్షులు నరహరి జగ్గారెడ్డి ప్రధాన కార్యదర్శి బండ గోపాల్ రెడ్డి ఉపాధ్యక్షులు ఇనుకొండ నాగేశ్వర్రెడ్డి గన్ను మహేశ్వర్ రెడ్డి కోశాధికారి కాసర్ల మధుకర్ రెడ్డి సంయుక్త కార్యదర్శి దాసరి రాంరెడ్డి దారం జగన్నాథరెడ్డి దావ భాస్కర్ రెడ్డి చింతల శ్రీనివాసరెడ్డి నల్ల కొండాల్ రెడ్డి చింతిరెడ్డి రమణారెడ్డి గుజ్జుల రేష్మపంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత వూట్కూరి నరేందర్ రెడ్డి , సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు, రాజా బహద్దూర్ వెంకట రామా రెడ్డి రెడ్డి సంక్షేమ సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నరహరి జగ్గా రెడ్డి కార్యదర్శి బండ గోపాల్ రెడ్డి కోశాధికారి కాసర్ల మధుకర్ రెడ్డి , పెండ్యాల కేశవ రెడ్డి, రెడ్డి సంఘం సీనియర్ నాయకులు కాంతాల సత్యనారాయణ రెడ్డి ప్రజాశక్తి దినపత్రిక ఎడిటర్ జాలి శ్రీనివాస్ రెడ్డి ,బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ నల్ల



సుదర్శన్ రెడ్డి, రెడ్డి,ఉపాధ్యక్షులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, గన్ను మహేశ్వర్ రెడ్డి , సంయుక్త కార్యదర్శులు దాసరి రాం రెడ్డి, , ధ్యావ భాస్కర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు చింతల శ్రీనివాస్ రెడ్డి, , నల్ల కొండల్ రెడ్డి, చింతిరెడ్డి రమణ రెడ్డి, గుజ్జుల రేష్మ , రెడ్డి సంఘం నాయకులు పంచ సుదర్శన్ రెడ్డి సంది తిరుపతిరెడ్డి గోగూరి బాపురెడ్డి ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి గవ్వ వంశీధర్ రెడ్డి ధన్యాకుల శ్రీనివాస్ రెడ్డి బిరెడ్డి కర్ణాకర్ రెడ్డి గుండాటి శ్రీనివాస్ రెడ్డి నరహరి లక్ష్మారెడ్డి దామెర మహేందర్రెడ్డి కేతిరెడ్డి అంజిరెడ్డి ఓరుగంటి సంతోష్ రెడ్డి రవీందర్ రెడ్డి కోసున వేణుగోపాల్ రెడ్డి మ్యాక మునిందర్ రెడ్డి వేముల సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తిప్పాయపల్లిలో జిల్లా ఉపవైద్య ఆరోగ్యశాఖ అధికారి సందర్శన

**-ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో పనుల పరిశీలన**

కొడిమ్యాల ఆగస్టు 23. తెలంగాణ.పత్రిక.

కొడిమ్యాల మండలంలోని తిప్పాయపల్లి గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కేంద్రాన్ని ఈరోజు జిల్లా ఉపవైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం. శ్రీనివాస్ సందర్శించారు. కేంద్రం ఎన్ క్యూ ఏ ఎస్. నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్ ఎన్నిక కావడంతో, అక్కడ జరుగుతున్న పనులను సమీక్షించారు. రికార్డులు, రిజిస్టర్లు మొదలైనవి తాను పరిశీలించగా,సిబ్బందికి తగిన సూచనలు చేశారు. డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ, ఎన్ క్యూ ఏ ఎస్. పనులను వేగంగా పూర్తి చేసి, అవసరమైన రికార్డులను సమగ్రంగా అప్డేట్ చేయాలని సూచించారు. త్వరలో జరిగే ఎన్ క్యూ ఏ ఎస్. పరిశీలనలో తిప్పాయపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య



కేంద్రం ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. తదుపరి, గ్రామంలో జరుగుతున్న ఫీవర్ సర్వేను ఆయన స్వయంగా పర్యవేక్షించారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రజల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఫీవర్ ఉన్నవారికి తగిన మందులు అందించాలనీ, డ్రై డే పాటించాలనీ, ప్రజల్లో అవగాహన పెంపొందించాలనీ ఆయన సూచించారు. వర్షాకాల వ్యాధుల బారిన పడకుండా



ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ సత్యనారాయణ, మండల వైద్యాధికారులు డాక్టర్ నరేష్, డాక్టర్ పరమేశ్వరి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజశేఖర్, ఎం.ఎల్.హెచ్.పి మహిపాల్, ఏఎన్ఎంలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండండి

**- గ్రామాల్లో వైద్య శిభిరాలు**
**- దోమల నివారణ మందు పిచికారీ**
**- విస్తృతంగా డ్రైడే నిర్వాహణ మరోవైపు పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన**
**- వెంకట్రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సతీష్ కుమార్**

లక్షెట్టిపేట, ఆగష్టు 23, తెలంగాణ పత్రిక :

మున్సిపల్ పరిధిలోని మహాలక్ష్మి వాడ 4 వ వార్డు లో శనివారం వైద్య శిభిరం నిర్వహించారు. ఆంటీ లార్వా ఆపరేషన్, డ్రైడే పై వార్డు ప్రజలకు అవగాహన కల్పించినట్లు వైద్యాధికారి డాక్టర్ సతీష్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ..లక్షెట్టిపేట మండలంలోని వెంకట్రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాల్లో వైద్యసిబ్బంది విస్తృతంగా పర్యటిస్తూ పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని అన్నారు. ఈ వర్షాకాలంలో ప్రజలందరూ జాగ్రత్తగా అప్రమత్తంగా వుండాలని ఇంటిపరిసరాలలో



వర్షపు నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్త పడాలని వైద్యాధికారి సూచించారు. ఈ సీజన్ లో వారానికి రెండు రోజులు డ్రైడే నిర్వహించి నీటి నిల్వలను తొలగించుకుంటే డెంగ్యూ, చికెన్ గున్యా జ్వరాలబారిన పడకుండా వుంటామని తెలిపారు. దోమలు పుట్టకుండా మరియు కుట్టకుండా ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని ఆయన కోరారు. గ్రామాల్లో వైద్యశిభిరాలు నిర్వహిస్తూ డ్రైడే పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. డెంగ్యూ అనుమానిత లక్షణాలతో వున్న వారి ఇళ్ళలో పైరేత్రియమ్ పిచికారీ చేస్తున్నామని అలాగే



డ్రెనేజీ లలో నీటి గుంటలలో దోమల లార్వాలను చంపడానికి ట్రిమిఫాస్ అనే మందును వేస్తున్నామని అన్నారు. ఈ వైద్యశిభిరాలలో ఆయా గ్రామాల ఏఎన్ఎం లతో పాటు ఎంఎల్ హెచ్ పీలు ,హెల్త్ అసిస్టెంట్లు, ఆశాకార్యకర్తలు మరియు వైద్య సిబ్బంది పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో హెల్త్ సూపర్ వైజర్ శోభ , ఎంఎల్ హెచ్ పీ రజిత, ఏఎన్ఎం విజయ, హెల్త్ అసిస్టెంట్లు గఫూర్, ఇసాక్ అహ్మద్, వేణు, బ్రీడింగ్ చెకర్ బాలాజీ మరియు ఆశావర్కర్స్ పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం కూన శ్రీశైలం గౌడ్



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్ ఆగస్టు 23:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్దకు వచ్చిన ప్రజలతో కలిసి వాళ్ళ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నాయకులు, ప్రజల నుండి వచ్చిన ఆహ్వానాలు, వినతిపత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు సుపరిపాలన లో భాగంగా ప్రజా ప్రభుత్వంలో ప్రజాపాలన ముందుకు దూసుకెళ్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగ పర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# నీటిపారుదల అధికారుల నిర్లక్ష్యం

**-రెడ్డిపల్లి చెరువుకి మళ్ళీ గండి..**
**-తూతు మంత్రంగా చేపట్టిన మరమ్మత్తులు..**

వీణవంక ప్రతినిధి, ఆగస్టు 23( తెలంగాణ పత్రిక)



వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామ చెరువు మళ్లీ గండిపడి వృధాగా సాగునీరు బయటకు వెళ్తుంది. ఇటీవల కాలంలో గండిపడగా నీటిపారుదల శాఖ అధికారులు గండి పూడ్చిన, ప్రయోజనం లేదని, తూతూ మంత్రంగా మట్టి పోసి వదిలేసారని, వారం రోజుల్లో కురిసిన వర్షానికి చెరువులో వరద ప్రవాహం పెరిగి, తూము క్రింద బుంగ మళ్లీ ఏర్పడి సాగునీరు వృధాగా బయటకు వెళ్తుందని, నీటిపారుదల శాఖ అధికారుల నిర్లక్ష్యం, మళ్లీ చెరువు కు గండి పడడంపై చెరువు ఆధారిత రైతులు నీటిపారుదల శాఖ అధికారులపై తీవ్రంగా మండిపడుతున్నారు. వర్షాలు ఆలస్యంగా పడిన, రైతన్నలు ఆశతో నాట్లు వేశారని, చెరువులోని సాగునీరు బయటికి వెళ్తే, పంట ఎలా పండుతుందని, ఇప్పటికైనా జిల్లా నీటిపారుదల శాఖ అధికారులు, మండల అధికారులు కలగజేసుకొని, యుద్ధ ప్రతిపాదికన రెడ్డిపల్లి చెరువుకు మరమ్మత్తు చేపట్టాలని రైతు సోదరులు కోరుతున్నారు.

# కథలాపూర్ దుకాణదారుల సంఘం ఏర్పాటు

కథలాపూర్ తెలంగాణ పత్రిక ఆగస్టు 22



శుక్రవారం రోజున కథలాపూర్ మండలంలోని దుకాణదారులు అందరు కలిసింది సంఘం ఏర్పాటు చేసుకున్నారు ఈ నియామకంలో భాగంగా అధ్యక్షులుగా ఎండి సాదుల, ఉపాధ్యక్షులుగా చెక్కపల్లి రాజ్ కుమార్ ,ప్రధాన కార్యదర్శిగా ఎల్ నరేష్, కోషాధికారి తారక్, ముఖ్య సలహాదారు సిరిపురం ఆనందం, కార్యదర్శి విద్యాసాగర్, వేముల శ్రీధర్ ,సంయుక్త కార్యదర్శి చిలుక సురేందర్, సలహాదారుడు అల్లె సంతోష్, పన్నాల రాకేష్ రెడ్డి, మద్దిరాల ఆనందం, సి ఆర్ రవీందర్రావు నియామకం జరిగింది.

# ప్రారంభమైన ఫేస్ రికగ్నిషన్ ప్రక్రియ



లక్షెట్టిపేట, ఆగష్టు 23, తెలంగాణ పత్రిక :

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ (ఎఫ్ ఆర్ ఎస్) నమోదు ప్రక్రియ శనివారం తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మణ్ రావు మాట్లాడుతూ.. విద్యార్థులు, అధ్యాపకుల కోసం ఈ ముఖ గుర్తింపు (ఫేస్ రికగ్నిషన్ ) వ్యవస్థ రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయబడుతోంది. దీని ద్వారా విద్యార్థుల హాజరు ఆటోమేటిక్‌గా నమోదు అవుతుంది. పరీక్షలలో భద్రత పెరుగుతుందని తెలిపారు. నకిలీ హాజరు, ఇంపర్సనేషన్ వంటి తప్పుడు చర్యలకు అడ్డుకట్ట వేయబడుతుంది. కాలేజ్ పరిపాలన మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో , అధ్యాపకులు అశోక్ గౌడ్,అరవింద్,శ్రీనివాసరావు,బాలాజీ, చిన్నయ్య , హేమచందర్ మహేందర్, రాంప్రసాద్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## తెలంగాణ పల్లె కళలతో కొత్త సినిమా పయనం ఒగ్గుకథకు విశేష స్పందన

**-జగిత్యాల జిల్లా నుంచి వచ్చిన ఒగ్గు కథ కళాకారులు సినిమాలో ప్రదర్శన**

కొడిమ్యాల ఆగస్టు 23. తెలంగాణ పత్రిక.



కొడిమ్యాల మండలంలోని నల్లగొండ గ్రామానికి చెందిన బొల్లి రాజు యాదవ్ సారథ్యంలో, జగిత్యాల జిల్లా నుంచి వచ్చిన ఒగ్గుకథ కళా బృందం ఇటీవల రూపొందుతున్న "పయనం" అనే కొత్త సినిమా కోసం తమ సాంప్రదాయ కళారూపమైన ఒగ్గుకథను ప్రదర్శించారు. తెలంగాణ పల్లెల పౌరాణిక గాథలు, బుర్రకథలు, జనపద గీతాలు, పద్య నాటకాలు వంటి సంప్రదాయ కళారూపాలు సినిమా సాహిత్యంలో చోటు దక్కించుకోవడం అభినందనీయమని కళాకారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన బొల్లి రాజు యాదవ్, "మన పల్లె కళాకారులతో కలిసి పనిచేయడం ఎంతో సంతోషకరం. వాళ్ల అనుభవం, కళాపరంగా వారు ఇచ్చే సహకారం సినిమాకు ప్రత్యేక మినహాయింపుగా నిలుస్తుంది. పల్లె కళల్లోని అనుభూతిని వెండితెరపై చూపించగలగడం ఒక గొప్ప తృప్తినిస్తుంది," అని అన్నారు. సాంప్రదాయ కళలకు ప్రాధాన్యత కల్పిస్తూ రూపొందిస్తున్న "పయనం" చిత్రం, ప్రేక్షకుల హృదయాలను తాకేలా రూపొందుతోందని, ఇందులో భాగంగా ఒగ్గు కథకు ప్రత్యేక స్థానం ఇచ్చినట్లు చిత్ర యూనిట్ పేర్కొంది. ఇలాంటి కళలకు ప్రోత్సాహం అందిస్తూ, పల్లె సంస్కృతి విలువను ఆధునిక మాధ్యమాల్లో నిలబెట్టే ప్రయత్నం జరుగుతుండటం పట్ల ప్రజల్లో ఆనందం వ్యక్తమవుతోంది.

## మెడిస్టార్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఆగస్టు 23:



రావినారాయణ రెడ్డి నగర్ ఫేస్ టు లో డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్లు, బి ఏ ఎం ఎస్. మేనేజింగ్ డైరెక్టర్, చర్చ్ పాస్టర్ జె లోకా ప్రకాష్ రావు ఆధ్వర్యంలో మెడి స్టార్ హాస్పిటల్ వారి మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో చర్చి సంఘ పెద్దలు జోబు దాస్, చార్లెస్ సురేంద్ర, ఇమునయల్ వినోద్, జిల్లా మోర్చా ఉపాధ్యక్షుడు లక్కోజి మురళీకృష్ణ, విశ్వకర్మ సలహాదారులు సోమేశ్వరరావు, అధ్యక్షులు భాస్కర్ శ్రీ విశ్వకర్మ అధ్యక్షులు జోగారావు బుల్లెట్ శ్రీను భాస్కర్ శ్రీకాంత్ పాండు గోవింద్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టి విద్యార్థుల వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ ఆర్డిఓ సూర్యనారాయణ

**-విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం**

కోదాడ : ఆగస్టు 23 (తెలంగాణ పత్రిక)



జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం శనివారం కోదాడ పట్టణంలోని ఎస్టి విద్యార్థుల వసతి గృహాన్నీ ఆకస్మికంగా కోదాడ ఆర్డిఓ సిహెచ్ సూర్యనారాయణ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి. వసతి గృహంలోని సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వంటశాల ప్రాంగణాన్ని, స్టడీ రూమ్, అన్ని రకాల రిజిస్టర్స్ పరిశీలన చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు, మెనూను కచ్చితంగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కార్యాలయ అధికార సిబ్బంది. సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఆలయాల వద్ద ఘనంగా పూజ కార్యక్రమాలు

(తెలంగాణ పత్రిక రేగోడు ఆగస్టు 23)



మండల కేంద్రమైన రేగోడు లో శ్రావణ అమావాస్య సందర్భంగా శివాలయం గోకర్ణేశ్వర వీర హనుమాన్ మందిరం వద్ద పుత్ర సత్తెమ్మ సంగమేశ్వర గౌడ్ రిటైర్డ్ ఎస్ ఐ పూజా కార్యక్రమం తోపాటు అన్నదాన0 కార్యక్రమం ఘనంగా నిర్వహించారు, అదేవిధంగా పోచమ్మ ఆలయం వద్ద కల్లేటి అపర్ణ శ్రీధర్ గుప్తా వెంకట సాయి బిన్నీ రైస్ మిల్ పూజా కార్యక్రమం అన్నదాన0 కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థప్రసాదాలు తీసుకున్నారు.

## ప్రభుత్వ రాయితీలపై వ్యవసాయ పనిముట్లు పొందండి

**-మండల వ్యవసాయ అధికారి గణేష్..**

వీణవంక ప్రతినిధి, ఆగస్టు 23( తెలంగాణ పత్రిక).



సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చర్ మెకానైజషన్ వ్యవసాయ యంత్రికరణ లో భాగంగా వీణవంక మండలానికి బ్యాటరీ స్ప్రేయర్స్ 150, పవర్ స్ప్రేయర్స్ 35, రొటోవేటర్ 12, సీడ్ కమ్ ఫర్టిలైజర్ డ్రిల్ల్ 1, (డిస్క్ హారో, కల్టివేటర్, ఎంబీ ప్లవ్, కేజ్ వీల్స్, రోటో పడిలర్ -15, పవర్ వీడర్ 1, బ్రష్ కట్టర్ 2, పవర్ టిల్లర్ 1, స్ట్రా బ్యాలర్స్ 1 రావడం జరిగింది. ఈ పథకం లో చిన్న సన్నకారు రైతులు, ఎస్సీ, ఎస్టీ, రైతులు ,మహిళా రైతులకి 50 శాతం సబ్సిడీ, ఇతర రైతులకు 40 శాతం సబ్సిడీ అందిచండం జరుగుతుంది. కావున రైతులు అప్లికేషన్ ఫారం , 2 పాస్ పోర్ట్ సైజు ఫోటో లు,పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు,ట్రాక్టర్ ఆర్ సి,బ్యాంకు అకౌంట్ జిరాక్స్ లు సంబంధిత ఏ ఈ వో కి గాని, మండల వ్యవసాయధికారి గాని సెప్టెంబర్ 6 వ తేదీ లోపు ఇవ్వగలరని, మండల వ్యవసాయ అధికారి ఓ ప్రకటనలో తెలియజేశారు.

# కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మృతి పట్ల సంతాపం

**-ప్రజా పోరాటాలకు ఉద్యమాలకు తీరని నష్టం**
**-సిపిఐ మండల కార్యదర్శి విఠల్ గౌడ్.**

కోటగిరి తెలంగాణ పత్రిక ఆగస్టు 23.



సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి అమరజీవి సురవరం సుధాకర్ రెడ్డి మృతి పట్ల సంతాపాన్ని వ్యక్తపరుస్తూ కోటగిరి మండల కేంద్రంలో సిపిఐ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి ఏ.విట్టల్ గౌడ్ మాట్లాడుతూ......సురవరం సుధాకర్ రెడ్డి ఏఐఎస్ఎఫ్ఐ సభ్యుడిగా నుండి సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా కొనసాగారన్నారు. పీడిత ప్రజల కోసం కార్మికుల కోసం కర్షకుల కోసం నిరంతరం పోరాడిన మహనీయుడు సురవరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు నలగొండ ఎంపీగా కొనసాగారు. నలగొండ ఫ్లోర్ హెడ్ సమస్యను పార్లమెంటులో గల్లమెప్పిన మహానీయుడు వారు తుది శ్వాస ఉన్నంతవరకు పేద ప్రజల కోసం పోరాడిన మహానీయుడు అని అన్నారు. కోటగిరి సిపిఐ మండల కమిటీ తరఫునుంచి తరుపున ఆయనకు ఘన నివాళులు అర్పించారు. సిపిఐ పార్టీ మహనీయుని కోల్పోవడం చాలా బాధాకరం అన్నారు. నమ్ముకున్న సిద్ధాంతాల కోసం తుది శ్వాస ఉన్నంతవరకు పనిచేసిన మహానీయుడు సురవరం జోహార్ జోహార్ కామ్రేడ్ సురవరం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నల్లగంగాధర్ గుడాల రాములు నీలి శంకర్ గుజ్జాల రాజు తోట సాయిలు భాష హన్మాండ్లు మక్కయ్య తదితరులు నాయకులు పాల్గొన్నారు

## సిపిఐ దిగ్గజ నేత సురవరం సుధాకర్ రెడ్డి మృతి - మాజీ ఎంపీ నామ సంతాపం

(తెలంగాణ పత్రిక ఆగస్టు 23 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)





సిపిఐ దిగ్గజ నేత, సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి మృతి పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. రెండుసార్లు పార్లమెంట్‌కు ఎన్నికైన ఆయన ప్రజా సమస్యలపై ధైర్యంగా పోరాడారని కొనియాడారు. ప్రజల కోసం ఎల్లప్పుడూ నిబద్ధతతో పనిచేసి, దశాబ్దాలపాటు సిపిఐలో కీలక పాత్ర పోషించారన్నారు. ఆయన నీతి, నిజాయితీ, త్యాగస్ఫూర్తి అందరికీ ఆదర్శమని, పేదలు, కార్మికులు, రైతుల హక్కుల కోసం నిస్వార్థంగా పోరాడి, నిరాడంబరంగా జీవించారని గుర్తుచేశారు. స్వాతంత్ర సమరయోధుడు వెంకట్రామిరెడ్డి కుమారుడిగా తెలుగు ప్రజలకు గౌరవం తెచ్చారని, సిపిఐలో క్రమశిక్షణకు ప్రతీకగా నిలిచారని నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో ఆయన ప్రసంగాలు మేధావులను ఆకట్టుకోవడమే కాకుండా, ఆయన ఆలోచనలు కొత్త తరాలకు మార్గదర్శకమని తెలిపారు. సురవరం సుధాకర్ రెడ్డి మరణం వామపక్ష ఉద్యమాలకే కాకుండా తెలుగు ప్రజలకు కూడా తీరని లోటు అని పేర్కొంటూ, ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## తెలంగాణలో శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయంగా ఆర్ ఏ ఎఫ్ కవాతులు

**-ఆర్ ఏ ఎఫ్ డిప్యూటీ కమాండెడ్ టీ పి భగీల్**
**-జెండా ఊపి కవాతును ప్రారంభించిన సీఐ లక్ష్మీనారాయణ..**

వీణవంక ప్రతినిధి, ఆగస్టు 23( తెలంగాణ పత్రిక).





వీణవంక మండల పరిధిలోని చల్లూరు గ్రామంలో కరీంనగర్ సీపీ గౌష్ ఆలం ఆదేశాల మేరకు రానున్న గణేష్ నవరాత్రులు, దుర్గ మాత నవరాత్రులు, రానున్న స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఆర్ ఎ ఎఫ్ కు చెందిన 30 మంది, కరీంనగర్ కమీషనరేట్ ఎస్ ఏ టి 15 మంది, 20 మంది లోకల్ పోలిస్ సిబ్బంది ఈ కవాతు లో పాల్గొన్నారు. గ్రామ ప్రజలు ఉద్దేశించి రాపిడ్ ఆంటీ ఫోర్స్ డిప్యూటీ కమాండెంట్ టీ పి భగిల్ మాట్లాడుతూ.. తెలంగాణ లో గ్రామ గ్రామాన శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయంగా కవతు లు నిర్వహిస్తామని, గ్రామాలలో శాంతి భద్రతల కోసం రాజకీయ నాయకులు, మాజీ సర్పంచులు, యువత శాంతియుత మార్గంలో గ్రామాన్ని సంరక్షించుకోవాలని, గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రతి ఒక్కరూ ఒక జవాన్ లాగా మారి బాధ్యతతో దేశాన్ని కాపాడుకోవాలని అన్నారు. 99 ఆర్ ఏ ఎఫ్ బ్యాచ్ కవాతు లో భాగంగా స్వగ్రామానికి విచ్చేసిన జవాన్ ను చల్లూరు గ్రామ ప్రజలు సగర్వంతో స్వాగతం పలుకుతూ.. పూలమాలలు వేస్తూ, శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం జవాన్ మాట్లాడుతూ.. కవత్తులో భాగంగా స్వగ్రామానికి రావడం నాకు గర్వకారణంగా ఉందని, దేశం కోసం నాలాంటి యువకులు ఆర్మీకి కదలి రావాలని, భరతమాత సంరక్షణకై మనందరం బాధ్యతగా ఉండాలన్నారు. ఈ కవాతు ను ముఖ్య అతిధి గా జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీ నారాయణ ప్రారంభించగా ఆర్ ఏ ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ టిపి భగీల్, వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి ,జమ్మికుంట ఎస్సై నాగరాజు , ఇల్లందకుంట ఎస్సై క్రాంతి మండల ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 6 గ్యారంటీలు ఎక్కడ



భిక్నూర్, ఆగస్ట్ 23 ( తెలంగాణ పత్రిక )

తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం కోసం తెలంగాణ ప్రజలకు పథకాల పేరుతో ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను పట్టించుకోకుండా నామమాత్రపు ఆరు గ్యారంటీల పథకాల అమలు చేస్తూ, అధికారం కోసం ఆర్ గ్యారంటీలను నినాదంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారెంటీలను మర్చిపోయిన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం. రైతు రుణమాఫీ చేస్తామని చెప్పి ఇప్పటివరకు కనీసం 30% కూడా పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయకపోగా తామేదో రైతుల కోసం పోరాటం చేస్తున్నట్టుగా ప్రచారం చేసుకుంటున్నారు. ఇప్పటికైనా రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేసి తీరాలి. అలాగే తెలంగాణ రైతులను సకాలంలో యూరియా బస్తాలను అందజేయకుండా కాలయాపన చేస్తూ వ్యవసాయంపై ఆధారపడిన రైతులను ఇలా ఎరువుల కోసం వ్యవసాయ సంఘాల చుట్టూ రైతులను తిప్పుకోవడం సరికాదని వెంటనే రైతులకు సరిపడా యూరియాను రైతు సంఘాలను ఏర్పాటు చేస్తూ రైతులకు అందజేయాలి ఆడపిల్లకు పెళ్లి చేస్తే కళ్యాణ లక్ష్మి పథకంలో భాగంగా తులం బంగారం పేరుతో అలాగే మహాలక్ష్మి వ్రతం లో భాగంగా నెలకు 2500 ఇవ్వకుండా తెలంగాణ ఆడపడుచులను మోసం చేస్తున్నారని. అంతేకాకుండా నిరుద్యోగ యువతకు విద్యార్థులకు విద్యా భరోసా ఉద్యోగుల పేరిట కాలయాపన చేస్తుందని ఇంకా ఎన్నికల ముందు ఇచ్చిన ఆల్ గ్యారెంటీలను పూర్తిస్థాయిలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అందజే యాలని ఈ సందర్భంగా భిక్కనూర్ ఎమ్మార్వో గారికి కార్యాలయం ఎదుట నిరసన తెలియజేసి ఎమ్మార్వో గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఉప్పరి రమేష్ రమేష్ ప్రధాన కార్యదర్శి అతెల్లి తిరుమలేష్ పొన్నాల రంజిత్ కామారెడ్డి అసెంబ్లీ కన్వీనర్ కుంట లక్ష్మారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీ నరేందర్ రెడ్డి మండల ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు బసవ రెడ్డి యాదగిరి గౌడ్ యువ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు రాజశేఖర్ రెడ్డి గ్రామ అధ్యక్షులు కార్యకర్తలు బిజెపి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలుగు సమాజం సింగపూర్‌లో 50వ వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కేటీఆర్

కొడిమ్యాల, ఆగస్టు 23: తెలంగాణ పత్రిక.



తెలుగు సమాజం సింగపూర్ (ఎస్‌టిఎస్) ఆధ్వర్యంలో ఆగస్టు 31, 2025న సింగపూర్‌లో నిర్వహించనున్న 50వ వార్షికోత్సవ వేడుకలకు బీఆర్ఎస్ పార్టీ నేత, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. ఈ విషయాన్ని ఎస్‌టిఎస్ అధ్యక్షుడు బొమ్మారెడ్డి శ్రీనివాస్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తమ ఆహ్వానాన్ని స్వీకరించిన కేటీఆర్‌తో పాటు, పలువురు ప్రముఖ కళాకారులు, జబర్దస్త్ ఫోక్ గాయకులు, సినిమా నటులు ఈ కార్యక్రమంలో పాల్గొనబోతున్నారని తెలిపారు. 50వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు సింగపూర్‌లో నివసిస్తున్న ప్రవాస భారతీయులందరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఎస్‌టిఎస్ కమిటీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, నగేష్ జ్యోతిశ్వర్ రెడ్డి,బైరి రవి. బోయిని సమ్మయ్య, అనిల్ కాశి,జిత్తు మహేష్, పెద్ది చంద్రశేఖర్ రెడ్డి, విజయ్, చెట్ల విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# నానో యూరియాతో కొరతకు చెక్!

**-అన్ని పంటలకు వాడొచ్చంటున్న వ్యవసాయ అధికారులు**
**-నానోయూరియా వాడకంపై క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన**

**దేవరుప్పుల, ఆగస్టు 23 (తెలంగాణ పత్రిక):**

సాధారణ యూరియా కొరతను అధిగమించేందుకు ప్రత్యామ్నాయంగా నానో యూరియాను వినియోగించేందుకు రైతులకు వ్యవసాయ అధికారులు, అవగాహన కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం దేవరుప్పుల మండలంలోని కోలుకొండ గ్రామంలో రైతుల వ్యవసాయ క్షేత్రంలో మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు నానో యూరియా వాడకంపై పాలకుర్తి ఏ డి ఏ పరశురాం నాయక్, మండల వ్యవసాయ అధికారి బజ్జూరి దివ్య అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లిక్విడ్ రూపంలో



ఉండే నానో యూరియాలోనూ యూరియాతో సమానమైన నత్రజని ఉంటుందన్నారు. పైగా దీని రవాణా, నిల్వ, వినియోగం కూడా సులభంగా ఉండడమే కాకుండా రైతులకు ఆర్థిక భారాన్ని కూడా తగ్గిస్తుందన్నారు. డిమాండ్ మేరకు యూరియా అందుబాటులో లేని పరిస్థితుల్లో నానో యూరియా వినియోగమే కొరతకు పరిష్కారంగా కనిపిస్తుందన్నారు. లీటరు నీటిలో 4 ఎంఎల్ నానో యూరియాను కలిపి స్ప్రే చేయాలన్నారు. డ్రోన్ ద్వారా వినియోగిస్తే 10 లీటర్ల సామర్థ్యం ఉంటే 250 ఎంఎల్, 20 లీటర్ల సామర్థ్యం ఉంటే 500 ఎంఎల్ సరిపోతుందన్నారు. పంట వేసిన తర్వాత మొదట సాధారణ యూరియా, డీఏపీ గానీ వాడాలని, పిలకలు వచ్చే దశ నుంచి నానో యూరియా స్ప్రే చేయాలని వారు సూచించారు. పత్తి, కంది వంటి పంటలకు దుక్కుల సమయంలోనే సాధారణ యూరియా వాడి, తర్వాత నానో యూరియా స్ప్రే చేయాలన్నారు. నానో యూరియా వాడకంతో వరి, మొక్కజొన్న, కూరగాయల పంటల్లో మంచి దిగుబడి వస్తుందన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనం పొంద వచ్చని నానో యూరియాను మొక్కలు బాగా గ్రహించడంతో ఫలితాలు వెంటనే కనిపిస్తున్నాయని అన్నారు. అవకాశాన్ని రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో ఏఈఓలు, ఎరువుల దుకాణదారులు, రైతులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా ఉంటాము

**-ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి**
**-వడగళ్ళ వానతో పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం వెంటనే చెల్లించాలి**

**మంగపేట ఆగస్టు,23(తెలంగాణ పత్రిక)**

మండలం మల్లూరు మెయిన్ రోడ్డు దగ్గర రైతులకు అండగా ధర్నా కార్యక్రమం జరిగిన రైతుల పక్షణ ధర్నా కార్యక్రమంలో ఇరువురు మాట్లాడుతూ ఇటీవలే కురిసిన భారీ వర్షలకు నష్టపోయిన రైతులకు ఇంత వరకు నష్టపరిహారం అందించలేకపోయినా కాంగ్రెస్ ప్రభుత్వం, వడగళ్ళ వానతో నష్టపోయిన రైతులకు వెంటనే నష్ట పరిహారం అందించాలి, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పాలిట శాపంగా మారింది, టిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతును రాజుల తీర్చిదిద్దిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కి



దక్కుతుందన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను హరిగోశ పెడుతుందని అన్నారు,రైతులకు 24గంటల కరెంట్ అందించాలి,రైతులు రాత్రిపూట పొలాల్లో పడుకునే దుస్థితి నుండి కాపాడాలి, రైతులకు సకాలంలో యూరియా అందించే విధంగా చూడాలి యూరియా కోసం రైతులు పడుతున్న ఇబ్బంది కాంగ్రెస్ ప్రభుత్వానికి కానడడం లేదా అని అన్నారు, ఈ కార్యక్రమంలో మంగపేట మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ,పిఎసిఎస్ చైర్మన్ తోట రమేష్,గ్రంథాలయ మాజీ చైర్మన్ పోరిక గోవిందానాయక్, జిల్లా నాయకులు, కాకులమర్రి ప్రదీప్ రావు తాటి కృష్ణ ,తుమ్మ మల్లారెడ్డి, ,భూక్యా జంపన్న,యడ్లపల్లి నర్సింహా రావు, చిట్టీమల్ల సమ్మయ్య, కూర్బన్, చిలకమర్రి రాజేందర్,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బడిశా నాగరమేష్, పిఎసిఎస్ చైర్మన్ కునుర్ అశోక్,మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కడబోయిన నరేందర్, మల్లూర్ దేవస్థాన మాజీ చైర్మన్ నూతిలకంటి ముకుందం, జిల్లా మహిళా నాయకురాలు కొమరం ధనలక్ష్మి, పార్టీ నాయకులు బుట్టో, గాదె శ్రీనివాస్ చారి, పూజారి శ్రీనివాస్ ,మండల యూత్ అధ్యక్షులు గుమ్మలా వీరాస్వామి, అన్ని గ్రామ కమిటీ అధ్యక్షులు,మహిళలు,సోషల్ మీడియా వారియర్స్, యూత్ నాయకులు, రైతులు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ,

# రైతుల పక్షనా ఉండేది కాంగ్రెస్ పార్టీ నే

**-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి.**

**మంగపేట ఆగస్టు,23(తెలంగాణ పత్రిక)**

మండల కేంద్రం లో అత్యవసర సమావేశం నిర్వహించగా ఈ యొక్క కార్యక్రమం ను ఉద్దేశించి మండల కేంద్రం లో బిఆర్ఎస్ పార్టీ నిర్వహించిన ధర్నా కి అర్థం ఏంటో తెలియని నాయకులు కాకులమర్రి లక్ష్మన్ అని ఇద్దేవా చేశారు,ఎరువుల సరఫరా (ఎగుమతి, దిగుమతులు ) రాష్ట్ర ప్రభుత్వం చే కాకుండా కేంద్ర ప్రభుత్వం చేస్తుంది అని తెలుసుకోవాలి అదేవిధంగా తెలంగాణ రాష్ట్రనికి కచ్చితంగా ఎరువుల సరఫరా సకాలంలో చెయ్యాలి అని పార్లమెంట్ ఆవరణలో అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీతో పాటుగా కాంగ్రెస్ పార్టీ కి చెందిన 8 మంది ఎంపీ లు నిరసన చేశారు మీకు లాగా కేవలం ఓట్ల కోసం రాజకీయం చేస్తూ త్వరలో స్థానిక సంస్థ ఎన్నికలు రానున్నడం తో చిల్లర రాజకీయం చేయడం మానుకోవాలి అదేవిధంగా ధాలువ సీజన్ లో ప్రకృతి విపత్తు తో వచ్చిన భారీ



వర్షాల కారణంగా గా పంట నేలపాలు అవ్వడం తో ఆనాడు అగ్రికల్చర్ ఏవో లతో పంట నష్టం ఎస్టిమేషన్ వేసి ప్రభుత్వనికి నివేదిక పంపగా 5 కోట్ల రూపాయలు మంజూరు కాగా కలెక్టర్ ఫండ్ కేటాయించిన వెంటనే లబ్ధిదారులకు మంత్రి సీతక్కచే ఇవ్వడం జరుగుతుంది అదేవిధంగా లక్ష్మన్ బాబు మీరు అన్నట్టు గా రైతన్న ను రాజు గా తీర్చి దిద్దింది మీ దొరల ప్రభుత్వం కాదు ముమ్మాటికీ కాంగ్రెస్ సర్కార్ అని ఆనాడు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ రాజశేఖరరెడ్డి సీఎం గా వున్నప్పుడు లక్ష రూపాయలు రుణమాఫీ చేసింది ఈనాడు రేవంతన్న ముఖ్యమంత్రి గా రెండు లక్షల రుణమాఫీ చేసింది కాంగ్రెస్ సర్కార్ అదేవిధంగా మీ దొర కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర%శీ% వరి వేస్తే ఉరే అని చెప్పి%శీ%ది మీ పాలనా లో ప్రజా ప్రభుత్వం లో సన్న వడ్లకు ఒక్కో క్వింటా కు 500 రూపాయలు బోనస్ ఇస్తూ సకాలంలో రైతు భరోసా ను ఇచ్చి పెట్టుబడి సాయం చేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం మీ నియంత హిట్లర్ పాలనా కు విసుగేత్తి ఓడగొట్ట కాంగ్రెస్ ప్రభుత్వం ను కోరుకున్న ప్రజలు అన్ని విధాలుగా అభివృద్ధి పదం లో ముందుకు వెళ్తున్న ప్రభుత్వం పైన చిల్లర రాజకీయాలు ప్రజలు అన్ని గమనిస్తున్నారు అని రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధం గా వున్నారు అని తెలిపారు...ఈ కార్యక్రమం లో.జిల్లా కార్యదర్శి తుడి భగవాన్ రెడ్డి, ఎస్టీ సెల్ మండలఅధ్యక్షులు చాద మల్లయ్య, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు టీవీ హీదాయ తుల్లా, మండల ప్రధాన కార్యదర్శి కారుపోతుల నర్సయ్య గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షులు సయ్యద్ హుసేన్, సీనియర్ నాయకులు..చందర్లపాటి శ్రీనివాస్,బట్ట రామారావు, పూనెం ప్రశాంత్, మలకుర్తి నర్సింహారావ్, అహ్మద్ పాషా, తదితరులు హాజరైయ్యారు....

# కొత్తగూడెం సివిల్ డిపార్ట్మెంట్ లో ఐఎన్టీయూసీ సమావేశం నిర్వహించిన

**-కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై మాట్లాడిన వైస్ ప్రెసిడెంట్,ఎండి రజాక్**

**కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 23 (తెలంగాణ పత్రిక)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.కొత్తగూడెం ఏరియా సివిల్ డిపార్ట్మెంట్ లో శనివారం ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు వైస్ ప్రెసిడెంట్ రజాక్ కాంట్రాక్ట్ కార్మికుల సమావేశం ఏర్పాటు చేశారు. ఉద్యోగుల పలు సమస్యలు తెలుసుకొని సమస్యల పరిష్కారానికి ఐఎన్టీయూసీ యూనియన్ కృషి చేస్తుందని తెలియజేశారు. 136 సంవత్సరాల చరిత్ర గల సింగరేణిలో కాంట్రాక్టు ఉద్యోగులకు లాభాల వాటా 5000 ఐదు వేల రూపాయలు ఇప్పించిన ఘనత సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ , ఐఎన్టీయూసీ యూనియన్ అని తెలియజేశారు. కాంట్రాక్ట్ కార్మికుల సంక్షేమానికి ఐఎన్టీయూసీ యూనియన్ పోరాటం చేస్తుందని తెలియజేశారు. కాంట్రాక్టు ఉద్యోగులు ఐఎన్టీయూసీ యూనియన్ కృషినీ గుర్తించి యూనియన్ కు మద్దతుగా ఉండాలని కోరారు. ఏరియాలో ఉన్న కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలపై జనరల్ మేనేజర్ శాలెం రాజు , ఏ.జీ.ఎం రామకృష్ణ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలియజేశారు. భవిష్యత్తులో కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపు పలు సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో ఐఎన్టీయూసీ యూనియన్ కాంట్రాక్ట్ కార్మికుల పక్షాన ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి డిప్యూటీ జనరల్ సెక్రటరీ బొడిగ రాజేశ్వర్ రావు , చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీలు గౌస్ , సీతారామరాజు , ఫిట్ సెక్రటరీ మల్లికార్జున్ , ఆర్. సి. హెచ్.పి పిట్ సెక్రటరీ శంకర్ బాబు , సిహెచ్.కుమార్ స్వామి , రామవరం ఇన్చార్జ్ బాను కమల్ , టి.వెంకటేశ్వర్లు , అమర్ లాల్మ , బండారి కొమరయ్య , శ్రీపాల్ రెడ్డి , రాజేందర్ ,



ఐ.శ్రీనివాస్ , దాసరి శ్రీనివాస్ , కోరి, కొలుగురి శ్రీనివాస్ , దులం ప్రవీణ్ మరియు కాంటాక్ట్ కార్మికులు యాకయ్య , శంకర్ , దుర్గ ప్రసాద్ , మిరియాల శ్రీనివాస్ , సంజయ్ , ఇబ్రహీం , విజయ్ , శ్రీనివాస్ , పవన్ , క్రాంతి కుమార్ , జ్యోతి , చిన్ని , ఆదాము , హుస్సేన్ , రాజు, రవి , స్వామి , సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల మధ్య వినాయక చవితి నవరాత్రులు నిర్వహించుకోవాలి

**-తహసీల్దార్ రాగ్య నాయక్**

**తెలంగాణ పత్రిక /ఆగస్టు 23/ అడవిదేవులపల్లి :**



అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాగ్య నాయక్ ఆద్వర్యంలో జరిగిన సమావేశంలో మండల పరిధిలోని గ్రామాల్లో వినాయకచవితి నిర్వహణ అత్యంత పకడ్బందీగా ఎటువంటి అవాంఛాయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని అధికారులను సూచించారు.ముందస్తు ప్రణాళిక ఏర్పాటు చేసుకొని కృష్ణనది తీరాన కూడా నిమజ్జనానికి వెళ్ళే భక్తులకు అసౌకర్యానికి గురి కాకుండా పూర్తిగా ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. అటువైపు రాజకీయ పార్టీల నాయకులకు కూడా గ్రామాల్లో అన్నదమ్ముల వలె కలిసిమెలసి ఉంటూ కులమత భేదం లేకుండా అందరూ ఐకమత్యంతో వినాయక చవితి నిర్వహించడంలో కీలక పాత్ర పోషించాలని అన్నారు ఈ కార్యక్రమంలో SI శేఖర్ ,వివిధ శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు, నాయకులు పెద్దింటి కొండలు కుర్ర శ్రీను, జయలాల్, లాలు నాయక్ ఇట్టే కోటేశ్వరావు సోమగాని రవి తదితరులు పాల్గొన్నారు.

## కారు ఢీకొనడంతో వ్యక్తికి తీవ్ర గాయాలు

**కొడిమ్యాల, ఆగస్టు 23 (తెలంగాణ పత్రిక):**



కొడిమ్యాల మండల పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలు చెందిన ఘటన కలకలం రేపింది.పోలీసుల కథనం ప్రకారం, నల్లగొండ గ్రామానికి చెందిన దండు కనకయ్య గురువారం రాత్రి తన కుమారుడిని బైక్‌పై పూడూరులో దింపి తిరిగి వస్తుండగా, చెప్యాల గ్రామ శివారులో ఓ అతివేగంగా వస్తున్న కారు బైక్‌ను ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో కనకయ్య తీవ్రంగా గాయపడగా, వెంటనే వరంగల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. బాధితుడి భార్య దండు మంజుల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు కొడిమ్యాల ఎస్ఐ సందీప్ తెలిపారు.

## 25న చలో హైదరాబాద్ జయప్రదం చేయండి

**-ఆశాలకు ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీని వెంటనే అమలు చేయాలి**
**-బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు.**



**నర్సంపేట ఆగస్టు 23 తెలంగాణ పత్రిక**

ఆశా కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఆశలకు నెలకు 18000 రూపాయల కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు,ఆశా ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కె.లలిత కోరారు.నర్సంపేట ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ పిపి యూనిట్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఆశాలకి జాబ్ చార్ట్ లో ఉన్న పనులు కాకుండా పారితోషకం లేని పనులను చేపిస్తున్నారని సబ్ సెంటర్ డ్యూటీలు చేయాలని ఆశలను ఒత్తిడి చేస్తున్నారని సర్వేల పేరుతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆశాలకు నెలనెల పారితోషకాలు రాకపోవడం వల్ల అనేక ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు. పై సమస్యల పరిష్కారం కోసం ఈనెల 25న ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమంలో ఆశ వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సంధ్య జమున రమా భారతి తదితరులు పాల్గొన్నారు.

## పుట్టెడు దుఃఖంలో పుట్టి పోశెట్టి

**సోన్ మండల రిపోర్టర్ ఆగస్టు 23( తెలంగాణ పత్రిక)**



మండలంలోని పాక్ పట్ల గ్రామానికి చెందిన రైతు పుట్టిపోశెట్టి తన మొక్కజొన్న చేనులో అడవి పందులు చొరబడి తీవ్ర పంట నష్టం చేసిన విధానాన్ని అటవీ శాఖ అధికారులు మరియు వ్యవసాయ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసి తన బాధను వ్యక్తపరిచారు. వెంటనే స్పందించిన సంబంధిత శాఖ అధికారులు శంషుద్దీన్ ఏఈఓ అశోక్ కుమార్ పంచాయతీ కార్యదర్శి చంద్రభూషణ్ రెడ్డి ఆధ్వర్యంలో బాధితుని వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి పంచనామా జరిపించి పై అధికారులకు నివేదిక సమర్పించి నష్టపరిహారం అందేలా సహకరిస్తామని బాధిత రైతుకు హామీ ఇచ్చారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## శ్రావణమాసం ముగింపు పురస్కరించుకొని బరిదిపూర్ ఆలయంలో శనేశ్వరుని దర్శించుకునీ ప్రత్యేక పూజలు చేసిన

**-తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మాత్యులు**

**-సి దామోదర రాజనర్సింహా**

జహీరాబాద్ ప్రతినిధి ఆగష్టు 23(తెలంగాణ పత్రిక)



జహీరాబాద్ నియోజకవర్గం ఝరాసంఘం మండలం లోని బర్దిపూర్ ఆశ్రమం లో శ్రావణమాసం ముగింపు శని అమావాస్యను పురస్కరించుకొని బరిదిపూర్ ఆలయంలో వెలసిన శనేశ్వరుని దర్శించుకునీ ప్రత్యేక పూజలు చేశారు జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేంద్ర పేరటైజ్ హెూటల్ దగ్గర మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు కార్యక్రమంలో జరాసంగం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హనుమంత్ రావు పాటిల్ జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి నరసింహారెడ్డి యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు పి నాగిరెడ్డి సొసైటీ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి ఝరాసంఘం టెంపుల్ చైర్మన్ చంద్రశేఖర్ బర్దిపూర్ గ్రామ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి మొగుడంపల్లి మాజీ ఎంపీపీ ప్రియాంక గుండారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు బి గోపాల్ కిరణ్ గౌడ్ హుగెల్లి గ్రామ అధ్యక్షులు నరసింహారెడ్డి రాయిపల్లి గ్రామ అధ్యక్షులు సంజీవరెడ్డి మాజీ సర్పంచ్ కిషన్ రాథోడ్ యువజన కాంగ్రెస్ నాయకులు ఉదయ్ శంకర్ పటేల్ నల్ల ప్రతాపరెడ్డి మల్లికార్జున్ సునీల్ పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం తీరని లోటు

**-సిపిఐ నాయకుల ఘన నివాళులు.**



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్ ఆగస్టు 23:

సురవరం సుధాకర్ రెడ్డి పదేళ్ల పాటు కమ్యూనిస్ట్ ఉద్యమానికి, పేదల సంక్షేమానికి ఎన్నడూ తగ్గని అంకిత భావంతో సేవ చేశారని ఉమా మహేష్ అన్నారు. అనంతరం సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి జగద్గిరిగుట్ట కార్యాలయం వద్ద, షాపూర్ నగర్ కార్యాలయంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు ఎండీ యూసుఫ్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్, రాష్ట్ర సమితి సభ్యులు ఏసురత్నం లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి మాజీ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి అనారోగ్యంతో మరణించడం పార్టీకి తీరని లోటని, ఒక గొప్ప మేధావిని పోరాట స్ఫూర్తిని ఇచ్చిన గొప్ప నాయకుడిని నేడు దేశం కోల్పోయిందని అన్నారు. విద్యార్థి ఉద్యమం నుంచి మొదలుకొని, వామపక్ష ఉద్యమాలకు స్థూల నాయకత్వాన్ని అందించారన్నారు. ఆయన ప్రామాణిక జీవితం, ప్రజాస్వామ్య-పారిచర్యా విశ్వాసం అందరికీ చిరస్థాయిగా మారిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ హరినాథ్ రావు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు ప్రవీణ్, మాజీ సాయం కార్యదర్శి దుర్గయ్య, సిపిఐ నాయకులు నరసింహారెడ్డి, శాఖ కార్యదర్శులు ఎం సహదేవరెడ్డి, శ్రీనివాస్ చారి, కే వెంకటేష్, సీనియర్ జర్నలిస్ట్ దప్పు రామస్వామి, ప్రజానాట్యమండలి కార్యదర్శి బాబు,ఇమామ్, కృష్ణ, నరసింహ, జానకిరామ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జన్నారంలో ఎన్ఎస్యుఐ, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఓటు చోరీపై అవగాహన సదస్సు



జన్నారం మండల ప్రతినిధి ఆగస్టు 23 (తెలంగాణ పత్రిక )

జన్నారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎన్ఎస్యుఐ, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం ఓటు చోరీపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్యుఐ రాష్ట్ర నాయకులు సోహైల్ షా మాట్లాడుతూ రాహుల్ గాంధీ గత కొన్ని రోజులుగా ఓట్లు చోరీ జరుగుతున్నాయని, అనేక సందర్భాల్లో నిరసన చేసినప్పటికీ ఎన్నికల సంఘం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు.దీంతో రాహుల్ గాంధీ అడుగుజాడల్లో నడుస్తూ వారి స్ఫూర్తి తో జన్నారం పట్టణం లోని బీజేపీ మరియు కేంద్ర ఎన్నికల సంఘం కుమ్మక్కు అయ్యి ఓట్లు చోరీ చేస్తున్న విషయాన్ని ప్రజలకు వివరించారు.ఈ విషయాన్ని పరిశీలించి తొందరగా నిర్ణయం తీసుకోవాలని పోస్ట్ కార్డ్ ద్వారా రాష్ట్రపతికి సంతకాల తో కూడిన వినతి పంపించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుభాష్ రెడ్డి, మోహన్ రెడ్డి,ఫసివుల్లా,ముత్యం రాజన్న, రియాజ్,మున్ను, లావణ్య, నాగేష్,తిరుపతి, యూత్ కాంగ్రెస్ నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అజ్మత్ ఖాన్, మండల అధ్యక్షులు దాసరి గణేష్,మంద రాజేష్, జహీరోద్దీన్, వినీత్ పటేల్,ఎన్ఎస్యుఐ మండల అధ్యక్షులు సాయి నాయక్, ఎన్ఎస్యుఐ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో పడకేసిన పారిశుధ్యం

**-మున్సిపాలిటీ కమిషనర్ కాటం భాస్కర్ కి, బిజెపి పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వినతి.**

నర్సంపేట ఆగస్టు 23 తెలంగాణ పత్రిక



నర్సంపేట పట్టణంలో అస్తవ్యస్తంగా మారినటువంటి డ్రైనేజీ వ్యవస్థ పారిశుద్ధ్య పనులు వెంటనే పూర్తి చేయాలి - బీజేపీ పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, శనివారం రోజు భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ ఆధ్వర్యంలో నర్సంపేట మున్సిపాలిటీ కమిషనర్ కాటం భాస్కర్ కి నర్సంపేట పట్టణంలోని పలు వార్డలో ఉన్న సమస్యల గురించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది, నర్సంపేట పట్టణంలో పలు వార్డులలో మిషన్ భగీరథ ద్వారా చేసినటువంటి సగం సగం పనులు ద్వారా డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా మారింది, అభివృద్ధి పేరుతో డ్రైనేజీ వ్యవస్థ మంచిగా ఉన్న దగ్గరనే దానిని కూలగొట్టి కొత్త డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం చేయడం జరిగింది కానీ కొన్ని ముఖ్యమైన కూడలి లో చిన్నపాటి వర్షానికే డ్రైనేజీ లోని నీళ్లు చెత్తాచెదారం మొత్తం కూడా రోడ్డు పైకి రావడం జరుగుతుంది,దీని ద్వారా అక్కడ ఉండే ప్రజలకు బాటసారులకు చాలా ఇబ్బంది కరంగా మారుతున్నాయి, అలాంటి ప్రాంతాలలో వెంటనే డ్రైనేజీ వ్యవస్థ నిర్మించాలని, ఈ వర్షాకాల సమయంలో సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉన్నందున పట్టణంలోని చాలా ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులు మొత్తం అస్తవ్యస్తంగా మారడం జరిగింది, అందుకుగాను కమిషనర్ ప్రత్యేక దృష్టి పెట్టి ఈ పారిశుద్ధ్య పనులు సక్రమంగా చేయించి, మురికి కాలువలను శుభ్రంగా ఉంచి బ్లీచింగ్ చేయడం వలన చాలామంది ప్రజలు సీజనల్ వ్యాధులనుండి కాపాడవచ్చని విజ్ఞప్తి చేశారు,

**సమస్యలు ఉన్న ప్రాంత వివరాలు**

చింతల నరేందర్ ఇంటిదగ్గర( పాత 21వార్డు) గాంధీ విగ్రహానికి పక్కన (పాత 21వార్డు) సర్వాపురం సతీష్ కిరాణం పక్కన ( పాత4వార్డు) అంబేద్కర్ సెంటర్ నుండి అరవింద థియేటర్ వరకు ( పాత 14వార్డు) వైయస్ బ్యాంక్ పక్కన గల్లీ ( పాత 15వార్డు) అమరావతి గల్లీ మూల మీద (పాత 22వార్డు) యూనియన్ బ్యాంకు ( పాత ఆంధ్ర బ్యాంకు ) (19వార్డు) పోలీస్ స్టేషన్ పక్కన గల్లీ ( పాత 21వార్డు) కోలా మహేందర్ ఇంటి పక్కన ట్రాన్స్ఫార్మర్ దగ్గర ( పాత 23వార్డు) పాకాల రోడ్డు లీల హాస్పిటల్ నుండి సమ్మరావు బిల్డింగ్ వరకు ఉన్న డ్రైనేజీ చిన్నపాటి వర్షానికి చెరువుల తలపిస్తుంది (పాత 15 వార్డు) 13వ వార్డులోని గోల్డ్ స్మిత్ గల్లి నుండి బూస సంపత్ ఇంటి వరకు డ్రైనేజీ మొత్తం రోడ్డుపై పారుతుంది( పాత13వార్డ) మీరు నర్సంపేట పట్టణంలో దోమల బెడదా తగ్గడానికి స్ప్రే పిచికారి చేయించి మురికి కాలువలను రెండు రోజులకు ఒకసారి శుభ్రంగా ఉండే విధంగా చూసి రానున్న గణపతి నవరాత్రి ఉత్సవాలను దృష్టిలో పెట్టుకుని ప్రతి వాడలో బీచింగ్ పౌడర్ చల్లించి నర్సంపేట పట్టణ ప్రజల యొక్క ఆరోగ్యాలను సీజనల్ వ్యాధుల నుండి గట్టెక్కించవలసిందిగా భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణ శాఖ తరపున మున్సిపల్ కమిషనర్ ని కోరడం జరిగింది .ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్ బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల్ల రామచందర్, సీనియర్ నాయకులు మల్యాల సాంబమూర్తి నర్సంపేట పట్టణ బీజేపీ ప్రధాన కార్యదర్శి కందికొండ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కందగట్ల నాగరాజు, ఠాకూర్ విజయ్ సింగ్, కాసుల నాగేంద్రబాబు, యువ మోర్చా జిల్లా కార్యదర్శి చిలువేరు అన్వేష్, యువ మోర్చా పట్టణ అధ్యక్షులు తప్పెట్ల సతీష్,చేను నరేష్, ముత్యాల శ్రీనివాస్ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# ఇందిరమ్మ ఇల్లు అందని ద్రాక్షేనా..?

మణుగూరు ఆగష్టు 23, తెలంగాణ పత్రిక..

ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరుపేదలకు అందని ద్రాక్షగా మారిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. పేదలకు ఇందిర మ్మ ఇండ్లు ఇస్తున్నామనే ప్రచారం ప్రచారంగానే మిగిలిపో తోందని పలువురు ఆరోపించారు. ముఖ్యమంత్రి తోపాటు అధికార ప్రజాప్రతినిధులు పలు సందర్భాల్లో ఇందిరమ్మ ఇండ్ల విషయం ప్రస్తావిస్తున్నారు. దీనితో నిజమైన లబ్ధిదారులు కొండకు ఎదురు చూసినట్లు చూస్తున్నారు. అయినా వాళ్ళ ఆశలు నెరవేరడం లేదు. గజం భూమి లేనోళ్ళు ఇం దిరమ్మ ఇండ్లు ఎక్కడ కట్టు కుంటారనే ప్రశ్నలు తలెత్తుతు న్నాయి. ఈ లెక్కన ఎన్ని వేల ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం కాకుండా ఆగిపోతాయని పరిశీలకులు భావిస్తున్నారు. పలుచోట్ల లబ్దిదారులకు ఖాళీ స్థలం ఉంటేనే ఇందిరమ్మ ఇం డ్లు నిర్మిస్తున్నారు. మరి ఖాళీ స్థలం లేనోళ్ల పరిస్థితి ఏంటని పలువురు ప్రశ్నిస్తు న్నారు. అది కూడా వంద గజాల స్థలం ఉండాలని, అంతకు ఏమాత్రం తక్కువగా ఉన్నా ఇందిరమ్మ ఇళ్ళు



మంజూరు కావనే ప్రచారం జోరుగా సాగు తోందని, ప్రజల్లో అనుమానం వెంటాడుతునట్లు సమాచారం.

**లబ్ధిదారులకు రూ.6 లక్షలు**

ఇదిలా ఉంటే ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు రూ.5 లక్షల కు ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్నారు. అయితే మూడవ జాబితాలో పేర్లున్న లబ్దిదారులకు రూ.6 లక్షలకు ఇల్లు నిర్మిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. దీనితో లబ్దిదారుల్లో కొంద రికి ఆశలు పెరిగాయి. ఇదిలావుంటే అట్టి లబ్దిదారులు నిర్మాణదారులకు ముందుగా రూ. 2లక్షలు చేతికిస్తే మూడవ జాబితా లబ్ది దారులకు అనుకున్నట్లుగా ఇల్లు నిర్మాస్తారనే ప్రచారం కూడా విస్తృతంగా సాగుతోంది. ప్ర ధానంగా గ్రామీణ ప్రాంతాల్లో ఈ ప్రచారం దావానంలావ్యాపించినట్లు చెప్పుకొంటున్నారు. మన అవసరాలకు అనుగుణంగా ఇంది రమ్మ ఇల్లు నిర్మిస్తారని గ్రామస్తులు చెప్పు కుంటున్నట్లు తెలిసింది. కొందరు రూ.2 లక్షలు చొప్పున ఇండ్ల నిర్మాణ నిర్వాహకులకు ఇచ్చినట్లు తెలిసింది.

**భూమిలేనోళ్ల పరిస్థితి...?**

అంతా బాగానే ఉంది. అయితే భూమి లేనోళ్ల పరిస్థితి ఏంటనే ప్రశ్నలు సర్వత్రా తలెత్తుతున్నాయి. ఇండ్లు లేని నిరు పేదలు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లకు అర్హులని, ఇందులో ఏ ఒక్కరికీ ఇళ్లున్నా వెంటనే వారిని అనర్హులుగా ప్రకటి స్తామని పదే పదే చెప్పిన మంత్రి ఎటువంటి అస్తిపాస్థులు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు దక్కవా...? అనే అభిప్రా యాన్ని కొందరు పేదలు వ్యక్తం చేశారు. అంతేకాదు భూమి లేక అద్దెకుంటున్న పేదలకు ఒకవేళ ఇందిరమ్మ ఇల్లు మంజూరైతే లబ్దిదారుల పరిస్థితి ఏంటన్నది తెలియ కుండా ఉంది. మొత్తంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు ప్రశ్నార్థకంగా మారింది.

# వీణవంక లో చదువుల బడి ఓడిలో ఖాళీ మద్యం బాటిళ్లు

**-మందుబాబులకు అడ్డగా మారిన ఓల్డ్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల..**

**-గేటుకు తాళం వేయకపోవడం వల్లే ఇష్టారాజ్యంగా విందు వినోదాలు..**

వీణవంక ప్రతినిధి, ఆగస్టు 23( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల కేంద్రంలో ఓల్డ్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల మందుబాబులకు అడ్డాగా, పార్టీలకు,జల్సాలకు, దావతులకు అడ్డాగా మారిపోయింది. పాత జడ్.పి.హెచ్.ఎస్ ఆవరణలో ప్రస్తుతం గ్రంథాలయం, పి హెచ్ సి సబ్ సెంటర్, 3 అంగన్వాడీ కేంద్రాలు నిర్వహణ , నర్సరీ చెట్ల పెంపకం జరుగుతుంది. సాయంత్రం అయ్యిందంటే ప్రతిరోజు జల్సాలకు అడ్డాగా మారి, తాగుబోతులు పడ్డాక మారి, సెల్ఫోన్లో మాట్లాడుతూ.. సిగరెట్లు




తాగుతూ..పాఠశాల ఆవరణ బీరు బాటిల్, వాటర్ బాటిళ్లు, ఇస్తారాకులతో దర్శనమిస్తుంది. గతంలో పత్రిక కథలకు స్పందించి, కొన్ని రోజులు గేటుకు తాళం వేసిన అధికారులు, మళ్లీ తెరిచి ఉండడంతోనే మందు బాబులకు అడ్డగా మారిందని,108 సిబ్బంది నిర్లక్ష్యంతోనే గేటు ఓపెన్ చేసి ఉంచడం, మందు బాబులకు అడ్డాగా మారిందని, సరస్వతి మాత



కొలువై ఉన్నచోట ఖాళీ బీరు సీసాలతో వైన్ షాపును తలపిస్తుందని, అధికారులు స్పందించి వెంటనే జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ కు తాళం వేయించాలని, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారకముందే, చదువుల బడిని సంరక్షించాలని సామాజిక వేత్తలు , పూర్వ విద్యార్థులు, గ్రామ పుర ప్రముఖులు కోరుతున్నారు.

# ఉపాధ్యాయుడైన తన మిత్రుని కోరిక నెరవేర్చిన మరో మిత్రుడు

**- ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులు వితరణ**

నిర్మల్ జిల్లా లోకేశ్వరం ఆగస్టు 24 తెలంగాణ పత్రిక):

స్నేహితులలో ఎవరిదైనా పుట్టినరోజు వస్తుందంటే పార్టీ ఎక్కడ చేద్దాం,ఎప్పుడు చేద్దాం, ఎలా చేద్దాం అనే కోణంలో ఆలోచించే మిత్రులు ఉన్న ఈ రోజుల్లో.. ఈరోజు తన మిత్రుని పుట్టినరోజు అని తెలియగానే తన మిత్రుడికి శుభాకాంక్షలు చెప్పడంతో పాటు ఆడంబరాలకు పోయి వృధా ఖర్చు చేయకుండా ఒక మంచి పని చేయాలంటూ చిన్న సలహా కూడా ఇచ్చారు ఉపాధ్యాయుడైన ఒక మిత్రుడు. తన మిత్రుని సలహాను స్వీకరించి వెంటనే తాను చెప్పిన పనిచేసి 'స్నేహమంటే ఇదేరా' అనిపించుకున్నారు ఇంకో



మిత్రుడు. అసలు విషయం ఏంటంటే... లోకేశ్వరం మండలంలోని పిప్రి గ్రామానికి చెందిన కుంట రాజేందర్, మోహాల గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు మురళీధర్ ఇద్దరూ మంచి మిత్రులు. ఐతే వారు సంభాషించుకునే సందర్భంలో శనివారం రాజేందర్ పుట్టినరోజు సందర్భంగా మండలంలోని వట్టోలి గ్రామంలో జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వర్తిస్తున్న మురళీధర్ తన మిత్రుడు రాజేందర్ కు పుట్టినరోజు సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ఏదైనా సహాయం చేయమని సలహా ఇవ్వడం జరిగింది. తన మిత్రుని కోరిక మేరకు కుంట రాజేందర్ వెంటనే పాఠశాల విద్యార్థులకు సుమారు 7000 రూపాయల విలువగల 30 స్కూల్ బ్యాగులను విద్యార్థులకు పంపిణీ కోసం అందజేయడం జరిగింది. ఇట్టి బ్యాగులను గ్రామస్తుల ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురికి ఆదర్శంగా నిలిచిన కుంట రాజేందర్ ను ప్రధానోపాధ్యాయులు ఎన్. మధుసుదన్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు అభినందిస్తూ ధన్యవాదాలు తెలిపారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# యూరియా కొరతపై బిఆర్ఎస్ నాయకుల ధర్నా

**-ఎరువుల విషయంలో రైతు బతుకును బజారున పడేసిన కాంగ్రెస్ సర్కార్**

**-జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి**

**చిగురుమామిడి,ఆగస్టు23 (తెలంగాణ పత్రిక):**



మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేక పనితీరుకు నిరసనగా చిగురుమామిడి బస్టాండ్ ఆవరణలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి మండల అధ్యక్షులు మామిడి అంజయ్యతో కలిసి మాట్లాడుతూ ఎరువుల విషయంలో రైతులను మోసం చేయడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు దొందూ దొందేనని రైతులకు ఎరువులు సరఫరా చేయడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సమస్యలను గాలికి వదిలేసింది అన్నారు. రైతులు కోడి కూయకముందే ఎరువుల దుకాణం ముందు క్యూ కడుతున్నారు ఒక్క బస్తా కోసం పడిగాపులు కాస్తున్నారు,ఒక చోట ఆధార్ కార్డులు,ఇంకో చోట పట్టాదార్ పాస్ బుక్కులు ఎండలేదు వానలేదు తెలంగాణ లో ఏ మూలకు పోయిన ఇవే దృశ్యాలు పదేళ్లలో ఎన్నడన్నా చూసినిమా ఇంతటి దైన్యం? అసమర్ధ రేవంత్ సర్కారు ముందు చూపు కరువై అన్నదాతను అరిగోసలు పెడుతుంది అని అన్నారు.అందరి కడుపు నింపే అన్నదాతను పాద రక్షల పాల్జేసిన కాంగ్రెస్ ప్రభుత్వ పాపం ఊరికే పోదు అన్నారు. అన్నదాతను అప్పుల పాలు చేసిన ప్రభుత్వాన్ని చూసాం కానీ "చెప్పుల" పాలు చేసిన చెత్త రికార్డ్ మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని అన్నారు.అలాగే వ్యవసాయ మంత్రి రవాణా శాఖ మంత్రులు రైతులను హేళన చేయడం శోచనీయం వెంటనే వారి మాటలు విరమించుకుని తెలంగాణ రైతంగానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.రైతులకు సకాలంలో సరిపడా ఎరువులు అందజేయకపోతే మరో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, మండలం అధ్యక్షులు మామిడి అంజయ్య,రైతు బంధు సమితి మాజీ మండల అధ్యక్షులు పెనుకుల తిరుపతి,మాజీ వైస్ ఎంపిపి బేతి రాజిరెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు పెసరి రాజేశం,ఆర్గనైజింగ్ కార్యదర్శి ముక్కెర సదానందం,మైనారిటీ సెల్ అధ్యక్షులు సర్వర్ పాషా, ప్రచార కార్యదర్శి బెజ్జంకి రాంబాబు,యువజన విభాగం అధ్యక్షులు తాటికొండ సందీప్ రెడ్డి,ఒంటెల కిషన్ రెడ్డి మాజీ మండల అధ్యక్షులు కృష్ణమాచారి,మాజీ సర్పంచ్లు బెజ్జంకి లక్ష్మణ్, ముప్పిడి నర్సింహా రెడ్డి,సన్నీళ్ల వెంకటేశం,మాజీ ఎంపిటిసి మిట్టపెల్లి మల్లేశం,మాజీ ఎంపీటీసీ మెడబోయిన తిరుపతి,సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి,గ్రామశాఖ అధ్యక్షులు శ్యామకూర సంపత్ రెడ్డి,గీట్ల తిరుపతి రెడ్డి,పిల్లి వేణు,కత్తుల రమేష్, బిల్లా వెంకట్ రెడ్డి,బోయిని రమేష్,సిరాజ్ పాషా,తోడేటి శ్రీనివాస్, బుర్ర తిరుపతి, నారాయణ,రైతు సంఘం అధ్యక్షులు కొమ్మెర భూపతి రెడ్డి, నాయకులు శరవంద రెడ్డి,మహంకాళి కొమురయ్య, గౌరీ శంకర్, మహేందర్ రెడ్డి, సారంగపాణి, సదానందం,సాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గౌరవ డాక్టరేట్ అవార్డును అందుకున్న చిరంజి. రామ్ రామ్ చెందర్

**- సంతోషం వ్యక్తం చేస్తున్న కుటుంబ సభ్యులు**

**తెలంగాణ పత్రిక సంగారెడ్డి**




మండల కేంద్రానికి చెందిన చిరంజి రామ్ చందర్ /తండ్రి పరమయ్య వీరిది ఒక నిరుపేద కుటుంబంలో జన్మించాడు ,ఆయన చిన్ననాటి నుండి అష్ట కష్టాలు పడి అర్ధకలితో అలమటించి ఒక ఉన్నత స్థాయికి ఎదగాల నే దృఢ నిశ్చయంతో రాత్రి పగలు తేడా లేకుండా అహర్నిశలు చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి నా వ్యక్తి చిరంజి .రామ్ చే0దర్ అతి చిన్న వయస్సులోనే చదువు పట్ల పట్టిన పట్టు విడవకుండా హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీలో చదువులో మొదటి స్థానంలో నెగ్గి అట్టి యూనివర్సిటీ నుండి గౌరవ డాక్టరేట్ అవార్డును తెలంగాణ రాష్ట్ర గవర్నర్ అయిన శ్రీ విష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా ఆగస్టు 23 .2025 నాడు వారి చేతుల మీదుగా అవార్డు ధ్రువపత్రాన్ని అందుకున్నారు ఈ అవార్డు రాజకీయాలు అంతేకాకుండా రాజకీయ నాయకుల దృక్పదాలు అనే అంశం మీద ఉస్మానియా యూనివర్సిటీ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ గారు అయిన డాక్టర్ చెల్ల మల్ల వెంకటేశ్వర్ల గారి ఆధ్వర్యంలో ఈ పరిశోధన చేయడం జరిగిందన్నారు ముఖ్యంగా ఇతని పరిశోధన రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనే కాకుండా ఏ రాష్ట్రంలో కూడా రాజకీయ నాయకుల యొక్క దృక్పదాలు వారు ప్రజలకు సమాజానికి చేస్తున్న అనేక రకాల సేవలను సుమారు ఐదు సంవత్సరాల కాలం పాటు కొనసాగించారు చివరకు 2024 సంవత్సరంలో పూర్తి చేశారు ముఖ్యంగా ఉమ్మడి మెదక్ జిల్లాలోనే అనేకమంది రాజకీయ నాయకుల యొక్క దృక్పదాల గురించి ఎంతగానో ఎన్ని అష్ట కష్టాలు ఎదురైనా వాటిని ఎదుర్కొని సమాజ సేవ కోసం కంటినిండా కొనుక్కు లేకుండా అహర్నిశలు దేశ ప్రజల కోసం ఏదో ఒక్కటి చేయాలని పట్టుబనిద్ర ఆహారాలు మానుకొని ఈ గొప్ప అవార్డును అందుకున్న ఏకైక వ్యక్తి అయిన చిరంజీ రామ్ చెం దర్ ఇతను అవార్డును అందుకున్న విషయం తెలుసుకున్న పుల్కల్ గ్రామస్తులు ఎంతగానో గర్వపడుతున్నారు, ఒక నిరుపేద కుటుంబంలో జన్మించిన వ్యక్తి ఇంత స్థాయికి ఎదగడం తమ ఊరికి పెద్ద గర్వకారణమని పలువురు అంటున్నారు, ఇకముందు కూడా యువకులు వీరిని ఆదర్శంగా తీసుకొని



ఉన్నత శిఖరాలకు చేరాలని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు, అవార్డు అందుకున్న వ్యక్తికి పుల్కల్ గ్రామస్తులు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నారు ,అంతేకాకుండా భారీ ఎత్తున బాలసంచాలు కాలుస్తూ పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకుంటున్నారు,ఈ కార్యక్రమంలో చిరంజీవి శేఖర్ రెడ్డి చిరంజీవి నరసింహారెడ్డి వారి స్నేహితులు తదితర గ్రామాల నుండి వచ్చిన అభిమానులు పాల్గొన్నారు,

# రైతులు అధైర్య పడవద్దు జిల్లాలో యూరియా కొరత లేదు

**-కృత్రిమ కొరతకు తెరలేపిన బిజెపి బి ఆర్ ఎస్ నాయకులు.**

**-అవగాహనరాయిత్యంతో మాట్లాడుతున్న మంత్రులు కిషన్ రెడ్డి బండి సంజయ్.**

**-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

**పెద్దపల్లి, ప్రతినిధి ఆగష్టు 23 ( తెలంగాణ పత్రిక)**

సుల్తానాబాద్ మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయంలో శనివారం రోజున ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్థానిక పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు మాట్లాడుతూ. వర్షాకాలం పంటలకు సరిపడా యూరియా ను జిల్లాలో పకడ్బందీగా సరఫరా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ సాగు జరుగుతున్న పంటను అంచనా వేసి సింగిల్ విండో ఫర్టిలైజర్ల ద్వారా రైతులకు యూరియాను అందిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్కడ ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ఎన్ డి ఏ లో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్రానికి యూరియాను అందించడంలో వైఫల్యం చెందారని ఎద్దేవా చేశారు. జిల్లా వ్యాప్తంగా రెండు లక్షల 76, వేల పై చిలుకు పంటలు సాగుబడి అవుతోందని 28 లక్షల ఒక వంద 95 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉందని అన్నారు. పెద్దపల్లి, రామగుండం, మంథని, ధర్మారం అన్ని మండలాలలో రెండు లక్షల 50 వేల ఎకరాలు సాగు జరుగుతుందని మరో 15 వేల ఎకరాలు రైతులు వరి నాట్లు వేస్తున్నారని పేర్కొన్నారు. ఎస్సారెస్పీ ద్వారా చెరువులు కుంటలు సమృద్ధిగా ఉండడంతో సాగు బడికి రైతులు ముందుకు వచ్చారని వ్యవసాయ అధికారులు అంచనా వేశారని పేర్కొన్నారు. నెలవారీగా యూరియాను అందిస్తున్నామని జిల్లా మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో 21 వేల 581 మెట్రిక్ టన్నుల యూరియా మార్కెట్లో ఉందని పేర్కొన్నారు. కొత్తగా వేసే సాగు బడికి 65 టన్నుల యూరియా అవసరము పడుతుందని తెలిపారు. రైతులు యూరియా కోసం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎవరికి ఇబ్బందులు లేకుండా చూస్తామని పేర్కొన్నారు. పెద్దపల్లి నుండి ఇతర ప్రాంతాలకు యూరియా తరలిపోకుండా నాలుగు చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేశామని తెలిపారు. ఇప్పటివరకు 65 నుండి 70 శాతం యూరియా ను రైతులు వినియోగించుకున్నారని తెలిపారు. రామగుండంలో ఉన్న ఎరువుల ఫ్యాక్టరీ 78 రోజులుగా మూతపడి ఉందని దానిని సరిచేసి తెరిపించే బాధ్యత కేంద్ర ప్రభుత్వానికి లేదా అని అన్నారు. తెలంగాణకు నష్టం జరుగుతోందని ఎంపీలు పార్లమెంటులో ప్రశ్నించిన స్పందించడం లేదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంపీ లు, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో కలిసి కేంద్ర మంత్రి జేపీ నడ్డా ను కలిసి యూరియా అందించాలని అడిగిన కేంద్రం స్పందించకపోవడం హాస్యాస్పదమన్నారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు ఏమి మాట్లాడుతున్నారో అర్థం అయ్యే పరిస్థితి లేదని పేర్కొన్నారు. తెలంగాణకు యూరియా కావాలని కాంగ్రెస్ పార్టీ ఎంపీ ల నిరసనకు ప్రియాంక గాంధీ మద్దతు పలికి తెలంగాణకు యూరియా ను అందించాలని కోరారని



పేర్కొన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడే మాటల్లో స్పష్టత లేదని యూరియా ఇచ్చిన వారికి మద్ద ఇస్తామని తెలపడం సిగ్గుచేటని యూరియా కృత్రిమ కొడతాను సృష్టించేది బి ఆర్ ఎస్ నాయకులు అని పేర్కొన్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కేటీఆర్ చెంప చెల్లుమనిపించే విధంగా సమాధానం ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, రాజేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు డి దామోదర్ రావు అబ్బయ్య గౌడ్,చిలుక సతీష్, సాయిరి మహేందర్ గాజుల రాజమల్లు ఉస్తేం గణేష్, అమీర్ శెట్టి రాజలింగం పన్నాల రాములు అమీరి శెట్టి తిరుపతి ముత్యాల రవీందర్ పళ్ళ సురేష్, కల్లెపెల్లి జానీ గాదాసు రవి బండ గోపాల్ దున్నపోతుల రాజయ్య,మమ్మద్ రఫీక్, చింతల రాజు మధు దొరికొండ ప్రభాకర్ బండారి రమేష్, అమీనోద్దీన్, ఆరేపల్లి కిరణ్ సముద్రాల విష్ణు మేడి శ్రీనివాస్ గౌడ్ లతోపాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## మెగా రక్త దాన శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే మట్టా దంపతులు



**సత్తుపల్లి, ఆగస్టు 23 (తెలంగాణ పత్రిక)**

సత్తుపల్లి జేవీఆర్ కాలేజీ ప్రాంగణంలో నిర్వాహకులు బ్రహ్మ కుమారి సమాజ సంఘసేవ ఆధ్వర్యంలో విశ్వ బంధుత్వ దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన మెగా రక్త దాన శిబిరాన్ని సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా శిభిరంలో పాల్గొని రక్తం దానం వలన ఆపద లో వున్నా వారి ప్రాణాలు కాపాడటం కోసం ఉపయోగ పడుతుంది అని అది ఎంతో మంచి ఆలోచన అని దీన్ని ఏర్పాటు చేసిన బృందంను, రక్త దానం చేసిన పలువురునీ అభినందించటం జరిగింది.ఈ కార్యక్రమం లో సత్తుపల్లి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లె దవాఖాన ను పరిశీలించిన డాక్టర్ మట్టా దయానంద్

**సత్తుపల్లి, ఆగస్టు 23 (తెలంగాణ పత్రిక)**



సత్తుపల్లి మండలం, గంగారం గ్రామంలో పల్లె దవాఖానను, ఆర్ డబ్ల్యూఎస్ పరిసర ప్రాంతాలను శనివారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పరిశీలించారు. అనంతరం యువ నాయకులు గంగారం గ్రామాభివృద్ధి ప్రదాత దాసరి మధుమోహన్ రెడ్డి తో పలు అభివృద్ధి పనుల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో గంగారం గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పనుల జాతర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**వేంసూరు, ఆగస్టు 23 (తెలంగాణ పత్రిక)**

వేంసూరు మండలం లింగపాలెం, చౌడవరం గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర పనుల జాతర కార్యక్రమాలను శనివారం సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లింగపాలెం గ్రామంలో సబ్ స్టేషన్ లో 33/11 కెవి అదనపు ట్రాన్స్ఫార్మరు, చౌడారం గ్రామం లో నూతన గ్రామ పంచాయతీ భవనం ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్, కల్లూరు, పెనుబల్లి ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, వైస్ చైర్మన్ వెంకటప్ప రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్సీ శ్రీనివాసచారి, విద్యుత్ శాఖ డి ఈ. ప్రసాద్ బాబు, విద్యుత్ శాఖ అధికారులు, ప్రభుత్వ అన్ని శాఖ అధికారులు, ఖమ్మం జిల్లా డీసీసీ నాయకులు సోమిరెడ్డి, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, నత్తుపల్లి పట్టణ మున్సిపల్ వైస్ మాజీ చైర్మన్ తోట సుజాల రాణి, గడిపర్తి శ్రీను, గొర్ల సంజీవ రెడ్డి, వెల్ది జగన్మోహన్ రావు, ఎర్రా సత్యం, ఫైజుద్దీన్, ఫకృద్దీన్, మాజీ ఎంపీటీసీ రాఘవ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అట్లూరి సత్యనారాయణ రెడ్డి, కుక్కపల్లి శ్రీను, కోటి స్వామి, మాజీ ఎంపీటీసీ కుటుంబ రావు, పుల్లారావు, నాయుడు బాపూజీ, వేంసూరు మండలం, అన్ని గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ సూపరింటెండెంట్,హనుమంతరావుకు వినతి పత్రం అందజేసిన

**-తెలంగాణ ఎమ్మార్పీఎస్,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుండా రమేష్ మాదిగ**

**కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 23 (తెలంగాణ పత్రిక )**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ ఎస్సీ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ సూపర్డెంట్ హనుమంతరావుకు ఎస్సీ సంక్షేమ హాస్టల్లో పరిస్థితులు హాస్టల్ వసతి గృహాల్లో శుభ్రం లేకుండా ఉండడం హాస్టల్లో నైట్ వాచ్మెన్లు లేరు. విద్యార్థిని విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని. విద్యార్థుల ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు పాటించాలని. విద్యార్థులకు యూనిఫార్మ్స్ కాస్మోటిక్ వసతులు కల్పించాలి జిల్లాలో ఉన్న అన్ని సంక్షేమ హాస్టల్ లో అన్ని వసతులు మెరుగుపరచాలని వినతి పత్రం అందజేయడం జరిగింది. స్పందించిన సూపరింటెండెంట్ హనుమంతరావు ప్రతి సంక్షేమ హాస్టల్ లో అన్ని వసతులు మెరుగు పరుస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టి యం వై ఎస్,రాష్ట్ర ఉపాధ్యక్షులు మాతంగి సంతోష్ మాదిగ. తెలంగాణ ఎమ్మార్పీఎస్, భద్రాద్రి జిల్లా కార్యదర్శి రోడ్డ సతీష్ మాదిగ. తెలంగాణ ఎమ్మార్పీఎస్, నాయకులు కల్లూరి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



## ఆపత్కాలంలో ఆపన్న హస్తం ముఖ్యమంత్రి సహాయ నిధి

**-జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ శుక్లవర్ధన్ రెడ్డి**



జహీరాబాద్ ప్రతినిధి ఆగష్టు 23(తెలంగాణ పత్రిక)

జహీరాబాద్ పట్టణం లోని ఎం పి కార్యాలయం ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్(సీఎంఆర్ఎఫ్) చెక్కును జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ శుక్లవర్ధన్ రెడ్డి అందజేశారు ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరమని అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తూ ఆదుకుంటుందన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం పేదల వైద్యానికి పెద్దపీట వేస్తూ రాజీవ్ ఆరోగ్యశ్రీని బలోపేతం చేసి ఈ పథకం ద్వారా మరిన్ని వ్యాధులకు ఉచిత చికిత్సను అందుబాటులోకి తీసుకువచ్చిందని వివరించారు ఈ సహాయ నిధి చెక్కుల మంజూరు కై కృషి చేసిన జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ శెట్కార్ కి ధన్యవాదములు తెలియజేశారు

## సాంస్కృతిక సారథి(జగిత్యాల) కళాబృందంచే పారిశుద్ధ్య నిర్వహణ మరియు మత్తు పదార్థాల (డ్రగ్స్)వలన కలిగే అనర్థాల గురించి అవగాహన కార్యక్రమం

గొల్లపల్లి ఆగస్టు 23తెలంగాణ పత్రిక



గొల్లపల్లి మండలం, లక్ష్మీపూర్, భీమరాజు పల్లి, రంగదాముని పల్లి గ్రామాల్లో తెలంగాణ సాంస్కృతికసారథి(జగిత్యాల) కళాబృందంచే తమ అట పాటల ద్వారా అవగాహన కలిపించారు. ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని సీజనల్ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్త పడాలని చూచించారు. గ్రామలల్లో యువత గంజాయి మరియు డ్రగ్స్ కు బానిసై తమ విలువైన భావిషత్తును నాశనం చేసుకుంటున్నారని. యువత మత్తుకు బానిస కాకుండా సమాజంలో గౌరవంగా బతకాలని. నలుగురికి ఆదర్శంగా నిలవాలని కోరారు ఇట్టి కార్యక్రమంలో. గ్రామపంచాయతీ కార్యదర్శులు, తెలంగాణ సాంస్కృతికసారథి కళాకారులు, మల్లిక్ తేజ , పరశురాం ,పరిగిరి రాజేందర్, మైపాల్ అశోక్, ప్రవీణ్ నాయకులు ఆశా అంగన్వాడీ టీచర్లు, మహిళా సంఘాలు, గ్రామస్తులు, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మృతి చెందిన ఆగబోయిన లక్ష్మి కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి

ములుగు జిల్లా తెలంగాణ పత్రికఆగస్టు 23,(జిల్లా బ్యూరో)



ములుగుమండలంలోని,పంచోత్కులపల్లి గ్రామానికి చెందిన ఆగబోయిన బాలయ్య తల్లి అనారోగ్యంతో మృతి చెందారు ఈరోజు వారి స్వగృహానికి,వెళ్లివారికుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి,అదేవిధంగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యంగా ఉండాలని ఆమెకోరారు.ఈకార్యక్రమంలో ములుగు మండల అధ్యక్షుడు సాని కొమ్ము రమేష్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి, జిల్లా నాయకులు వేములపల్లి బిక్షపతి, మండల ఉపాధ్యక్షుడు కవ్వంపల్లి బాబు, మాజీ సర్పంచ్ మాలోత్ రవీందర్, మాజీ ఎంపీటీసీ మసిపెద్ది పుష్ప,సత్యనారాయణ రావు, గండి కుమార్, దొడ్డ వెంకట్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు బిక్కినేని శ్రీనివాసరావు, మాసిపెద్ది రాజేశ్వరరావు, కళ్లెం శీను, బొద్దుల సారయ్య, ఆగబోయిన సాంబయ్య, బక్క రెడ్డి, దబ్బకట్ల రాజు, తంగళ్ళపల్లి కోమురయ్య, మేకల సూరయ్య, దూడబోయిన శ్రీనివాస్, ఇరుప విజయ, తదితరులు పాల్గొన్నారు,

## బుద్ధిని మార్గాన్ని ప్రతి ఒక్కరు ఆచరించాలి

వాంకిడి, ఆగష్టు 23 (తెలంగాణ పత్రిక):-



బుద్ధుడు చూపించిన పంచశీల మార్గాన్ని ఆచరించిన ప్రతి ఒక్కరిని ఉన్నత స్థానానికి చేరేలా చేస్తుందని నిజామాబాద్ కు చెందిన బౌద్ధ గురూ బంతే బుద్ధ శరన్ అన్నారు. శనివారం వాంకిడి మండల కేంద్రంలోని భీమ్ నగర్ లో నిర్వహించిన సామాజిక కార్యక్రమంలో పాల్గొని ఆయన బుద్ధిని శీలమార్గాలను ప్రబోధించారు. నేటి ఆధునిక ప్రపంచంలో మనిషి అనేక ఒత్తిడిలకు గురవుతున్న సందర్భంగా శీలమార్గాలను పాటించడం వల్ల ఒత్తిడి దూరమై ప్రశాంత జీవనం కలుగుతుందని ఆయన అన్నారు. పంచశీలలు ఆచరించడం వలన కరుణ, దయ, వాత్సల్యం పెంపొందిస్తుందని ఆయన తెలిపారు. భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ (అశోక్ బోధి), బౌద్ధ చార్యులు శాఖ మహా కషప్ ,చైతన్య బోధి,రమబాయి మహిళా మండలి అధ్యక్షురాలు గంగు బాయి ఖొబ్రగడె, అంబేద్కర్ సంఘం నాయకులు అరుణ్ కుమార్,మహిళా మండలి జిల్లా కార్యదర్శి వాణి, సభ్యులు జ్యోతి తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చిన విదంగా వృద్ధాప్య వికలాంగుల పెన్షన్ లను వెంటనే పెంచాలి

**-ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం**

జహీరాబాద్ ప్రతినిధి ఆగష్టు 23(తెలంగాణ పత్రిక )



ప్రతి వికలాంగ పెన్షన్ దారుడుకి రూ.60,000 లు ప్రతి వృద్దాప్య,వితంతు, ఒంటరి మహిళ,పెన్షన్ దారుడికి ప్రభుత్వం రూ.40,000 బకాయి పడింది కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి నమ్మించి ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు నడుస్తున్న ఇప్పటి వరకు ఏ ఒక్క హామీ అమలు చేసింది లేదు, వృద్దాప్య పెన్షన్లు,వితంతు పెన్షన్లు,ఒంటరి మహిళలకు ఇచ్చే పెన్షన్లు రు.4000 కు పెంచుతామని అన్నారు ఇప్పటి వరకు అమలు చేసింది లేదు,వికలాంగుల పెన్షన్ రు. 6000 పెంచుతామని అన్నారు ఆ వికలాంగులకు కూడా అన్న మాట ప్రకారం ఇప్పటి వరకు పెంచింది లేదు ఇచ్చింది లేదు ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ వృద్ధుల వికలాంగుల ఉసురు తప్పక తగులుతుంది వృద్ధుల,వికలాంగుల ఉసురు ఉరికెపోదు,గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంత ఇచ్చిందో అంతే పెన్షన్ ఇస్తున్నారే తప్ప వీరు కొత్తగా ఇస్తున్నది ఏమి లేదు,రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తెలంగాణా ప్రజలకు ఇంత దారుణంగా మోసం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ పని తనానికి నిదర్శనం,ప్రజలను ఎన్నికల్లో మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన వెంటనే హామీలను తుంగలో తొక్కడం దుర్మార్గపు చర్య,అది కాంగ్రెస్ పార్టీ నైజాం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న ప్రజలపై ప్రేమ ఉన్న ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి 20 నెలలుగా ప్రతి ఒక వికలాంగునికి రావాల్సిన బకాయి పెన్షన్ రూ. 60,000 లు,మరియు ప్రతి ఒక వృద్దాప్య,వితంతు,ఒంటరి మహిళలకు రూ.40,000 లు బకాయి డబ్బులను వెంటనే ఇవ్వాలని డిమాండ్, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అన్నిటిని అమలు చేసి స్థానిక ఎన్నికల్లో ఓట్లు అడగాలి ప్రజలందరు గమనించాలి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను ఏ ఒక్కటి అమలు చేయకపోయినా వచ్చే స్థానిక ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పాలని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు జి.నర్సింలు శికారి గోపాల్ లు పాల్గొన్నారు.

## సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులుగా సరెడ్డి పుల్లారెడ్డి, మున్న లక్ష్మి కుమారి

మణుగూరు ఆగష్టు 23, తెలంగాణ పత్రిక.





తెలంగాణ రాష్ట్ర సిపిఐ 4వ మహాసభలు మేడ్చల్ జిల్లాలో ఈనెల 19 నుండి 22 వరకు జరిగాయి. ఈ మహాసభలో సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు గా పినపాక నియోజకవర్గం మణుగూరు నుండి సిపిఐ పినపాక నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి, మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి ల కు రాష్ట్ర కమిటీ లో చోటు కల్పించడం పట్ల మణుగూరు సిపిఐ మండల పట్టణ కమిటీలు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర కమిటీ లో అవకాశం కల్పించడం పట్ల ఈ ప్రాంతంలో ప్రజా సమస్యల మీద, పేద ప్రజల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తామని వారు తెలిపారు. రాష్ట్ర కమిటీ కార్యదర్శి కూనం నేని సాంబశివరావు , జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా ల కి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర కమిటీ లో మణుగూరు నుండి ఇద్దరికి అవకాశం కల్పించడం పట్ల సిపిఐ మణుగూరు మండల ,పట్టణ కార్యదర్శి లు జక్కుల రాజబాబు, దుర్గాల సుధాకర్ మరియు జిల్లా సమితి సభ్యులు, మండల పట్టణ కార్యవర్గ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## యువత స్వయంకృషితో నిరుద్యోగులకు జీవనోపాధి కల్పించాలి

**టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కారింగుల అంజన్ గౌడ్**

కోదాడ: ఆగస్టు 23 (తెలంగాణ పత్రిక).



యువతీ యువకులు స్వయంకృషితో తమ కాళ్ళపై తాము నిలబడి నిరుద్యోగులకు జీవనోపాధి కల్పించాలని టిపిసిసి డెలిగేట్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కారింగుల అంజన్ గౌడ్ లు అన్నారు. కోదాడ పట్టణానికి చెందిన సిహెచ్ ఉపేందర్ స్థానిక అనంతగిరి రోడ్ నందు వివి రెడ్డి కాలేజీ ఎదురుగా ఏర్పాటు చేసినటువంటి మన కోదాడ సెలబ్రేషన్ నూతన థియేటర్ ను ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ యువత వారి కాళ్లపై వాళ్లు నిలబడి స్వయంకృషితో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని వారు అభివృద్ధితో పాటు నిరుద్యోగ యువతీ యువకులకు జీవన ఉపాధి కల్పించాలని తెలిపారు. అనంతరం థియేటర్లో ప్రదర్శించిన కార్యక్రమాన్ని తిలకించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు,కాంగ్రెస్ యువజన నాయకులు దేగ శ్రీధర్ , చల్లా కొండల్ రెడ్డి,ఎస్ కె ముస్తఫా , ధావన్,విశ్రాంత ఉపాధ్యాయులు మాతంగి ప్రభాకర్ రావు, పిడమర్తి వెంకటేశ్వర్లు, బంకా స్రవంతి, సిహెచ్ జానకి, తిరపయ్య, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## నో బ్యాగ్ డే -బ్యాగులెస్ డే సందర్భంగా జాయ్ ఫుల్ లెర్నింగ్ కార్యక్రమాలు నిర్వహించిన తిరుమలాయపాలెం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు

(తెలంగాణ పత్రిక ఆగస్టు 23 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)





నో బ్యాగ్ డే సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిరుమలాయపాలెంలో కల్చరల్, లిటరరీ, మోడల్ మేకింగ్, క్లే మోడలింగ్, ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్, స్పెల్ బి క్విజ్ తదితర పోటీలు నిర్వహించబడినాయి. ఈ సందర్భంగా ప్రత్యేకంగా పురాతన వివిధ దేశాల నాణేల ప్రదర్శన కూడా జరిగింది. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు ప్రత్యేక అతిథిగా హాజరై కార్యక్రమాలను తిలకించి, విద్యార్థిని విద్యార్థులను ఉపాధ్యాయులు ఉపాధ్యాయులను అభినందించారు. ప్రధానోపాధ్యాయులు విజయ కుమారి , అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమాలలో విద్యార్థులందరూ కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు నరేందర్, పెసర ప్రభాకర్ రెడ్డి, కట్ట శ్రీనివాసరావు, శేషఫణి, జేబీసీ ప్రసాద్, శోభన, విజయలక్ష్మి, శ్యామ్ కుమార్, హనుమంతు, హమీద్, జాన్బి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ మున్సిపాలిటీలో ప్రజా సమస్యలు పరిష్కరించాలి

**-మున్సిపాలిటీ పారిశుద్ధ్యం, వీధి దీపాలు, డ్రైనేజీ పలు పనులపై బిజెపి నాయకులు నిరసన వ్యక్తం.**

**-కోదాడ పట్టణ బిజెపి అధ్యక్షులు గోదేసి లక్ష్మణ్**

కోదాడ : ఆగస్టు 23 (తెలంగాణ పత్రిక )




కోదాడ పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని పారిశుధ్య, వీధి దీపాలు, డ్రైనేజీ పలు పనుల పై భారతీయ జనతా పార్టీ కోదాడ పట్టణ అధ్యక్షులు గోదేసి లక్ష్మణ్ ఆధ్వర్యంలో రంగా థియేటర్ సెంటర్ నుండి మున్సిపాలిటీ కార్యాలయం వరకు ర్యాలీగా నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉడతా విశ్వనాథం, కోశాధికారి యాదా కిరణ్, బిజెపి సీనియర్ నాయకులు అక్కిరాజు యశ్వంత్, బొలిశెట్టి కృష్ణయ్య, నూనె సులోచన, సాతులూరు హనుమంతరావు, మోర్చా కన్వీనర్ కనగాల నారాయణ రావు ,జల్లా జనార్దన్ రావు, కట్టగోజు నాగేంద్ర చారి, వంగాల పిచ్చయ్య, బుర్ర నవీన్, నల్ల నాగేశ్వరరావు, గజ్జి రామ్మూర్తి, కోడుమూరు ఈశ్వరరావు, పిడతల శంకర్ రావు, తాడువాయి శ్రీనివాస్ రెడ్డి, తదితర కార్యకర్తలు బిజెపి నాయకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో అందిన పథకాలు

**-కౌన్సిలర్ దేవజు తిరుమల సదానందం**

నర్సంపేట ఆగస్టు 23 తెలంగాణ పత్రిక



నర్సంపేట మున్సిపాలిటీ లోని ఒకటో వార్డు మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం మాట్లాడుతూగత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇయ్యలేదు అనే కాంగ్రెస్ నాయకులు ఒకటో వార్డులో రేషన్ కార్డు ఇచ్చిన వారి పేర్లు తో సహా పంపుతున్నాను 1. ముస్కే కర్ణాకర్ 2 ఉప్పుల శ్రీనివాస్ 3 గుటోజు సరిత. 4 బొల్లోజు పూర్ణాచారి 5 గుటోజు ప్రవీణ్ కుమార్ 6 మోతుకూరి ధనలక్ష్మి 7 మోతుకూరి రాకేష్ 8 బొల్లు మంగమ్మ 9 బొల్లు చిన్న మంగమ్మ దాదాపు 20 రేషన్ కార్డులు ఇవ్వడం జరిగింది అందులో కొత్తగా రేషన్ కార్డు పొందిన వారిలో ఒకటి బొల్లు మంగమ్మకు వితంతు పింఛన్ 2 బొల్లు చంద్రం వికలాంగుల పెన్షన్ 3 దానబోయిన వీరయ్య కు ఆసరా పింఛన్ వీరికి ఇప్పియడమే కాకుండా ఒకటో వార్డులో 60 మంది వరకు ఆసరా వితంతు వికలాంగుల పింఛన్ లు మాజీ శాసనసభ్యులు నర్సంపేట అభివృద్ధి ప్రదాత పెద్ది సుదర్శన్ రెడ్డి సహకారంతో గత ప్రభుత్వంలో ఒకటో వార్డులో 20 కొత్త రేషన్ కార్డ్స్ 60 మందికి వితంతు ఆసరా వికలాంగుల పెన్షన్ ఇప్పియడం జరిగినది అదేవిధంగా ఒకటో వార్డులో నలుగురు ఐదుగురు వితంతు పెన్షన్ కోసం మునిసిపల్ ఆఫీసులో దరఖాస్తు చేసుకోగా మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్ల దరఖాస్తులు ఆన్లైన్లో చేయలేక వారి వితంతువు పెన్షన్ రాలేదు గత2023 బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో వికలాంగులకు సదరన్ సర్టిఫికెట్ ఇచ్చింది మార్పులో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు కావస్తుంది తప్పుడు హామీలతో వితంతువులకు 4000 వికలాంగులకు 6000 అని తప్పుడు ప్రచారాలతో ప్రజలను నమ్మించి వెద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం నేటికీ ఏ ఒక్క పింఛన్ ఇప్పటివరకు రాలేదు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పేందుకు దగ్గరలోనే ఉన్నాను. మీ మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# అవగాహన ధీరుడు...అక్షరాస్యత పెంపులో వీరుడు

**-ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి ఘన సన్మానం**

**రాయికల్ ఆగష్టు 23(తెలంగాణ ప్రతిక):**

జీతం వస్తే చాలు అనుకునేవారు కొందరైతే..చదివిన దానికి సార్ధకత..తీసుకున్న దానికి విలువ ఉండాలని ఉద్దేశంతో తాను నమ్ముకున్న విద్యా వ్యవస్థలో ఎన్ని ఆటుపోట్లు ఎదురైన.. ఎదురొడ్డి నిలబడుతూ విద్యావ్యవస్థ పై ఉన్న మక్కువతో విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ,ప్రభుత్వ పాఠశాలలు మనుగడలోకి తీసుకొస్తున్నారు ఆ ప్రధానోపాధ్యాయుడు.తాను ఉపాధ్యాయ వృత్తిలో తడపడి నిలబడి ఎందరికో ఆదర్శవంతమై,నేడు అధికారుల చేత ప్రశంసలు పొందుతున్నారు అతనే రాయికల్ పట్టణానికి చెందిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గట్టు రమేష్ నర్సయ్య వివరాల్లోకి వెళ్తే జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన గట్టు రమేష్ నర్సయ్య ఒకప్పుడు విలేకరిగా సమాజాన్ని మేల్కొలిపే వార్త రచనలు



కొనసాగిస్తూ,సమాజంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తు అందరికిఆదర్శంగా నిలిచారు.నీకుంటుత దీక్షతో శ్రమిస్తూ పిల్లలను సామాజిక సేవకులుగా తీర్చిదిద్దాలని సదుద్దేశంతో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఉద్యోగం సాధించి ఎందరో వ్యక్తులను సమాజ శ్రేయసుకులుగా తీర్చిదిద్దారు. ఒకప్పుడు రామాజీపేట పాఠశాలను ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో జిల్లా రాష్ట్రస్థాయిలో ఉత్తమ పాఠశాలగా తీర్చిదిద్ది అనంతరం మైతాపూర్ పాఠశాలలో పనిచేసి పేరుపొంది, నేడు రాయికల్ పట్టణంలో అంతరించిపోతున్న పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ దాదాపు 62 మంది విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి అందరికీ ఆదర్శంగా నిలిచారు గట్టు రమేష్ నర్సయ్య. దీనిలో భాగంగా రాయికల్ పట్టణంలో సెక్టోరీయల్ స్థాయి సమావేశంలో భాగంగా రమేష్ నర్సయ్య చేసిన సేవలు గాను ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా ప్రశంసిస్తూ పాఠశాలకు పదివేల రూపాయల పారితోషికం తోపాటు ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి చిరంజీవి,ఎంపీఓ సుష్మ,మండల విద్యాధికారి రాఘవులు,జిల్లా సేక్టోరియల్ అధికారీ మహేష్,ఏపీఎం నరహరి, రిసోర్స్ పర్సన్ కడకుంట్ల అభయ్ రాజ్, దొంతి సతీష్,రాజేష్ శ్రీనివాస్, సిఆర్పిలు రవీందర్,సత్యనారాయణ,సతీష్, తదితరులు పాల్గొన్నారు

# మహా ధర్నాకు భారీగా తరలిన టీఎస్ యుటిఎఫ్ నాయకులు

**ఏన్కూర్ తెలంగాణ పత్రిక ఆగస్టు 23:**

మండల పరిధిలో ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని,పిఆర్సీ నివేదికను తెప్పించుకొని 1.7.2023 నుండి అమలు చేయాలని,బకాయిపడిన ఐదు డి.ఏ లను వెంటనే విడుదల చేయాలని, ఏకీకృత సర్వీస్ రూల్స్ రూపొందించి డీఈవో,డిప్యూటీ డిఈఓ,ఎంఈఓ,లెక్చరర్స్ పోస్టులను భర్తీ చేయాలని,ఉద్యోగుల పెన్షనర్ల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయులకు పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలని,పండిట్స్ పిఈటీ పోస్టులు అఫ్ గ్రేడ్ చేసి పదోన్నతులు కల్పించాలని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని,సిఆర్టి



ల బకాయిలను వెంటనే చెల్లించాలని, కేజీబీవీ యుఆర్ఎస్ ల సమస్యలు పరిష్కరించి, సమ్మె కాలం వేతనాన్ని వెంటనే చెల్లించాలని,గురుకుల టైం టేబుల్ సవరించాలని,సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపియస్ విధానం అమలు చేయాలని,ఎన్నికల్లో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ శనివారం హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరిగిన ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుఎస్పిసి)ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమానికి ఏన్కూరు మండలం నుండి టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్.నాగేశ్వరరావు నాయకత్వంలో మండలం నుండి టీఎస్ యుటిఎఫ్ నాయకులు భారీగా తరలి వెళ్ళారు.మండల అధ్యక్షులు బి.రాంచంద్, ప్రధాన కార్యదర్శి మూడ్ పుల్లయ్య,మండల నాయకులు బి.శ్యామ్ కుమార్,బి.సింగ్యా,రమేష్, మురళీ మోహన్ కృష్ణారావు మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

# మందమర్రిలో వైద్య శిబిరం ఏర్పాటు

**మందమర్రి టౌన్ ఆగస్టు 23 (తెలంగాణ పత్రిక )**

మందమర్రి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లోని,దీపక్ నగర్ సబ్ సెంటర్ కి చెందిన పద్మ శాలి భవన్ వద్ద, వైద్య అధికారి జాహ్నవి ఆధ్వర్యంలో, వైద్య శిబిరం నిర్వహించారు. అట్టి శిబిరంకు హాజరైన రోగులు ప్రజలతో మాట్లాడారు.ఆమె క్షయ వ్యాధి నివారణ కై అవగాహన కల్పిస్తూ రెండు వారాలకు పైగా దగ్గ లక్షణాలు ఉంటే క్షయ వ్యాధిగా అనుమానించాలన్నారు. ప్రతి ఆరోగ్య కేంద్రంలో వ్యాధి నిర్ధారణ తెమడ పరీక్షలు ఉచితంగా చేస్తున్నారు. క్షయ వ్యాధి నిర్ధారణ జరిగితే ఉచితంగా చికిత్స అందిస్తూ, చికిత్స పూర్తయ్యే వరకు ప్రతినెల 1000 చొప్పున పోషణ భత్యాన్ని ప్రభుత్వం అందిస్తుందని ఆయన తెలిపారు. వ్యాధి నిరోధక శక్తి తక్కువ ఉన్నవారికి ఈ వ్యాధి తొందరగా వ్యాపిస్తుందని, అందుకు అన్ని రకాల పోషకాహారాలు దొరికే ఆహారాన్ని తీసుకోవడం ఉత్తమ మార్గం



అన్నారు. సత్వరమే వ్యాధి నిర్ధారణ జరిగి చికిత్స ప్రారంభించి వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చు అని తెలిపారు. తుంపర్ల ద్వారా ఒకరి నుంచి ఇంకొకరికి వ్యాప్తి చెందే ఈ వ్యాధి మద్యం సేవించే వారికి పొగాకు నమిలే వారికి సోకే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ శిబిరంలో అవసరం ఉన్నవారికి అన్ని రకాల పరీక్షలు చేశారు. అలాగే ఎక్స్ రే అవసరం ఉన్నవారిని మంచిర్యాల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి 102 వాహనం ద్వారా తీసుకెళ్లి



పరీక్షల నిమిత్తం తిరిగి మరల తీసుకొని రావడం జరుగుతుంది. ఈ శిబిరంలో జిల్లా ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ సురేందర్,జిల్లా హెపటైస్ ఇంచార్జి మధు, దిశ ప్రోగ్రామ్ మేజర్ నీలిమ ,సూపర్వైజర్ సురేఖ, టీబి సూపర్వైజర్, కుమార్, ఏ ఎన్ ఎం ఎస్ రాజేశ్వరి, లావణ్య,పద్మ,ఐసీటీసీ కౌన్సిలర్ శ్రీలత,రేష్మ ,ఆర్బిఎస్కే సిబ్బంది డా. పద్మ శ్రీ ,అజయ్ ఆశాలు.తదితరులు పాల్గొన్నారు

# మాలల రణభేరి సభ నవంబర్ 2 న

**- రాజ్యాంగ బద్ధమైన హక్కుల కోసం మాలలు లక్షలాదిగా తరలిరండి**

**-మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య పిలుపు**

**(తెలంగాణ పత్రిక ఆగస్టు 23 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)**

సుప్రీంకోర్టు ఇచ్చిన గైడ్ లైన్స్ ను పాటించకుండా, రాజ్యాంగ విరుద్ధమైన ఎస్సీ వర్గీకరణతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాలల గొంతు కోసిందని, అగ్రకులాల వారి కంటే మాలలు అభివృద్ధి చెంది అంటరానితనం పోయినట్లుగా రోస్టర్ పాయింట్లను ఈ డబ్యూస్ కంటే వెనుకకు కేటాయించి మాలలకు విద్య ఉద్యోగాలలో అవకాశాలు దక్కకుండా అణచి వేసే కుట్రకు పాల్పడిందని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య విమర్శించారు శనివారం నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు తో కలిసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మాదిగ సామాజిక వర్గంతో బాయికాడ వారికున్న ఉన్న అనుబంధంతో పాటు వారికి మేలు చేయాలన్న తలంపుతోనే వర్గీకరణ చేశానని పలు



సందర్భాల్లో ఆయన చెప్పారని అందుకే సరైన ఎంపరికల్ డేటా తీసుకోకుండా అభివృద్ధి చెందిన కుటుంబాలను పరిగణలోకి తీసుకోకుండా దళితులలోని 41 కులాల వారికి అన్యాయం చేసేలా రోస్టర్ పాయింట్లను కేటాయించారని, ఈ రోస్టర్ పాయింట్లు సవరించడంతోపాటు వర్గీకరణ రద్దు చేయించే వరకు మాలల పోరాటమాగదని చెన్నయ్య పేర్కొన్నారు ,నవంబర్ 2 వ తేదీలోగా రోస్టర్ పాయింట్ల ను సవరించి ప్రభుత్వం మాలలకు న్యాయం చేయకపోతే నవంబర్ 2న లక్షలాది మంది మాలలతో హైదరాబాదులో మాలల రణభేరి సభను నిర్వహించి హైదరాబాదును స్తంభింప చేస్తామని చెన్నయ్య హెచ్చరించారు మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడానికి మాలలు కృషి చేస్తే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మాలలకు విద్య ఉద్యోగ అవకాశాలను అందకుండా చేసిందని, మాల ఉద్యోగులకు ప్రాధాన్యం లేనివి పోస్టులను కేటాయిస్తున్నారని ప్రభుత్వంలోని నామినేటెడ్ పదవుల్లో కూడా మాలలకు ప్రాధాన్యత లేదని పేర్కొంటూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలైన దళితులకు 18 శాతం రిజర్వేషన్ పెంచడం, అంబేద్కర్ అభయాస్తం, ఎస్సీ ఎస్టీ బ్యాక్ లాగ్ ఉద్యోగాల భర్తీ ,మాల సామాజిక భవనం కేటాయింపు, మాల కార్పొరేషన్ ఏర్పాటు లాంటి ప్రధాన డిమాండ్లతో పాటు రోస్టర్ పాయింట్లను సవరించి మా మాలల కు న్యాయం చేయాలనే డిమాండ్ తో నవంబర్ 2 న చలో హైదరాబాద్ పిలుపునిస్తున్నామని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు బైండ్ల శ్రీనివాస్ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు ఎం సరళ మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే లలిత, యూత్ విభాగం అధ్యక్షులు వి సుధాకర్ గ్రేటర్ నాయకులు మరిపల్లి శ్రీకాంత్, జై కుమార్, రాకేష్, బి రమేష్, ఎల్ల స్వామి, రాఘవేంద్ర, కె రమాదేవి, బుంగ పద్మ ,ఉమాదేవి, కే రమేష్ ,దీపక్ ,మారుతి, సాయికుమార్ ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా నియంత్రిక..! పట్టించుకునే వారే లేరిక..!!

**నిర్మల్ జిల్లా లోకేశ్వరం ఆగస్టు 24 (తెలంగాణ పత్రిక):**



లోకేశ్వరం మండల పరిధిలోని పిప్రి గ్రామ సమీపంలో గల విద్యుత్ నియంత్రిక ప్రమాదకరంగా మారిందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని ప్రధాన రహదారి పక్కనే విడిసి ఫంక్షన్ హాల్ చేరువలో ఏర్పాటుచేసిన విద్యుత్ నియంత్రిక చేతికి అందేలా తక్కువ ఎత్తులో ఉండడమే కాకుండా నియంత్రిక చుట్టూ ఎటువంటి రక్షణ కంచ ఏర్పాటు చేయకపోవడంతో వర్షాకాలం కావడం వల్ల నియంత్రిక చుట్టూ ముళ్ళ పొదలు, పిచ్చి మొక్కలు మొలకెత్తి ప్రమాదకరంగా మారింది. ప్రధాన రహదారి పక్కనే ఉండడంతో అటువైపుగా వెళ్లే పశువులు గానీ, గ్రామస్తులు గానీ విద్యుత్ ఘాతానికి గురయ్యే అవకాశం ఉంది. ఇటీవలే గ్రామంలోని ఒక రైతు చేనులో గేదె నియంత్రిక చుట్టూ ఉన్న పచ్చికను మేస్తూ విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందడం జరిగింది. ఇలాంటి ఘటనలు పునారావృతం కాకుండా ముందే విద్యుత్ అధికారులు స్పందించి నియంత్రిక చుట్టూ రక్షణ కంచ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## గురుకులాలలో రెండు నెలలుగా పార్ట్ టైం ఉద్యోగులకు అందని జీతాలు

**( తెలంగాణ పత్రిక ఆగస్టు 23 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)**



రాష్ట్రవ్యాప్తంగా సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో పార్ట్ టైం టీచర్లుగా పనిచేస్తున్నటువంటి ఉపాధ్యాయ సిబ్బందికి గత రెండు నెలలుగా వేతనాలు అందడం లేదని, చాలీచాలని జీతాలతో పూట గడవడం కూడా కష్టంగా ఉందని ఖమ్మం రీజియన్ పార్ట్ టైం టీచర్స్ అసోసియేషన్ జిల్లా నాయకులు జినక. వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు. సోషల్ వెల్ఫేర్ గురుకులంలో వేల సంఖ్యలో పనిచేస్తున్న అర్హులైన టీజీటీ, పిజిటి, లెక్చరర్స్ అందర్నీ కాంట్రాక్ట్ టీచర్లుగా మార్చాలని, అలాగే అన్ని గురుకులాలతో పాటు సోషల్ వెల్ఫేర్ గురుకులాల్లో కూడా సమాన పనికి సమాన వేతనం అందించి, అందరికీ న్యాయం చేయాలని ,ప్రతి నెల జీతాలు చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జినుగు. రత్నాకర్, శరత్, నూరాని, నరేష్ ,వెంకటయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి స్వర్ణకార సంఘం నూతన కార్యవర్గం

**రాయికల్ ఆగష్టు 23(తెలంగాణ ప్రతిక):**



జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ కేంద్రంలో మండల స్థాయి స్వర్ణకార సంఘం భవనములో శనివారం రోజు మండల స్వర్ణకార సంఘ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జగిత్యాల జిల్లా స్వర్ణకార అధ్యక్షుడు మూగల మారుతి ఆధ్వర్యంలో మండల స్థాయి స్వర్ణకార ఎన్నికల నిర్వహకులుగా తొగిటి లక్ష్మీనారాయణ, కొమురవెల్లి రాజేందర్ లు కార్యవర్గమును ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. మండల స్థాయి స్వర్ణకార అధ్యక్షునిగా మూగల సంజీవ చారి, ప్రధాన కార్యదర్శిగా తొగిటి గోపి ఉపాధ్యక్షులుగా సాగర్, చారి, కోశాధికారిగా పొలాస సింహాచారి, సంఘ ముఖ్య సలహాదారులుగా గన్నవరం గంగాధర్, బెజ్జారపు ప్రసాద్, దురిశెట్టి వెంకటరాజం, తోగిటి సత్తయ్య,సహాయకార్యదర్శులుగా సత్యం, శ్రీనివాస్, రమేష్, శ్రీనివాస్ లుగా కార్యవర్గ సభ్యులుగా తిరుపతి, విక్రమ్, రమణయ్య, రవీందర్, శ్రీనివాస్, సుకుమార్ సుధాకర్ లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, జిల్లా స్థాయి స్వర్ణకార బాధ్యులు, పట్టణ స్వర్ణకారులు పాల్గొన్నారు.

## తిరుమలాయపాలెం ప్రాథమిక పాఠశాలలో...నో బ్యాగ్ డే - బ్యాగులెస్ డే సందర్భంగా జాయ్ ఫుల్ లెర్నింగ్ కార్యక్రమం

**(తెలంగాణ పత్రిక ఆగస్టు 23 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)**



నో బ్యాగ్ డే సందర్భంగా తిరుమలాయపాలెం ప్రాథమిక పాఠశాల లో కల్చరల్, లిటరరీ, మోడల్ మేకింగ్, క్లే మోడలింగ్, ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్, స్పెల్ బి క్విజ్ తదితర పోటీలు నిర్వహించబడినాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వాణి లక్ష్మీ సుభాషిని తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాలకు పోలీస్ అనుమతి తప్పనిసరి

**-సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ భాను ప్రకాష్**

**-అనుమతి లేకుండా మండపాలు ఏర్పాటు చేస్తే చట్టపరమైన చర్యలు**

**ఖమ్మం అర్బన్,ఆగస్టు 23, (తెలంగాణ పత్రిక):**



గణేష్ నవరాత్రి వేడుకల సందర్భంగా మండపాల ఏర్పాట్లపై పోలీస్ శాఖ కఠిన నిబంధనలు విధించింది. ఏ ప్రాంతంలోనైనా గణేష్ మండపం ఏర్పాటు చేయాలంటే ముందస్తుగా సంబంధిత పోలీస్ శాఖ వారు రూపొందించిన పోర్టల్ https:// policeportal.tspolice. gov.in నందు దరఖాస్తు చేసుకొని అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ సీఐ భాను ప్రకాష్ స్పష్టం చేశారు.అనుమతి లేకుండా మండపాలు ఏర్పాటు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ట్రాఫిక్ సమస్యలు, ప్రజల రాకపోకలు, శాంతిభద్రతల దృష్ట్యా ఈ నియమాలను తప్పనిసరిగా పాటించాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ భాను ప్రకాష్ తెలిపారు. మండప నిర్వాహకులు శబ్ద పరికరాలు, లైటింగ్, ఇతర ఏర్పాట్లలో కూడా నిర్ణయించిన నిబంధనలకు లోబడి పనిచేయాలని తెలిపారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, శాంతియుత వాతావరణంలో ఉత్సవాలు జరగడానికి అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

-ఎస్సై రమాకాంత్.



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 23



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్సై రమాకాంత్ అన్నారు. శనివారం మండలంలోని రెడ్డి సంఘం లో గణేష్ మండప నిర్వాహకులకు ఎస్సై రమాకాంత్ గణేష్ నవరాత్రి ఉత్సవాల గురించి విధి నిర్వహణలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గణేష్ మండపాల వద్ద సీసీ కెమెరాలు అమర్చుకోవాలని, మండపంలో డిజే సౌండ్లతో ప్రజలకు ఇబ్బంది కలుగకుండా చూడాలన్నారు. వినాయకుని నిమజ్జన శోభాయాత్ర రోజున శాంతియుత వాతావరణంలో నిమర్జనం చేసుకోవాలని. నిమజ్జనం రోజున ఉదయం నుండే గణేష్ శోభాయాత్ర నిర్వహించుకోవాలని సూచించారు. తొమ్మిది రోజులపాటు జరిగే గణేష్ నవరాత్రి ఉత్సవాలలో ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మండల పోలీస్ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని మండల ప్రజలు మండప నిర్వాహకులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రమాకాంత్ ఆర్ఐ సత్యం సెస్ ఏ ఈ ఆనంద్ కుమార్ గణేష్ మండప నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ.మహమ్మాయి దేవాలయంలో పూజలు

పెద్దపల్లి జిల్లా ఆర్సి ఆగస్టు 23 ఆడిచర్ల రమేష్ తెలంగాణ పత్రిక



పెద్దపల్లి జిల్లాలోని పెద్దకల్వల, చిన్నకల్వల గల శ్రీమత్ అఖిలాండకోటి బ్రహ్మాండనాయకి ఆదిపరాశక్తి శ్రీ.మహమ్మాయి దేవాలయంలో శనివారం రోజున అమావాస్య సందర్భంగా అమ్మవారికి అభిషేకములు కుంకుమార్చనలు మహాపడి నైవేద్యం నివేదన సమర్పించడం జరిగినది. ఈ ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తదేవరకొండ కృష్ణమాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదములు అందజేశారు.

## రోడ్లు బాగు చేయండి అని రోడ్డెక్కిన విద్యార్థులు

ఇల్లంతకుంట ఆగస్టు 23 తెలంగాణ పత్రిక



ఏబీవీపీ ఆధ్వర్యంలో ఇల్లంతకుంట మండలం రహీంఖాపేట గ్రామంలోని మోడల్ స్కూల్ విద్యార్థులు శనివారం రోడ్లు బాగు చేయండి అని ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర నాయకుడు అక్కెం నాగరాజు మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల నుండి రహీంఖాన్ పేట పాఠశాలకు రావాలంటే రోడ్లు సరిగా లేక విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు. మండలం లోని రోడ్లు అన్ని కూడా గుంతల మాయంగా మారి రోడ్లు చినుకు పడితే పొలాలను తలపించే విదంగా మారి ఎక్కడ గుంత ఉందో కూడా తెలియడం లేదన్నారు. అనంతారం బిక్క వాగు బ్రిడ్జి, మరియు అనంతారం నుండి రహీంఖాన్ పేట కు వెళ్లే రోడ్డు చాలా పెద్ద గుంతలు పడి ఆటో, బస్సులు వెళ్ళడానికి కూడా ఇబ్బందిగా ఉంది అని బండ్ల రిపేర్ అవుతున్నాయని. ఇటీవల సిరిసిల్ల డిపో కు సంబందించిన బస్సు కింద రాడు విరిగిపోయి పెద్ద ప్రమాదం జరిగేదని. స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మండల అధికారులు స్పందించి రోడ్లు బాగు చేయకుంటే రానున్న రోజుల్లో తీవ్ర ఉద్యమాలు చేస్తాం అని హెచ్చరించారు ఈ కార్యక్రమం లో మోడల్ స్కూల్ విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల ఉపకరణాల గుర్తింపు శిబిరం

కోదాడ : ఆగస్టు 23 (తెలంగాణ పత్రిక )



కోదాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం సమగ్ర శిక్ష సూర్యాపేట జిల్లా మరియు ఆ లింకో కాన్పూర్ వారి సహకారంతో 1 సంవత్సరం నుండి 18 సంవత్సరాల లోపు దివ్యాంగ చిన్నారులకు అవసరమయ్యే ఉపకరణాల నిర్ధారణ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ ఎర్రంశెట్టి రాంబాబు మాట్లాడుతూ కోదాడ హుజూర్నగర్ నియోజవర్గ పరిధిలోని అన్ని మండలాల నుండి 160 ప్రత్యేక అవసరాలు గల పిల్లలు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. వారికి వైద్య పరీక్షలు చేసి ఏ ఏ పరికరాలు అవసరమో గుర్తించి నమోదు చేసుకున్నారు. అర్హులందరికీ ఉపకరణాలు అందించడం జరుగుతుంది. ఇప్పుడు అందుబాటులో లేని దివ్యాంగులు ఈనెల 25 సోమవారం రోజున సూర్యాపేటలో జరిగే శిబిరంలో హాజరు కావచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదాడ మండల విద్యాధికారి సలీం షరీఫ్, ఆ లింకో బృందం, ప్రత్యేక ఉపాధ్యాయులు మరియు ఐఈఆర్పి లు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ ద్వారా యువతికి అసభ్యకర మెయిల్స్ పంపి వేధిస్తున్న వ్యక్తి అరెస్ట్

మందమర్రి టౌన్ ఆగస్టు 23 (తెలంగాణ పత్రిక)



మందమర్రి పట్టణంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగినిని నకిలీ ఈమెయిల్ ఐడి ద్వారా అసభ్యకర, అశ్లీల సందేశాలు పంపిస్తూ మానసికంగా వేధిస్తున్న ఒక వ్యక్తిని మందమర్రి పోలీసులు అరెస్ట్ చేశారు.దమందమర్రి పట్టణానికి చెందిన ఒక యువతి, ప్రస్తుతం ఇంటి నుండి (వర్క్ ఫ్రమ్ హోమ్) సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నారు. ఆమెకు మార్చి 2025 నుండి, గుర్తు తెలియని వ్యక్తి ఒక నకిలీ ఈమెయిల్ ఐడి సృష్టించి, ఆమె స్నేహితులను ట్యాగ్ చేస్తూ, పదేపదే అసభ్యకరమైన మరియు అశ్లీలమైన సందేశాలు పంపుతూ తీవ్రంగా వేధించడం ప్రారంభించాడు. ఈ వేధింపులు రోజురోజుకు ఎక్కువవడంతో, బాధితురాలు తేది 07.06.2025 నాడు మందమర్రి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు, మందమర్రి ఎస్సై రాజశేఖర్ ఐటీ చట్టం కింద కేసు నమోదు చేశారు. అనంతరం, మందమర్రి సిఐ శ్రీ శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక బృందం దర్యాప్తు చేపట్టింది. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, నకిలీ ఈమెయిల్ ఐడి మూలాలను గుర్తించి, ఈ నేరానికి పాల్పడింది హైదరాబాద్‌కు చెందిన నెల్లి నిఖిల్ బాబు అని నిర్ధారించారు. ఈరోజు నిందితుడిని హైదరాబాద్‌లో అదుపులోకి తీసుకుని మందమర్రికి తరలించింది. విచారణలో నిందితుడు తన నేరాన్ని అంగీకరించాడు. నేరానికి ఉపయోగించిన మొబైల్ ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సిఐ శశిధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, బాధితురాలు గతంలో హైదరాబాద్‌లో పనిచేస్తున్నప్పుడు నిందితుడు నిఖిల్ బాబు ఆమె సహోద్యోగి. అతను బాధితురాలిని ప్రేమిస్తున్నానని చెప్పగా, ఆమె తిరస్కరించింది. ఆ కోపంతో ఆమెపై పగ పెంచుకుని, ఆమె ప్రతిష్టకు భంగం కలిగించాలనే దురుద్దేశంతో ఈ నీచమైన చర్యకు పాల్పడ్డాడు.

నిందితుని వివరాలు:

పేరు: నెల్లి నిఖిల్ బాబు తండ్రి పేరు: శేఖర్ బాబు వయస్సు: 29 సంవత్సరాలు వృత్తి: పాలసీ అడ్వైజర్, స్టార్ హెల్త్, ప్యారడైజ్ బ్రాంచ్, హైదరాబాద్ చిరునామా: కృష్ణ నగర్, మౌలాలి, సికింద్రాబాద్. మహిళల భద్రతకు తెలంగాణ పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఆన్‌లైన్‌లో వేధించే వారిని ఎంతటివారైనా వదిలిపెట్టేది లేదని సిఐ శశిధర్ రెడ్డి హెచ్చరించారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు పోలీస్ శాఖ వారి సూచనలు:- ఈ సంఘటన నేపథ్యంలో, సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ శాఖ ఈ క్రింది సూచనలు జారీ చేసింది: వ్యక్తిగత సమాచారం పట్ల జాగ్రత్త: మీ ఈమెయిల్ ఐడి, ఫోన్ నంబర్, వ్యక్తిగత ఫోటోలు మరియు ఇతర సున్నితమైన సమాచారాన్ని అపరిచితులతో లేదా నమ్మకం లేని వ్యక్తులతో పంచుకోవద్దు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ఖాతాలలో మీ ప్రైవసీ సెట్టింగ్‌లను 'ఫ్రెండ్స్ ఓన్లీ' లేదా 'ప్రైవేట్'గా ఉంచుకోండి. మీ ఫ్రెండ్ లిస్ట్‌ను కూడా ఇతరులకు కనబడకుండా చూసుకోండి. మీ ఆన్‌లైన్ ఖాతాలన్నింటికీ ఊహించడానికి వీలు లేని, బలమైన పాస్‌వర్డ్‌లను ఉపయోగించండి. అన్ని ఖాతాలకు ఒకే పాస్‌వర్డ్ వాడరాదు. వేధింపులకు స్పందించవద్దు: ఎవరైనా ఆన్‌లైన్‌లో మిమ్మల్ని వేధిస్తుంటే, వారికి తిరిగి సమాధానం ఇవ్వవద్దు. వారి సందేశాలకు స్పందించడం వల్ల వేధింపులు మరింత పెరిగే అవకాశం ఉంది. వేధింపులకు సంబంధించిన ఈమెయిల్స్, మెసేజ్‌లు, ఫోటోలు లేదా కామెంట్లను స్క్రీన్‌షాట్‌లు తీసి భద్రంగా దాచుకోండి. ఇవి పోలీసులకు ఫిర్యాదు చేయడానికి కీలకమైన సాక్ష్యాలుగా ఉపయోగపడతాయి. మిమ్మల్ని వేధిస్తున్న వ్యక్తి యొక్క ఖాతాను వెంటనే బ్లాక్ చేయండి మరియు సంబంధిత సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌కు రిపోర్ట్ చేయండి. ఎటువంటి ఆన్‌లైన్ వేధింపులు ఎదురైనా ఏమాత్రం ఆలస్యం చేయకుండా, భయపడకుండా వెంటనే దగ్గరలోని పోలీస్ స్టేషన్‌లో లేదా జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కు కాల్ చేసి లేదా www.cybercrime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయండి. మీ వివరాలు గోప్యంగా ఉంచబడతాయి.

# పాఠశాల విద్యార్థులకు టై బెల్టు గుర్తింపు కార్డులు అందజేసిన

-థౌసండ్ పిల్లర్ లయన్స్ క్లబ్

నర్సంపేట ఆగస్టు 23 తెలంగాణ పత్రిక





థౌసండ్ పిల్లర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దుగ్గొండి మండలం నాచినపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు టై బెల్ట్ గుర్తింపు కార్డులను ఎన్నారై శానబోయిన రాజ్ కుమార్ సౌజన్యంతో అందించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం గంగాధర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో 1000 పిల్లర్స్ లైన్ క్లబ్ అధ్యక్షులు పరికిపండ్ల వేణు మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడానికి గ్రామస్తులు ముందుకు రావాలన్నారు రాబోయే రోజులలో ప్రభుత్వ విద్యాలయాలలో చదువుకున్న వారికే ఉన్నత విద్యాభ్యాసం అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందన్నారు నిబద్ధత గల ఉపాధ్యాయులు చక్కని విద్యా బోధన చేస్తున్నారని అభినందించారు. గ్రామీణ ప్రాంతాలలో అత్యంత నిరుపేద విద్యార్థులు తో పాఠశాలల్లో చదువుకోవడానికి వస్తారని వారికి సహాయ సహకారాలు అందించడానికి దాతలు ముందుకు రావాలన్నారు. పాఠశాల అభివృద్ధి కోసం తాము కృషి చేస్తామని చెప్పారు.. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ శానబోయిన రాజ్ కుమార్ , రాజగోపాల్, జోనల్ చైర్మన్ చొప్పరి సోమయ్య, మాజీ సర్పంచ్ పెండ్యాల మమతా రాజు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఓరుగంటి కవిత తిరుపతి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతిలక్ష్మి, ఉపాధ్యాయురాలు వీణ జ్యోతి, పెండ్యాల రాము మడతలపాటి కుమార్, రుదీర్, జటబోయిన రాజు, గుండెబోయిన కాజీ యాదవ్, పుట్టపాక భాస్కర్, తదితరులు పాల్గొన్నారు

# అంతరాష్ట్ర దొంగల ముఠా సభ్యుల అరెస్టు

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆగష్టు 23,(తెలంగాణ పత్రిక)




గత పది రోజుల ముందు తేదీ 12.08.2025 న, ఆరుగురు గుర్తుతెలియని దొంగల ముఠా చందనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖజానా జువెలర్స్ లోకి ప్రవేశించి తుపాకులతో కాల్పులు జరిపి స్టోర్ అసిస్టెంట్ మేనేజర్, ఎడమ కాలుపై కాల్పులు జరిపి సిబ్బందిని భయపెట్టి బంగారు రంగు కలిగిన 10 కిలోల వెండి వస్తువులను ఎత్తుకెళ్లిన దొంగల ముఠాను చేదించి పట్టుకున్న పోలీసులు, ఈ విషయమై పత్రిక సమావేశం ఏర్పాటు చేసి దొంగతనానికి సంబంధించిన పూర్తి వివరాలను సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి, వివరించారు, ఈ కేసులో మొత్తం ఆరుగురు నిందితులు కాగా వీరిలో ఇద్దరిని ఒకరు ఆషిష్ కుమార్ సింగ్, మరొకరు దీపక్ కుమార్ సాహ్ను, లని15.08.2025 న మహారాష్ట్రలోని పూణే జెజురి, లో అరెస్టు చేయగా మరో ఇద్దరు నిందితులను గుజరాత్ రాష్ట్రంలోని సూరత్ అంకిల్వార్ వద్ద అరెస్టు చేశారు మరో ఇద్దరి నిందితులకోసం కోసం పోలీసులు గాలిస్తున్నట్టు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి, తెలిపారు, కాగా దొంగతనానికి పాల్పడిన ఈ ముఠా సభ్యులు బీహార్ కు చెందిన వాళ్లు వీరిపై వివిధ రాష్ట్రాలలో హత్య మరియు దొంగతనానికి పాల్పడిన కేసులు ఉన్నట్లు సిపి అవినాష్ మహంతి తెలిపారు, ఈ కేసును చేదించిన (ఎస్ఓటి) (సిసిఎస్) (లా అండ్ ఆర్డర్) చందానగర్ పోలీస్ స్టేషన్ సిబ్బందికనీ అభినందించారు, బంగారు ఆభరణాలు విక్రయించే దుకాణదారులు తగిన భద్రతా యంత్రాంగాన్ని కలిగి ఉండాలని చొరబాటు అలారం ప్యానెల్ కలిగి ఉండాలని ఈ లాంటి సంఘటనలను అడ్డుకోవటానికి సమీప పోలీసు స్టేషనులకు వెంటనే సమాచారం తెలపాలని సూచించారు..

## బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

-కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి...



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి)

కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ రాజమౌని దాది ప్రకాశముని వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినంద నీయమని రక్తదాన శిబిరంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి అధికార ప్రతినిధి బాలాజీ సింగ్ మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, డాక్టర్ శివరాం, తదితరులు ఉన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య

తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక ఆగస్టు 23



ఆర్థిక ఇబ్బందులతో పాటు అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఓ యువకుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రంలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... తంగళ్ళపల్లి కి చెందిన ముద్రకోల లోకేష్ (26) స్థానికంగా కుటుంబసభ్యులతో కలిసి జీవిస్తున్నాడు. లోకేష్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి తలనొప్పిగా ఉందని, కళ్ళు తిరుగుతున్నాయని చెప్పి భోజనం చేసి పడుకున్నాడు. శనివారం తెల్లవారుజామున కుటుంబ సభ్యులు లేచి చూసేసరికి ఇంట్లో ఫ్యాన్ కు చీరతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుని విగత జీవిగా ఉన్నాడు. దీంతో కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకొని డెడ్ బాడీని పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ఏరియా హాస్పిటల్ కి తరలించారు. మృతుని తండ్రి ముద్రకోల తిరుపతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఉపేంద్ర చారి తెలిపారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# మృతుల కుటుంబానికి ఆర్థిక సహాయం

**-రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఏమీరెడ్డి భగవాన్ రెడ్డి....**

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి)

తలకొండపల్లి మండలం చౌదర్ పల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి మాడ్గుల పెంటమ్మ (75) వృద్ధాప్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందడం జరిగింది. ఈ విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న మాజీ సర్పంచ్, మాజీ ఎంపిటిసి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఏమీరెడ్డి భగవాన్ రెడ్డి నేరుగా ఇంటికి చేరుకొని మాజీ ఎంపిటిసి మాడ్గుల పెంటమ్మ కు ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబ సభ్యులకు సానుభూతి



తెలుపుతూ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.అనంతరం గత వారం రోజుల క్రితం వేపూరి లక్ష్మమ్మ వృద్ధాప్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది. పలువురు నాయకులు మాజీ ఎంపిటిసి మాడ్గుల పెంటమ్మ లేని చోటు తీరని లోటు అని మీ కుటుంబానికి అండగా ఉంటామని నాయకులు తెలిపారు. స్థానిక నాయకులు దహన సంస్కారాల కోసం మాజీ సర్పంచ్, మాజీ ఎంపిటిసి,రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఏమీరెడ్డి భగవాన్ రెడ్డి మృతిచెందిన కుటుంబాలకు ఒక్కొక్కరికి 2,500 వేల రూపాయలు మృతురాలి కుటుంబ సభ్యులు మాడ్గుల రామస్వామి, వేపూరి నరేష్ కి ఆర్థిక సాహయం స్థానిక నాయకుల అందించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ధ్యాసమోని చంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు రవికిరణ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఆంజనేయులు, జంగయ్య , రాఘవేందర్, శ్రీశైలం యాదయ్య, మల్లేష్, రామ్ చంద్రయ్య, మల్లయ్య, బాల మైసయ్య , గ్రామస్తులు ఉన్నారు.

## దేశాయి బీడీ కంపెనీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

(తెలంగాణ పత్రిక),భైంసా:

భైంసా డివిజన్ పరిధిలోని చాత, కల్లూరు, నర్సాపూర్ తదితర దేశాయి బీడీ కంపెనీ హెడ్ ఆఫీస్ లలో అదే కంపెనీకి చెందిన కిరాణా సామాగ్రిని విక్రయిస్తూ కార్మికుల నుంచి కోట్ల రూపాయలను దోపిడీ చేస్తున్నారంటూ



ఆర్జిఎన్ హ్యూమన్ రైట్స్ మరియు అవినీతి నిరోధక సంఘం ఆధ్వర్యంలో శనివారం భైంసా డివిజన్ కార్మిక శాఖ అధికారి మహేష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా ఆర్జిఎన్ హ్యూమన్ రైట్స్ మరియు అవినీతి నిరోధక సంఘం ప్రధాన కార్యదర్శి సూర్యవంశీ మాధవరావు పటేల్ మాట్లాడుతూ.. దేశాయి కంపెనీ యాజమాన్యం టేకేదారుల సహాయంతో వారికి కమిషన్ ఆశ చూపి వివిధ కిరాణా సరుకులు అయినటువంటి సోన్ పాపిడిలు, కురుకురేలు, గులాబ్ జామున్ ప్యాకెట్లను బలవంతంగా బీడీ కార్మికుల చేత కొనేలా చేస్తున్నారని తెలిపారు. ఆ కంపెనీ యాజమాన్యం ప్రభుత్వానికి పన్ను ఎగవేత వేసి, ఎటువంటి అనుమతులు లేకుండా నాసిరకం సరుకులను బీడీ కార్మికులకు అమ్ముతూ కోట్లల్లో సొమ్ము చేసుకుంటున్నారని మండిపడ్డారు. ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ప్రజలను దోచుకుంటున్న సదరు కంపెనీ పై సమగ్ర విచారణ జరిపి బీడీ కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మాధవరావు వెంట ఆర్జిఎన్ హ్యూమన్ రైట్స్ మరియు అవినీతి నిరోధక సంఘం నిర్మల్ జిల్లా కార్యదర్శి జెల్లా హన్మండ్లు ఉన్నారు.

## వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటిన ఎంపీడీవో చంద్రశేఖర్



కల్లూరు, ఆగస్టు 23 (తెలంగాణ పత్రిక)

కలెక్టర్ ఆదేశాల మేరకు కల్లూరు మండలం గోకవరం పంచాయతీలోని జాతీయ రహదారి వెంట హైదరాబాద్ హెచ్ఎండిఏ నుండి తీసుకువచ్చిన ఎత్తు మొక్కలు నాటి దాని చుట్టూ కంపతో కూడిన ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజు సందర్భంగా ఒక మొక్క నాటాలని దాని ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించవచ్చని కోరారు. ఈ కార్యక్రమంలో గోకవరం పంచాయతీ సెక్రటరీ, ఈజీఎస్ జేఈ, గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

**-విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న హాస్టల్ వార్డెన్లపై చర్యలు తీసుకోవాలి.**

**-నీరటి రామ్ ప్రసాద్ పటేల్, ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు**

తెలంగాణ పత్రిక ఆగస్టు 23 దండేపల్లి

దండేపల్లి మండలందవిద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని నవతరం స్టూడెంట్ ఫెడరేషన్ ఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రామ్ ప్రసాద్ పటేల్ డిమాండ్ చేశారు, శనివారం రోజున దండపల్లి మండల కేంద్రంలోని జూనియర్ కాలేజీలో సమావేశం నిర్వహించారు, అనంతరం రామ్ ప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 18నెలలు గడుస్తున్నా కూడా విద్యారంగంలో నెలకొన్న సమస్యలను




పరిష్కరించడంలో మాత్రం విఫలమైందని ఆవేదన వ్యక్తం చేశారు, రాష్ట్ర వ్యాప్తంగా ఫీజు బకాయిలు విడుదల కాక అనేకమంది విద్యార్థులు చదువులు పూర్తి చేసినప్పటికీ సర్టిఫికెట్లు పొందలేక పోతున్నారని మండిపడ్డారు, అదే విధంగా ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతులు కల్పించాలని విద్యారంగానికి అధిక నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు, అంతేకాకుండా మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా చాలా వరకు సంక్షేమ వసతిగృహాల వార్డెన్లు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్నారని చాలా వరకు వసతిగృహాలలో మెనూ పాటించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు, ఈ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినా 18నెలల నుండి ప్రతి నెల పదుల సంఖ్యలో విద్యార్థులు ఫుడ్ పాయిజన్ బారిన పడుతున్న కూడా ప్రభుత్వంలో చలనం లేకపోవడం దారుణమని అన్నారు, వెంటనే ప్రభుత్వం ఈ సమస్యలపై దృష్టి సారించి విధుల్లో నిర్లక్ష్యం వహిస్తూ మెనూ పాటించని వార్డెన్లపై వారికి సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎఫ్ నాయకులు శరత్,మహేష్,సతీష్ విద్యార్థులు పాల్గొన్నారు.,

# అక్రమ నిర్మాణాలపై హైడ్రా అధికారుల కొరడా

తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఆగస్టు 23 (తెలంగాణ పత్రిక):-

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు తప్పవని హైడ్రా అధికారులు హెచ్చరించారు.రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని 21 వ వార్డు శ్రీ సూర్య సాయి నగర్ కాలనీలో సర్వేనెంబర్ 201,202 కి సంబంధించి ఉన్న 482 గజాల పార్కు స్థలాన్ని కొందరు వ్యక్తులు ఆక్రమించారని కొన్ని రోజుల క్రితం స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేశారు.దీంతో శనివారం ఉదయం పార్కు స్థలంలోని ఆక్రమణలను హైడ్రా అధికారులు కూల్చి వేయించారు.201,202 సర్వే నెంబర్ లో ప్లాట్ నెంబర్ 283,284 మొత్తం కలిపి 482 గజాల స్థలాన్ని ఏప్రిల్ 23 2018 సంవత్సరంలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ మీద రిజిస్ట్రేషన్ అయిందని హైడ్రా అధికారులు తెలిపారు.అనంతరం పార్కు స్థలంలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధికారులు బోర్డును పాతారు.శ్రీ సాయి నగర్ కాలనీ వాసులు పార్కు స్థలాన్ని కాపాడినందుకు హైడ్రా అధికారులకు,మున్సిపల్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.ప్రభుత్వ భూములు,పార్కులు,సీలింగ్ భూములు,చెరువులు,కుంటలు ఎవరు ఆక్రమించినా హైడ్రా కార్యాలయంలో నేరుగా ఫిర్యాదు చేయాలని హైడ్రాధికారులు సూచించారు.అనుమతి లేకుండా ఎలాంటి అక్రమ నిర్మాణాలు చేపట్టినా కూల్చివేతలు తప్పవన్నారు.ప్లాట్లు భూములు ఎవరు కొనుగోలు చేసిన వాటిని పూర్తిస్థాయిలో పరిశీలించే కొనుగోలు చేయాలన్నారు.రియల్ ఎస్టేట్ వ్యాపారుల మాయమాటలకు మోసపోయి ప్రభుత్వ భూములు,కుంటలు కొని మోసపోవద్దు అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో ఆదిభట్ల సీఐ రవికుమార్,ఎస్సై నోయల్ రాజ్,పోలీసు



సిబ్బంది,హైడ్రా సిబ్బంది,మునిసిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## అక్షర వికాసం తోనే సాక్షర భారత్ ఎంపీడీవో చిరంజీవి




రాయికల్ ఆగష్టు 24(తెలంగాణ ప్రతిక):

అందరికీ విద్య అందించాలనే లక్ష్యంతో వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే ఉద్దేశంతో నవభారత సాక్షరతా కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు, మహిళా సంఘాల సభ్యులకు, మెప్మా ఆర్పీలకు “ఉల్లాస్” శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల పరిషత్ అభివృద్ధి అధికారి చిరంజీవి మాట్లాడుతూ అక్షరాస్యత ద్వారానే ఆధునిక సమాజంలో మనిషి సుఖంగా జీవించగలరని, నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం సామాజిక సేవలో భాగమని అక్షర వికాసం తోనే సాక్షర భారత్ సాధ్యమని అన్నారు. జిల్లా సెక్టోరియల్ అధికారి మహేష్ మాట్లాడుతూ గ్రామంలోని సామాజిక చైతన్య కేంద్రాలను సమర్థవంతంగా వినియోగించుకొని నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని అన్నారు. మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు మాట్లాడుతూ దేశాభివృద్ధి ఆ దేశ అక్షరాస్యత పై ఆధారపడి ఉంటుందని అక్షర వికాసంలో భాగంగా మండలంలోని 2152 మంది, పట్టణంలోని 382 మంది నిరక్షరాస్యులను 100శాతం అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని అన్నారు. మండల పరిషత్ అధికారి సుష్మా మాట్లాడుతూ నిత్య జీవితంలో విద్య యొక్క ఆవశ్యకత చాలా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎపీఎం నరహరి, రిసోర్స్ పర్సన్ లు కడకుంట్ల అభయ్ రాజ్, దొంతి సతీష్, సీఆర్పీలు రవీందర్, సత్యనారాయణ, రాజేష్, శ్రీనివాస్, సీసీవో వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి

**-శాంతి కమిటీ సమావేశంలో ఎస్సై నారాయణ**

చిన్న శంకరంపేట ఆగస్టు. 23( తెలంగాణ పత్రిక )

చిన్నశంకరంపేట మండలంలో గణేష్ ఉత్సవాలు మిలాన్ నబి వేడుకలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్సై నారాయణ గౌడ్. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటుచేసిన గణేష్ కమిటీ సభ్యులతో



సూచనలు చేశారు వేడుకల్లో అన్ని వర్గాల మతాల ప్రజలు పరస్పర సహకారం సోదర భావంతో వ్యవహరించుకోవాలని సూచించారు నవరాత్రి వేడుకలకు పోలీస్ శాఖ పకడ్బందీ బందోబస్తు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు గణేష్ మండపాల నిర్వాహకులు తప్పనిసరి పోలీస్ శాఖ అనుమతి తీసుకోవాలని తెలిపారు. గణేష్ మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ గ్రామ కమిటీ ఎన్నిక

చిగురుమామిడి,ఆగస్టు23 (తెలంగాణ పత్రిక):

చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామంలో విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్ ఆధ్వర్యంలో కొండాపూర్ విశ్వబ్రాహ్మణ గ్రామ కమిటీ



ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి.ఇట్టి ఎన్నికలలో అధ్యక్షులుగా వేమునూరి సత్తయ్య ప్రధాన కార్యదర్శిగా ఉమ్మడి జగదీశ్వర చారి ఉపాధ్యక్షులుగా ఉమ్మడి రామస్వామి కోశాధికారిగా ఉమ్మడి పెద్ద సదానందం సంయుక్త కార్యదర్శిగా వేమునూరు సంపత్ సహాయ కార్యదర్శిగా ఉమ్మడి అనిల్ గౌరవ సలహాదారుగా ఉమ్మడి భీష్మచారి ప్రచార కార్యదర్శిగా ఉమ్మడి శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులుగా ఉమ్మడి విజయ్ కుమార్, వేమునూరి కేదారిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు వేమునూరి భాస్కర్,ఉమ్మడి రాజమౌళి,వేమునురి కనకచారి,ఉమ్మడి యాదగిరి తదితరులు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నిక కాబడిన అధ్యక్ష కార్యవర్గం సంఘ బలోపేతానికై కృషి చేసి సంఘ స్థలము కమిటీ హాలు కొరకై అలాగే కలియుగ దైవం శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ నిర్మాణం కొరకు పాటుపడుతామని తెలిపారు.

## పాఠశాల లో పండగ లా నో బ్యాగ్ డే

కల్లూరు, ఆగస్టు 23 (తెలంగాణ పత్రిక)

ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి నెల 4వ శనివారం పుస్తకాల రహితంగా పిల్లలు పాఠశాలకు రావాలని, నో బ్యాగ్ డే పాటించాలని ప్రభుత్వాలు ఆదేశాలు జారీ చేయడంతో.. కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారిణి పి. నివేదిత ఆధ్వర్యంలో పాఠశాలలోని విద్యార్థినులు వివిధ దేశభక్తుల పాత్రలు ధరించి సాంస్కృతిక



కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ నివేదిత మాట్లాడుతూ పుస్తకాల ద్వారా మాత్రమే అభ్యసనం కాకుండా, చేయడం ద్వారా చూడడం ద్వారా విద్యను అభ్యసించవచ్చని, తద్వారా అది పిల్లలకు ఇంకా బాగా గుర్తుంటుందని తెలియజేశారు. ఈ సందర్భంగా పిల్లలుకి ఉపాధ్యాయ బృందం రుచికరమైన చికెన్, స్వీట్లతో కూడిన భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు చాలా ఆనందాన్ని వ్యక్తపరుస్తూ ప్రతి నెలలో మాకు ఒకరోజు పండగ లాంటిది ఈరోజు అని దీని ద్వారా మేము ఉత్సాహవంతులమై తర్వాత రోజు నుండి ఇంకా బాగా చదువుతాము అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# అంగన్వాడి కేంద్రాలకు కుక్కర్స్ పంపిణి

-బాలమిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో....

కోటగిరి తెలంగాణ పత్రిక 24



కోటగిరి మండల కేంద్రంలోని రచ్చగల్లి అంగన్వాడి కేంద్రంలో బోధన్ ఐసిడిఎస్ సిడిపిఓ పద్మ అంగన్వాడి సెంటర్ నందు బాలమిత్ర ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో విశ్రాంతి ఉపాధ్యాయుడు రమేష్ ఐదు అంగన్వాడి సెంటర్లకు మూడు లీటర్ల కుక్కర్స్ ను పంపిణీ చేశారు. బాల మిత్ర ఫౌండేషన్ సంస్థ, వివిధ సంస్థల ఫౌండేషన్ల ద్వారా అంగన్వాడీ సెంటర్లకు అవసరమయ్యే గర్భిణీలకు స్త్రీలకు కూర్చోవడానికి సంబంధించిన చైర్స్ లను అందజేస్తానన్నారు. కోటగిరి సెక్టర్ పరిధిలో ఉన్న అంగన్వాడి సెంటర్లకు వివిధ రకాల అవసరాలు తీర్చడానికి ముందుకు వచ్చినటువంటి విశ్రాంతి ఉపాధ్యాయుడు రమేష్ కు బోధన్ సిడిపిఓ పద్మ అంగన్వాడి సూపర్వైజర్ కొమరవ్వ, అంగన్వాడి టీచర్లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ పద్మ సూపర్వైజర్ కొమరవ్వ అంగన్వాడి టీచర్ జమున శివలక్ష్మి కృష్ణకుమారి కళావతి విజయలక్ష్మి గర్భిణి స్త్రీలు తదితరులు పాల్గొన్నవారు.

# పొలాల అమ్మవాస్య విశిష్టమైంది జంపన ప్రతాప్

-పాల్గొన్న బోర్డు మాజీ సభ్యులు పాండు యాదవ్



సికింద్రాబాద్/కంటోన్మెంట్ఆగస్ట్ 23తెలంగాణ పత్రిక :

శ్రావణమాసం నెలలో వచ్చే పొలాల అమావాస్య ఎంతో విశిష్టమైందని భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజిస్తే కరుణ కటాక్షాలు కురిపిస్తుందని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ అన్నారు.న్యూ బోయినపల్లి బాపూజీనగర్ శ్రీ దేవి నల్లపోచమ్మ,జయనగర్ చౌరస్తా లోని నల్లపోచమ్మ, చిన్నతోకట్టా లోని కట్టమైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అన్నదానం ప్రారంభించి పాల్గొన్నారు.పొలాల అమావాస్య రోజు అమ్మవారిని కొలిస్తే తమ పిల్లలకు అ పమృత్యువు కలుగుతుందని ప్రజల నమ్మకం అన్నారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రకాష్ బాటీయా, మారుతీ గౌడ్,అజిత్, ప్రేమ్ ముదిరాజ్, పుట్టినర్సింహా,రామారావు,నరేందర్,రాము గౌడ్, శశిధర్ గౌడ్,క్రాంతి,విట్టల్ రావు, విజయలక్ష్మి,సాయి,వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..

# భూ.భారతి సమస్యలు వెంటనే పరిష్కరించాలి ఆర్డీవో రమాదేవి

చిన్న శంకరంపేట ఆగస్టు. 23( తెలంగాణ పత్రిక )



చిన్నశంకరంపేట దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని ఆర్డీవో రమాదేవి అన్నారు. చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని తాహ సిల్దార్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను వెను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మాలతి డిప్యూటీ తాసిల్దార్ ప్రభుదాస్, ఆర్ ఐ రాజు తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

# శని అమావాస్య సందర్భంగా బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమంలోని శనైశ్చరుని దర్శించిన ఎస్సి కార్పోరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం

జహీరాబాద్ ప్రతినిధి ఆగష్టు 23(తెలంగాణ పత్రిక) :



శని అమావాస్య సందర్భంగా ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం ఈ రోజు ఝరాసంఘం మండలం బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమంలో శనైశ్చర స్వామికి తైలాభిషేకం చేసి ప్రత్యేక పూజలు చేయడం జరిగింది,మరియు శ్రీశ్రీ1008 వైరాగ్య శిఖామణి అవధూతగిరి మహరాజ్, డా.సిద్దేశ్వర మహరాజ్ దివ్య ఆశీస్సులు పొందడం జరిగింది,మరియు కుప్పానగర్ గ్రామంలోని గుబ్బడి సంఘమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి స్వామీ వారిని దర్శించుకోవడం జరిగింది,ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పందిరినాథ్ మాజీ సర్పంచ్ శంకర్ నాయకులు జి.నర్సులు సత్యనారాయణ రాజయ్య,బండమీది రాములు చెంగల్ జైపాల్ బాల్ రాజ్ యాదగిరి సిద్దన్న లక్ష్మణ్ దిలీప్ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు

# సిరిసిల్ల నేతన్నలకు అండగా నిలవండి

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కు ఎమ్మెల్యే కేటీఆర్ లేఖ
-రూ. 35.48 కోట్ల బ్యాక్ బిల్లింగ్ బకాయిలను మాఫీ చేయండి
-రూ. 101.77 కోట్ల బకాయిలను ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్

సిరిసిల్ల టౌన్ ఆగస్టు 23(తెలంగాణ పత్రిక)

సిరిసిల్లలోని పవర్ లూమ్ కార్మికులు ఎదుర్కొంటున్న తీవ్ర ఆర్థిక సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలన్నారు సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు. పవర్ లూమ్ కార్మికులపై పడుతున్న రూ. 35.48 కోట్ల బ్యాక్ బిల్లింగ్ బకాయిలను మాఫీ చేసి, వారికి రావాల్సిన రూ. 101.77 కోట్ల విద్యుత్ సబ్సిడీని వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క కు సుదీర్ఘ లేఖ రాశారు. సిరిసిల్ల ప్రాంతం పవర్ లూమ్ పరిశ్రమకు ప్రసిద్ధి చెందిందని, ఇక్కడ సుమారు 25 వేల పవర్ లూమ్‌లు నడుస్తున్నాయని లేఖలో కేటీఆర్ వివరించారు. మారిన మార్కెట్ పరిస్థితులతో బతకలేక ఆత్మహత్యలే శరణ్యం అనుకున్న సిరిసిల్ల నేతన్నల తలరాత మార్చేందుకు తమ హయాంలో బతుకమ్మ చీరల పథకం తీసుకొచ్చామన్నారు. బతుకమ్మ చీరల ఆర్డర్ తో సిరిసిల్ల నేతన్నలకు చేతినిండా పని దొరకడంతో పాటు స్థిరమైన ఆదాయం లభించిందని తెలిపారు. అయితే ప్రస్తుతం పవర్ లూమ్ యూనిట్లు ఎదుర్కొంటున్న సమస్యలు కార్మికులను తిరిగి ఆత్మహత్యల వైపు నెడుతున్నాయని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. కుటీర పరిశ్రమల కేటగిరీ కింద 50% విద్యుత్ టారిఫ్ సబ్సిడీ పొందుతున్న యూనిట్లు, అవగాహన లోపంతో ఎస్ఎస్ఐ యూనిట్లుగా మారడంతో ఇండస్ట్రీ-3 కేటగిరీ కిందకు వచ్చాయని కేటీఆర్ వివరించారు. ఈ క్రమంలో హైకోర్టు ఆదేశాల మేరకు 127 ఎస్ఎస్ఐ యూనిట్లకు, అలాగే 191 ఇతర యూనిట్లకు మొత్తం రూ. 35.48 కోట్లు బ్యాక్ బిల్లింగ్ బకాయిలు పడ్డాయని తెలిపారు. ఈ భారీ మొత్తాన్ని చెల్లించే స్థితిలో కార్మికులు లేరని, ఫలితంగా వారికి పవర్ లూమ్స్ నడపడం కష్టంగా మారిందన్నారు. పవర్ లూమ్స్‌కు ప్రభుత్వం నుండి రావాల్సిన రూ. 101.77 కోట్ల సబ్సిడీ విడుదల కాకపోవడంతో, సిరిసిల్ల కో-ఆపరేటివ్ ఎలక్ట్రిక్ సప్లై సొసైటీ సెస్ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోందని కేటీఆర్ తెలిపారు. టీజీఎన్‌పీడీసీఎల్‌కు చెల్లించాల్సిన విద్యుత్ కొనుగోలు ఖర్చులను కూడా చెల్లించలేకపోతున్నదని వివరించారు. నేత కార్మికులను ఆదుకోవడానికి, వారి జీవనోపాధిని కాపాడటానికి ప్రభుత్వం వెంటనే స్పందించాలని కేటీఆర్ కోరారు. బకాయిలను మాఫీ చేసి, సబ్సిడీలను విడుదల చేసి నేతన్నల జీవితాల్లో వెలుగులు నింపాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.

# అమ్మకు ప్రేమతో ఆ బాలుడు ఆటల్లో అపూర్వ విజయాలు

-వరల్డ్ ట్రాన్స్‌ప్లాంట్ క్రీడల్లో
-క్రీడల్లో నేను గెలిచిన ప్రతి పతకం అమ్మకే అంకితం....వరుణ్ ఆనంద్
-అమ్మ నాకు ప్రసాదించిన రెండో జీవితం..
-కొడుక్కి తన కిడ్నీ దానమిచ్చి రెండో జన్మ ఇచ్చిన కర్నాటక కి చెందిన తల్లి దీప కథ...

సికింద్రాబాద్/కంటోన్మెంట్ఆగస్ట్ 23తెలంగాణ పత్రిక :

అమ్మ తన అపూర్వమైన ప్రేమతోఆ చిన్నారికి రెండో జన్మనిచ్చింది.ఆ బాలుడు ఆటల్లో అపూర్వ విజయాలు సాధిస్తూ, అమ్మకు ప్రేమతో బంగారు పతకాలు అందిస్తున్నాడు. ఈ గాథ అమ్మ ప్రేమకు శిఖరం లాంటి ఉదాహరణ.అవయవదానం ప్రాధాన్యాన్ని చాటి చెప్పే ఓ వైజ్ఞానిక పాఠం!జర్మనీలో జరుగుతున్న వరల్డ్ ట్రాన్స్‌ప్లాంట్ క్రీడ ల్లో 50కి పైగా దేశాల నుంచి పాల్గొంటున్న క్రీడాకారుల కథలు అవయవదానం వాళ్లని విజేతలుగా ఎలా నిలబెట్టిందో కళ్లకు కడుతున్నాయి. అందులో భారత్‌కి చెందిన ఉదాహరణలు కూడా ఉన్నాయి.కిడ్నీ ఫెయిల్ అయిన కొడుక్కి తన కిడ్నీ దానమిచ్చి రెండో జన్మ ఇచ్చిన కర్నాటకకి చెందిన తల్లి కథ ఎంతోమందికి అవయవదానం పట్ల మరింత అవగాహనని పెంచుతుంది.వరుణ్ ఆనంద్ (15) ఈ క్రీడల్లో వివిధ విభాగాల్లో ప్రావీణ్యం చూపిస్తున్నాడు. వరుణ్ తల్లి దీప, కొడుకు గెలుపుని ఆస్వాదిస్తూనే అనారోగ్యంతో అతను పడిన ప్రతి క్షణాన్ని తలచుకుని కన్నీరు కారుస్తోంది. అక్కడ ఆట ఆడుతున్న ప్రతి క్రీడాకారుల తల్లిదండ్రులు, తోడబుట్టిన వారందరి పరిస్థితి ఇదే.దీప తనఅనుభవాన్ని ఇలా చెబుతోంది.ఆనంద్‌కి చిన్నతనం నుండీ ఆటలంటే చాలా ఇష్టం. అయితే 9 ఏళ్లు వచ్చేసరికి వాడు బాగా నీరసించిపోయాడు. బయట ఎక్కువసేపు ఆడుకోలేక అలసటగా ఉంది అని చెప్పేవాడు.రోజురోజుకూ వాడి పనులు వాడు చేసుకోవడమే కష్టంగా భావించాడు.మొదట్లో మేము ఆటలు ఆడి అలిసిపోతున్నాడు అనుకునేవాళ్లం. తరచూ జ్వరం రావడం,కాళ్లు ఉబ్బడం జరగడంతో-ఆస్పత్రిలో చేర్పించాం.పరీక్షలు చేశాక వాడి కిడ్నీ పూర్తిగా చెడిపోయిందని తేలింది.కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ తప్ప వేరే మార్గం లేదని కూడా డాక్టర్లు అన్నారు.9 ఏళ్ల నా చిన్ని తండ్రికి ఎంత కష్టమొచ్చిందో అని తల్లడిల్లిపోయాను. ట్రాన్స్‌ప్లాంట్‌కి నా కిడ్నీ సరిపోతుందని తెలిసి ఎంత సంతోషించానో చెప్పలేను.అలా నా బిడ్డకి మళ్లీ కొత్త జీవితం







జీవించేలా చేశాను' అని దీప ఆ రోజులను గుర్తు చేసుకున్నారు.కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ తరువాత వరుణ్ నిదానంగా కోలుకున్నాడు.అనారోగ్యంతో ఎముకలు వంగిపోయి,ఎప్పుడూ అలసటగా ఉంటూ కొన్నేళ్లపాటు ఇంటికే పరిమితమైన వరుణ్, మైదానానికి వెళ్లి ఆటలాడేంత శక్తిని కూడదీసుకున్నాడు.2023లో పెర్త్‌లో జరిగిన వరల్డ్ ట్రాన్స్‌ప్లాంట్ క్రీడల్లో పాల్గొని టేబుల్ టెన్నిస్,బ్యాడ్మింటన్,టెన్నిస్ విభాగాల్లో బంగారు పతకాలు సాధించాడు.ఈ విజయాలపై వరుణ్ ఇలా అంటున్నాడు. నాకు ఇంత శక్తి ఉందని తెలియదు.ఈ జీవితం అమ్మ నాకు ప్రసాదించిన రెండో జీవితం.క్రీడల్లో నేను గెలిచిన ప్రతి పతకం అమ్మకే అంకితం అని ఒకింత భావోద్వేగంగా చెప్పాడు.1978 నుండి ప్రారంభమైన ఈ క్రీడలు ఈ ఏడాది జర్మనీలో 25వఎడిషన్‌ని జరుపుకుంటున్నాయి.ఆగస్టు 17 నుండి 24 వరకు జరిగే ఈ క్రీడల్లో ట్రాన్స్‌ప్లాంట్ చేసుకుని ఆరోగ్యవంతమైన జీవితాలు గడుపుతున్న, క్రీడల్లో ప్రవేశమున్న ప్రతి ఒక్కరికీ అవకాశం ఇస్తారు. పాల్గొనేవారికి 4 ఏళ్ల నుండి వయోపరిమితి విధించారు. ట్రాన్స్‌ప్లాంట్ జరిగి ఏడాది సమయం పూర్తయి ఉండాలి. ఈ సంవత్సరం 17 విభాగాల్లో పోటీలు నిర్వహించారు.భారత్ నుండి ప్రవేశం పొందిన క్రీడాకారులకు ప్రాతినిధ్యం వహిస్తున్న అనికా పరాషర్ ఈ పోటీలను మొదటి వరుసలో కూర్చొని ఆస్వాదిస్తున్నారు.2023 బ్యాచ్‌కి కూడా అనికానే ప్రాతినిధ్యం వహించారు. ఢిల్లీకి చెందిన'ఆర్గాన్ ఇండియా'సంస్థని ఆమె నిర్వహిస్తున్నారు. గుండె మార్పిడి చేయించుకున్న తన తల్లి స్ఫూర్తితో అనిక ఈ సంస్థని నడిపిస్తున్నారు.భారత్ వ్యాప్తంగా అవయవదానంపై అవగాహన కల్పించడం, జీవితాలు మళ్లీ ప్రారంభించిన వారికి అవకాశాలు ఇవ్వడమే లక్ష్యంగా ఈ సంస్థ పనిచేస్తుంది. తన ప్రయాణపు అనుభవాలను అనిక ఇలా చెబుతున్నారు.భారత్‌లో పెద్ద ఆరోగ్య సంరక్షణ సంస్థ ఉంది.అయినా మేము ఇప్పటికీ అవయవదానం గురించిన సరైన సమాచారం సేకరించడానికి చాలా కష్టపడుతున్నాం.అవయవదానంపై చాలామందికి అపోహలు,అనుమానాలు ఉన్నాయి.వాటిని నివృత్తిచేసేలా మేం పనిచేస్తున్నాంఅని చెబుతున్న అనిక, వరుణ్ గురించి కూడా మాట్లాడారు.2023లో తీసుకెళ్లిన బ్యాచ్‌లో ఉన్న 32 మంది క్రీడాకారుల్లో వరుణ్ ఒక్కడే చిన్న పిల్లవాడు.12 ఏళ్ల వరుణ్ అక్కడ ఎంతో ప్రతిభ చూపించాడు. అప్పుడే అక్కడ తమ పిల్లలకు అవయవాలు దానం చేసిన ఎంతోమంది తల్లిదండ్రులను నేను చూశాను. ఆ పిల్లలను కలుసుకున్నాను. జట్టులో ఒకరికొకరు అవయవాలను దానం చేసిన తోబుట్టువులు ఉన్నారు.వీళ్ల ప్రయాణం ఎంతో స్ఫూర్తివంతమైనది అంటున్నారు అనిక.2023లో బంగారు పతకాలు సాధించిన వరుణ్, మొదటి పతకం గెలిచినప్పటి అనుభవాన్ని ఇలా చెప్పాడు. అమ్మానాన్న నన్ను ఎంతో ప్రోత్సహించారు.ఆడుకోమని చెప్పేవారు.గెలవడానికి ప్రయత్నించమని అనేవారు.కానీ నా మొదటి బంగారు పతకం సాధించేవరకు నన్ను నేను నమ్మలేదు. అప్పుడు మాత్రమే నేను ఏం సాధించానో చూసి ఆశ్చర్యపోయాను.పోడియంలో కూర్చొన్న అమ్మ వెక్కివెక్కి ఏడ్వడం నాకు ఇప్పటికీ గుర్తే. అమ్మ ఇచ్చిన కిడ్నీ నన్ను ఇక్కడివరకు తీసుకొచ్చింది.దేశం తరపున ఆడి పతకం సాధించేలా నాకు కొత్త జీవితాన్ని ఇచ్చింది' అంటున్న వరుణ్ అవయవదానం పాత పుస్తకాన్ని మూసివేసి కొత్త పుస్తకం రాయడానికి సాయం చేసింది అని ముగించాడు.వెబ్‌సైట్‌లో రిజిస్టర్ ఇలాఅవయవదానం గురించి అనికా ఇలా వివరించారు. భారతదేశంలో అవయవ మార్పిడి విషయంలో చాలా అపోహలు ఉన్నాయి. మేము ఎన్ఒటిటిఒ (నేషనల్ ఆర్గాన్ అండ్ టిష్యూ ట్రాన్స్‌ప్లాంట్ ఆర్గనైజేషన్) ఆధ్వర్యంలో పనిచేస్తాం.మాతో నమోదు చేసుకున్న ఎవరి డేటా అయినా ప్రభుత్వ వ్యవస్థకు వెళుతుంది.మా సంస్థ ప్రతి క్లైంటుకి జవాబుదారీగా ఉంటుంది. ఆసక్తి గల దాతలు ఆర్గాన్ ఇండియా' వెబ్‌సైట్‌లోకి వెళ్లి అవయవాలను దానం చేయాలనే ఉద్దేశాన్ని తెలియజేయొచ్చు.అవయవ దాతగా నమోదు చేసుకున్న తర్వాత కుటుంబ సభ్యులకు ఆ విషయాన్ని చెప్పాలి. దాతగా మారడం వల్ల వరుణ్ లాంటి ఎంతో మందికి కొత్త జీవితాన్ని ఇవ్వటం సాధ్యమవుతుంది..

# విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

-జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ జడ్జి కే.స్వప్నరాణి..

పెద్దపల్లి జిల్లా ఆర్సి ఆగస్టు 23 ఆడిచర్ల రమేష్
తెలంగాణ పత్రిక





రోజు రోజుకు పెరుగుతున్న నేరాలను అరికట్టేందుకు ప్రతి విద్యార్థి చట్టాలపై అవగాహన పెంచుకోవాలని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ జడ్జ్ స్వప్నరాని అన్నారు.శనివారం సుల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో చట్టాలపై విద్యార్థులకు అవగాహన సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జడ్జి స్వప్న రాణి మాట్లాడుతూ,ఉన్నత న్యాయస్థానాలు అందరికీ న్యాయం జరగాలన్న ఉద్దేశంతో అన్ని కోర్టుల్లో లీగల్ సర్వీసెస్ అథారిటీల ద్వారా న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహిస్తూ చట్టాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. అన్యాయం జరిగిన వెంటనే లీగల్ సర్వీసెస్ అథారిటీని సంప్రదిస్తే ఉచితంగా న్యాయం అందిస్తారని తెలిపారు.యువతను చెడు మార్గాన నడిపించేందుకు వారి స్వార్థం కోసం చెడు వ్యసనాలకు అలవాటు చేస్తున్నారని చాకెట్ల రూపంలో అందుబాటులోకి తెస్తున్నారని వాటికి దూరంగా ఉండాలన్నారు.చెడు వ్యసనాలకు అలవాటు పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని అన్నారు. చదువుతూనే ఏదైనా సాధించవచ్చని మైనర్లు వాహనాలు నడపరాదని వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే వారి తండ్రులను జైలుకు పంపుతారని తెలిపారు. వాహనాల చట్టం,సోషల్ మీడియా,సైబర్ క్రైమ్ చట్టంపై పలువురు న్యాయవాదులు విద్యార్థులకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో న్యాయవాదులు టి.నరేష్ పటేల్, ఆర్.ఝాన్సీ,శరత్ తో పాటు పాఠశాల ప్రిన్సిపాల్,అధ్యాపక బృందం విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# మాదకద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన - నషా ముక్త్ భారత్ ప్రతిజ్ఞ






సంగారెడ్డి ఆగస్టు 23 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి

మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, నషా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా శనివారం సంగారెడ్డిలోని తార డిగ్రీ కాలేజీలో విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా సంక్షేమ అధికారి లలితా కుమారి మాట్లాడుతూ – “యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి. అవగాహన కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వ మిషన్ పరివర్తన’ కార్యక్రమం జరుగుతోంది. ఎవరైనా మత్తు పదార్థాలను సేవిస్తుంటే లేదా విక్రయిస్తుంటే 14446 లేదా 1098 హెల్ప్‌లైన్ నంబర్లకు సమాచారం అందించవచ్చు అని తెలిపారు. అలాగే బేటీ బచావో బేటీ పడావో వంటి కార్యక్రమాలు, యువతకు కౌన్సిలింగ్ కూడా జరుగుతోందని వివరించారు. పట్టణ సీఐ రమేష్ మాట్లాడుతూ – విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టాలి. మత్తు పదార్థాలు వినియోగించడం, విక్రయించడం చట్టపరమైన నేరం. కఠిన కారాగార శిక్షలు తప్పవు అని హెచ్చరించారు. తదనంతరం అధికారులు మాదకద్రవ్యాల దుర్వినియోగంపై పోస్టర్లు ఆవిష్కరించారు. విద్యార్థులతో నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ప్రొహిబిషన్ సబ్ ఇన్స్పెక్టర్ సతీష్, క్రైమ్ బ్రాంచ్ అధికారి రమేష్, తార డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జగదీశ్వర్, జిల్లా ఆరోగ్య, విద్య విస్తరణ అధికారి శ్రీనివాస్ రావు, మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# భీడుభూములకు సాగునీళ్ళిచ్చిన...అపరభగీరథుడు కేసీఆర్

**-మాజీ జెడ్పి వైస్ చైర్మన్ సిద్ధం వేణు**

ఇల్లంతకుంట ఆగస్టు 23 తెలంగాణ పత్రిక



ఇల్లంతకుంట మండలంలోని అన్నపూర్ణ రిజర్వాయర్ వద్ద మండల పార్టీ అధ్యక్షులు పల్లె నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిద్ధం వేణు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సమైక్యాంధ్ర పాలనలో సాగునీళ్ల కోసం గోసపడ్డ తెలంగాణ రైతులు తెలంగాణ ను ఎడారిగా మార్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి మేడిగడ్డ బరాజ్ కు రిపేర్ చేయడం లేదు అన్నారు. కూలిపోయిందన్నా కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఇప్పుడు నీళ్ళేట్ల ఎత్తిపోస్తున్నారు అని అన్నారు. కేసీఆర్ పై కోపంతో రైతులను నిండా ముంచొద్దని అన్నపూర్ణ రిజర్వాయర్ ద్వారా ఇల్లంతకుంట,బెజ్జంకి మండలాల్లోని చెరువులను నింపాలిస్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఇక్కడి చెరువులు నింపే విధంగా అధికారులతో మాట్లాడాలని కోరారు. అన్నపూర్ణ రిజర్వాయర్ లో ఎత్తిపోస్తున్న కాళేశ్వరం నీళ్లను కాంగ్రెస్ నాయకులు కళ్ళు అప్పగించి చూడాలిని రైతులకు సాగునీళ్లు ఇవ్వడం లేదు...పంట పొలాలకు యూరియా ఇచ్చే పరిస్థితి లో ప్రభుత్వం లేదు అన్నారు. మధ్యమానేరు కుడికాల్వ ద్వారా ఇల్లంతకుంట,గన్నేరువరం,బెజ్జంకి మండలంలోని చెరువులు,కుంటలు నింపాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి మాజీ అధ్యక్షులు చెరుకుపల్లి రాజిరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు ఒగ్గు నరసయ్య, కేతిరెడ్డి వెంకట నరసింహారెడ్డి,ఉడతల వెంకన్న, బిల్లవేని పరుశురాం, ఎండి సాదుల్, వడియాల సత్యనారాయణ రెడ్డి, బాల గౌడ్, వోల్లాల రవి, ఆకుల శ్రీనివాస్, పండుగు భాస్కర్, చిలువేరు సంతోష్ రెడ్డి,అవారు బాబు, సతీష్, బాలయ్య, అక్కరవేణి చంద్రమౌళి, బుర్ర బాలకిషన్ యాదవ్, నవీన్ ముదిరాజ్, పత్రి అంజయ్య యాదవ్, ఓరుపుల రాములు యాదవ్,కొట్టే వెంకన్న, కేశవేణి శ్రీనివాస్, కనకయ్య, బైరి బాలయ్య, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి కి ఘన నివాళులర్పించిన

**-ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కె ఖయ్యూం, జిల్లా ఉపాధ్యక్షుడు బరిగెల భూపేష్,**

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఆగష్టు 23

(తెలంగాణ పత్రిక)



కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని సిపిఐ శేషగిరి భవన్ నందు సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, సురవరం సుధాకర్ రెడ్డి(83)కి ఘనంగా నివాళులర్పించిన సిపిఐ అనుబంధ యువజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కె ఖయ్యూం,జిల్లా ఉపాధ్యక్షుడు బరిగెల భూపేష్ . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సురవరం 1942 మార్చి 25 న మహబూబ్నగర్ జిల్లా గండవపల్లి గ్రామం నందు జన్మించడం జరిగిందని విద్యార్థి ఉద్యమ నాయకుడిగా విభజన ఉద్యమ నేతగా సిపిఐ లో ముఖ్య నాయకుడిగా ఉమ్మడి రాష్ట్రంలో 1998 నుండి 2004 వరకు రెండుసార్లు నల్లగొండ పార్లమెంట్ సభ్యుడిగా ప్రజాసేవ చేయడం జరిగిందని. అదేవిధంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సిపిఐ కార్యదర్శిగా రెండుసార్లు పార్టీకి సేవలు అందించారన్నారు. 2012 నుండి 2018 వరకు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు, జావిద్, రసూల్, రణధీర్, కృష్ణ, నాయకులు బబ్లు,రవి, నరేష్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలి

**-ప్రజలు ఇంటి పరిసరాలలో పరిశుభ్రత ను పాటించాలి**

**-ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాను పంచాయితీ కార్యాలయంలో ఏర్పాటు చేయాలి**

**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

నార్సింగి ఆగస్టు 23 తెలంగాణ పత్రిక :



మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పర్యటన లో భాగంగా నర్సంపల్లిలో నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఆసుపత్రి లో మందులు,అటెండెన్స్, తదితర రిజిస్టర్లను పరిశీలించి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉంచుతూ,ఆరోగ్య కేంద్రం లో మందుల కొరత లేకుండా చూడాలని సూచించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గత వారం ఏకధాటిగా వర్షాలు కురిసాయని,ఇప్పుడు కాస్త తెరిపినిచ్చాయని,కురిసిన వర్షాలతో వైరల్ ఫీవర్,డెంగీ,మలేరియా లాంటివి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజలు ఇంటి పరిసరాలలో పరిశుభ్రత ను పాటించాలని,గుంతలలో,పాత టైర్ లలో,ఇతర సామాన్లలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని అన్నారు. పంచాయతీ సిబ్బంది నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో దోమల లార్వా లను వ్యాప్తి ని అరికట్టడానికి ఆయిల్ బాల్స్ ను వేయాలని అన్నారు. దోమల ద్వారా వ్యాపించే మలేరియా,చికెన్ గున్యా, డెంగీ తదితర వ్యాధులు రాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం నర్సంపల్లీ లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి, లబ్ధి దారులకు,తాపీ మెస్త్రీలకు పలు సూచనలు చేశారు. గ్రామానికి మంజూరు అయిన ఇళ్లు,వచ్చిన బిల్లుల గురించి వాకబు చేసారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల సూచికను పంచాయితీ కార్యాలయంలో ఏర్పాటు చేయాలని కార్యదర్శి యాదగిరి కు సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ గ్రేస్ బాయి,ఎంపీడీఓ ఆనంద్,ఏపీఓ రాజేశ్వర్ గౌడ్,ఆర్ఐ శ్రీధర్,హౌసింగ్ ఏఈ రియాజ్ ఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపూర్ లోని సభను విజయవంతంచేయండి

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట. ఆగస్టు 23

( తెలంగాణ పత్రిక )



చిన్నశంకరంపేట పద్మశ్రీ మందకృష్ణ మాదిగ వికలాంగులు వృద్ధులు వితంతులు ఆసరా పెంచెం దారుల పింఛన్ పెంపుదల కొరకు ఈనెల 24 ఆదివారం రోజున మెదక్ జిల్లా నరసాపూర్ కేంద్రానికి గౌరవ పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ వస్తున్న సందర్భంగా చిన్న శంకరంపేట మండలంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ,వికలాంగులు వృద్ధులు ఆసర పించేదారులు అన్ని రకాల పింఛన్దారులు అధిక సంఖ్యలో పాల్గొని నర్సాపూర్లో జరిగే సన్నాహక సదస్సును విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ముఖ్య అతిథిగా జాతీయ ప్రధాన కార్యదర్శి మెదక్ జిల్లా ఇన్చార్జి బొజ్జ సైదులు మాదిగ, మెదక్ జిల్లా అధ్యక్షులు చెట్లపల్లి యాదగిరి మాదిగ పాల్గొన్నారు విహెచ్పిఎస్ మెదక్ జిల్లా అధ్యక్షులు బాచుపల్లి పాండు మాదిగఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అస్త్ర గళ్ళ బాలరాజ్ మాదిగ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు పల్లె పాటి మాధవి మాదిగనరాల లక్ష్మణ్ మాదిగ సీనియర్ నాయకులు రావెల్లి కృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా అధికార ప్రతినిధి ఎమ్మెల్యే సుధాకర్ మాదిగ ఉపాధ్యక్షులు శివన్న గారి ఎల్లేష్ మాదిగఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు ఏర్పుల పరమేష్ మాదిగ పెన్షన్ దారులు అధిక సంఖ్యలో పాల్గొని రేపు జరగబోయే నర్సాపూర్ సన్నాక సదస్సుకు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ విహెచ్పిఎస్ అనుబంధ సంఘాల మండల సీనియర్ నాయకులు జిల్లా కమిటీ బాధ్యతలు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ రాగా లో జాతీయ అంతరిక్ష దినోత్సవం

కొత్తగూడెం ఆగష్టు 23, తెలంగాణ పత్రిక.




మెదరబస్తి లో గల శ్రీ రాగా స్కూల్ లో జాతీయ అంతరిక్ష దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్ వరప్రసాద్ , డైరెక్టర్ కవిత లు ప్రారంభించారు. అనంతరం అంతరిక్ష రంగంలో భారతదేశం సాధించిన విజయాలను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంలో 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఉన్న విద్యార్థులందరికీ డ్రాయింగ్, ఎస్సే రైటింగ్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ప్రతి గ్రూప్ నుండి మొదటి, రెండవ, మూడవ బహుమతులను ఎంపిక చేసి విజేతలకు బహుమతులు అందించారు.మరియు సైన్స్ ఉపాధ్యాయులకు కూడా బహుమతులు అందించారు. కార్యక్రమం విజయవంతం కావడానికి శ్రమించిన టీచర్లందరికీ కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులలో విజ్ఞాన శాస్త్రంపై ఆసక్తి పెంచడం, భవిష్యత్తులో అంతరిక్ష రంగంలో ఉన్నత స్థానాలు సాధించేందుకు ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు వరప్రసాద్ డైరెక్టర్ కవితలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాంబాబు,ఫిజిక్స్ ఉపాధ్యాయులు సర్వేశ్వర రావు,సురేష్ కుమార్ మరియు సైన్స్ ఉపాధ్యాయులు రేష్మా,,కవిత,భువన మరియు ముస్కాన్ లు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి)

శ్రావణ మాసం చివరి రోజు అమావాస్య పురస్కరించుకుని కల్వకుర్తి పట్టణంలోనీ బస్టాండు ఆవరణలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమ0 నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఆర్యవైశ్య సంఘం నాయకులు బస్టాండ్ లోనీ ప్రజలకు వడ్డించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రావణ మాసం ముగింపు అమావాస్య సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో 400 మందికి పైగా ప్రజలు పాల్గొని బోజనాలు చేయడం జరిగింది అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు మకాం శేఖర్,జూలూరి వీరేష్ , సంబు రమణ, అప్పం శ్రీను,కిషోర్,ముత్యాలు రాఘవేందర్, కృష్ణయ్య, ప్రసాద్,సందీప్, తదితరులు ఉన్నారు.

# ఆస్తి నేరస్తులపై గ్యాంగ్ కేసులు నమోదు చేస్తాం జిల్లా ఎస్పీ

సంగారెడ్డి ఆగస్టు 23 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...



సంగారెడ్డి జిల్లాలో ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది కలసి ఆస్తి నేరాలకు పాల్పడితే గ్యాంగ్ కేసులో కింద గుర్తిస్తామని సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరతోష్ పంకాజ్ తెలిపారు. గత పది సంవత్సరాలుగా గ్యాంగ్ నేరాలకు పాల్పడిన వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు కొంతమంది ముఠాలుగా ఏర్పడి ఆస్తి కేసుల్లో ఇరుక్కుటున్నారని ఆస్తి తగాదాలకు వారిని పట్టుకోవడమే ముఖ్య ఉద్దేశం అని ఆయన తెలిపారు. ముఠాలుగా ఏర్పడి ఆస్తి తగాదాల కోసం వారిని పట్టుకోవడమే ముఖ్య ఉద్దేశమని జిల్లా ఎస్పీ తెలిపారు ఇట్లాంటి అప్పుడు ఎక్కడ ఇద్దరు ముగ్గురు కనిపించిన ఒకటి రెండు కేసులు అయి ఉన్నా వారిపై గ్యాంగ్ కేసులను నమోదు చేస్తామని తెలిపారు.

## పాఠశాల పనితీరు బెష్. జిల్లా విద్యాధికారి రాధా కిషన్

చిన్న శంకరంపేట ఆగస్టు 23 తెలంగాణ పత్రిక



చిన్న శంకరం పేట మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ను మెదక్ జిల్లా విద్యాధికారి రాధా కిషన్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల బోధనను పరిశీలించారు. తెలుగు ఇంగ్లీష్ బాగా రాయాలని విద్యార్థులకు సూచించారు. రికార్డులను తనిఖీ చేశారు. టాయిలెట్లను శుభ్రపరచాలని ఉపాధ్యాయునికి సూచించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, నజియా సుల్తానా, రోజా పాల్గొన్నారుద.

# నేడు విద్యుత్ అంతరాయం

అనంతగిరి : ఆగస్టు 23 (తెలంగాణ పత్రిక)

అనంతగిరి మండలంలోని శాంతినగర్ సబ్ స్టేషన్ లో అత్యవసర మరమ్మత్తుల కారణంగా ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు శాంతినగర్ సబ్ స్టేషన్ పరిధిలోగల శాంతినగర్, లకారం, బొజ్జగూడెం తండ గ్రామాలలో మరియు శాంతినగర్, బొజ్జగూడెం ఇండస్ట్రీస్ కు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండును కావున ప్రజలందరూ సహకరించగలరని అనంతగిరి ఏ ఈ ప్రకటనలో తెలిపారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఒక వరం

నార్సింగి ఆగష్టు 23 తెలంగాణ పత్రిక



మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో ప్రైవేట్ ఆస్పత్రి లో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకున్న వారికి మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పేదలకు కూడా కార్పొరేట్ స్థాయిల వైద్యం అందాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నిధులు అందించడం జరుగుతుందని, సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఒక వరం లాంటిదని అన్నారు.ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్సలు చేయించుకుని ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకున్న వారికి చెక్కులను అందజేసామని తెలిపారు.చెక్కులను మంజూరు చేసిన ముఖ్యమంత్రి,కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి మంజూరుకు సహకరించిన పార్టీ మండల నాయకులకు లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల యూత్ అధ్యక్షుడు బాచి స్వామి,దొంతి స్వామి,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి నియోజకవర్గంలో పర్యటించనున్న ఎమ్మెల్యే కసిరెడ్డి

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)



కల్వకుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు,వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామ పంచాయతీలో 12 లక్షల రూపాయలతో నిర్మించనున్న అంగన్ వాడి భవనానికి శంకుస్థాపన, కంటోనిపల్లి గ్రామ పంచాయతీ నూతన భవనానికి ప్రారంభోత్సవం,కల్వకుర్తి మండలం యంగంపల్లి నుండి జిల్లెల్ల వరకు రెండు కోట్లతో బీటీ రోడ్లకు భూమిపూజ, జీడిపల్లి తాండలో నూతన అంగన్ వాడి భవనానికి శంకుస్థాపన,వెంకటాపూర్ తాండలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించనునట్లు కాంగ్రెస్ పార్టీ కల్వకుర్తి బ్లాక్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి తెలిపారు.

## కాలనీలలో పర్యటించిన విద్యుత్ అధికారులు

-టీజిఎస్పీడీసీఎల్ సిఎండి ఆదేశాల మేరకు తనిఖీలు



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్ ఆగస్టు 23:

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోనివిద్యుత్ అధికారులు బండారి లేఔట్ , 191 , నిజాంపేట పాత విలేజ్ లో తిరుగుతూ ప్రజలను అడిగి కాలనీ సమస్యలను తెలుసుకున్నారు. విద్యుత్ లైన్ లకి అడ్డుగా ఉన్న కేబుల్ లైన్లు తొలగించాలని అధికారులను ఆదేశిస్తూ భండారి లేఔట్ లో దగ్గర గా ఉన్న ట్రాన్స్ఫార్మర్లను పది అపార్ట్మెంట్ నీ కలిపి ఒక ట్రాన్స్ఫార్మర్ పెడితే ఎలా ఉంటుందని పరీక్షించారు. కాలనీలోని కాలనీలలో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ఫీడర్ లోవోల్టేజ్, ట్రిప్పింగ్ గురించి తెలుసుకున్నారు. కాలనీలలో నెలకొన్న పలు రకాల సమస్యలను పరిష్కరిస్తామని స్థానికులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భండారి లేఔట్ సంక్షేమ సంఘం అధ్యక్షులు నరసింహారెడ్డి, ఉపాధ్యక్షులు నరసింహరాజు, సెక్రటరీ రవీంద్రబాబు, బాలరాజు, రోజా, కళ్యాణి, లక్ష్మి, రవి హనుమంతరావు, మేడ్చల్ జోన్ చీఫ్ ఇంజనీర్ కామేష్, మేడ్చల్ సర్కిల్ సూపరిండెంట్ ఇంజనీర్ రవికుమార్, కూకట్ పల్లి డివిజనల్ ఇంజనీర్ జనప్రియ, మియాపూర్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ హరికృష్ణ, నిజాంపేట్ అసిస్టెంట్ ఇంజనీర్ డి రాజు, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ రామచంద్రరావు, లైన్ ఇన్స్పెక్టర్ గోపాల్ , శ్రీనివాస్, రమేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

సంగారెడ్డి ఆగస్టు 23 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...



సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం గుంతపల్లి శివారులోని రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన. శనివారం చోటు చేసుకుంది. కొండాపూర్ ఎస్సై సోమేశ్వరి కథనం ప్రకారం. శంకర్పల్లి మండలం గాజుల గూడెం గ్రామానికి చెందిన రాములు (50) అనే వ్యక్తి బైక్ పై వెళుతుండగా వేగంగా వచ్చిన టిప్పర్ గుంతపల్లి శివారులో ఢీకొట్టింది. ఢీకొట్టడంతో రాములు అక్కడికక్కడే మృతి చెందాడు. గుంతపల్లి వాసులు కొండాపూర్ పీఎస్ కు ఫోన్ చేసి తెలపడంతో పోలీసులు వచ్చి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ప్రగతి దిశలో పయనం - దండుగుల స్వామి

-ప్రగతి నగర్ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఓ ప్రజానాయకుడి జీవన గాథ
-ప్రజల అభివృద్ధే ధ్యేయంగా నిరంతర కృషి
-తెలంగాణ ఉద్యమంలో పోరాట స్ఫూర్తి ప్రదర్శించిన నేత
-సేవలో వినయం, నాయకత్వంలో విలువైన మార్గదర్శనం
-ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టిన అభివృద్ధి కర్త
-ప్రతీ అడుగు ప్రజాసంక్షేమానికే అంకితం
-నిరంతరం ప్రజలతో మమేకమై పనిచేసే ప్రజానాయకుడు
-చిన్ననాటి నుండి ప్రజలతో అనుబంధం

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్ ఆగస్టు 23:

ప్రతి నాయకుడి ప్రస్థానంలో ఒక ఆరంభం ఉంటుంది. దండగుల స్వామి బాల్యం నుంచే ప్రజలతో కలసి ఉండటాన్ని ఇష్టపడ్డారు. చిన్న చిన్న సమస్యలకు సహాయం చేస్తూ, స్నేహితులకు, పొరుగువారికి అండగా నిలుస్తూ పెరిగారు. తనకు ఉన్న సానుభూతి గుణమే ఆయనను భవిష్యత్తులో ప్రజల మధ్య నిలబెట్టింది. "ఇతను మనవాడే" అనే భావన అప్పటినుంచే ప్రజల్లో పెరిగింది.

**తెలంగాణ ఉద్యమంలో తొలి అడుగులు**

తెలంగాణ కోసం పోరాటం మొదలైనప్పుడు ఆయన వెనుకడుగు వేయలేదు. వీధి వీధి తిరుగుతూ ఉద్యమంలో భాగమయ్యారు. ఆందోళనల్లో పాల్గొని అరెస్టులు కూడా ఎదుర్కొన్నారు. ఉద్యమ పోరాటంలో తన సోదరిని కూడా కోల్పోయారు. ఉద్యమ సమయంలో ఆయన చూపిన ధైర్యం, త్యాగం చూసి ప్రజలు మరింత దగ్గరయ్యారు.
"మన హక్కుల కోసం పోరాడేవాడు" అనే నమ్మకం స్థానిక ప్రజల లో ఏర్పడింది.

**ఉద్యమానంతరం సేవా మార్గం**

ఉద్యమం ముగిసిన తరువాత చాలామంది విశ్రాంతి తీసుకున్నా, స్వామి మాత్రం కొత్త పయనం మొదలుపెట్టారు. "ఇప్పుడే అసలు సేవ చేయాల్సిన సమయం వచ్చింది" అని నిర్ణయించుకున్నారు. ప్రజల కోసం, వార్డు కోసం, సమాజం కోసం అహర్నిశలు కృషి చేయాలని సంకల్పించారు. ఆ నిర్ణయం నేటికీ ఆయనను నడిపిస్తున్న శక్తిగా మారింది.

**ప్రజల మధ్యే జీవితం... ప్రజల కోసమే పయనం**

స్వామి జీవితం ప్రత్యేకం. అధికార పదవులు లేకున్నా ప్రజల గుండెల్లో స్థానం సంపాదించారు. తన ఇల్లు ఒక చిన్న ఆఫీసు లాంటిది. ప్రతి రోజు ఉదయం నుంచే ప్రజలు సమస్యలతో వస్తుంటారు. ఆయన వారిని కూర్చోబెట్టి వింటారు, పరిష్కార మార్గం చూపిస్తారు. "ప్రజలే నా కుటుంబం" అని ఆయన తరచూ చెబుతుంటారు.



**మౌలిక వసతుల కోసం కృషి...**

ప్రగతి నగర్ వార్డులో రోడ్లు దెబ్బతిన్నా, కాలువలు మూసుకుపోయినా, డ్రైనేజ్ పొంగినా ఆయన వెంటనే అక్కడికి చేరుతారు. సంబంధిత అధికారులను సంప్రదించి పనులు చేయిస్తారు. వీధి లైట్లు సరిగా వెలగకపోతే తక్షణమే చర్యలు తీసుకుంటారు. "మౌలిక వసతులు మెరుగుపడితేనే ప్రజలు సుఖంగా జీవిస్తారు" అనేది ఆయన విశ్వాసం.

**పరిశుభ్రత - పచ్చదనం పట్ల దృష్టి**

పరిశుభ్రతపై స్వామి ఎల్లప్పుడూ శ్రద్ధ చూపుతారు. కాలువలు శుభ్రం చేయకపోతే వెంటనే మున్సిపల్ సిబ్బందిని సమస్యను చేరవేసి పరిష్కారం దిశగా కృషి చేస్తారు.
"స్వచ్ఛమైన వీధులే ఆరోగ్యానికి పునాది" అని ఆయన చెబుతారు. మొక్కలు నాటే కార్యక్రమాల్లో ముందుండి పాల్గొంటారు. పచ్చదనం పెంచడం తన కల అని చెప్పుకొంటారు.

**మహిళల అభివృద్ధికి అంకితభావం... తన కర్తవ్యం**

మహిళలే సమాజానికి బలం అని ఆయన విశ్వాసం. స్వయం సహాయక సంఘాలకు సహాయం చేస్తూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి కృషి చేస్తానన్నారు.
వారికి శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు లక్ష్యం అన్నారు. మహిళల సమస్యలు విన్న వెంటనే స్పందిస్తారు. "మహిళలు బలంగా ఉంటే కుటుంబం బలంగా ఉంటుంది" అని ఆయన తరచూ చెబుతుంటారు.

**యువతకు దారి చూపే నాయకుడు...మార్గదర్శి**

యువతలో ఉన్న ప్రతిభను వెలికితీయడమే తన ధ్యేయమని స్వామి చెబుతారు. క్రీడా పోటీలకు ప్రోత్సాహం ఇస్తారు. చదువులో ముందుకు వెళ్ళేందుకు తన వంతు తోడ్పాటును అందించే ప్రయత్నం చేస్తానన్నారు. "యువతనే దేశ భవిష్యత్తు" అనేది ఆయన నమ్మకం.

**వృద్ధులు - చిన్నారుల పట్ల మమకారం**

పేద వృద్ధులకు పెన్షన్లు అందేలా కృషి చేస్తున్నానన్నారు. వృద్ధులు ఎదుర్కొనే సమస్యలను తనవిగా భావించి సహాయం చేయడానికి కృషి చేస్తానన్నారు. చిన్నారుల కోసం పాఠశాలల్లో సదుపాయాలు పెంచే ప్రయత్నం చేస్తున్నాం అన్నారు. పిల్లలకు స్కూల్ కిట్లు, క్రీడా సామగ్రి అందజేస్తున్నామని తెలిపారు.



**ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి...**

"ఆరోగ్యమే మహాభాగ్యం" అనే నమ్మకంతో ముందుకు సాగుతున్నానన్నారు. పలు వైద్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు నిర్వహించడంలో తన వంతు కృషి చేస్తున్నాను అన్నారు. ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నాను అని తెలిపారు. ఆరోగ్య సమస్యలపై ప్రజల్లో చైతన్యం పెంచే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు.

**భవిష్యత్ ప్రణాళికలు...**

ప్రగతి నగర్ లో వార్డులను ఆధునికంగా తీర్చిదిద్దాలని తన కల అన్నారు. డ్రైనేజ్ వ్యవస్థను పూర్తిగా ఆధునికీకరించాలని సంకల్పించామని, దీనికి తన ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళు న్నామన్నారు. ప్రజల కోసం కొత్త పార్కులు, ఆట స్థలాల కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

**స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు**

ప్రతి సందర్భంలో సామాజిక సేవా కార్యక్రమాలలో ముందుంటారు. రక్తదాన శిబిరాలు, ఉచిత వైద్య శిబిరాలు ఆయనకు సహజమైన పనులు. పేదలకు సహాయం అందించే పనిలో ఎల్లప్పుడూ ముందుంటారు. ప్రజల కష్టాలను తగ్గించడం తన ధ్యేయమని ఆయన అంటారు. "నాయకుడిగా కాకుండా సేవకుడిగా జీవించాలన్నదే తన ధ్యేయం".

**ప్రజల విశ్వాసమే ఆయుధం**

వార్డులో ఆయనపై ప్రజలకు అపారమైన విశ్వాసం. ఏ సమస్య వచ్చినా స్వామి ముందుంటారని ప్రజలకు తనపై నమ్మకం అన్నారు. "మా సమస్యలకు పరిష్కారం స్వామినే" అని ప్రజల నమ్మకం.ఆ విశ్వాసమే తనకు నిజమైన శక్తి. దండగుల స్వామి జీవితం ఒక సాధారణ మనిషి నుండి ప్రజానాయకుడిగా ఎదిగిన గాథ. ప్రజలతో కలసి జీవించడం, వారి కష్టాలను తనవిగా భావించడం ఆయన ప్రత్యేకత. ప్రగతి నగర్ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ ఆయన ముందుకు సాగుతున్నారు.ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే పేరు దండగుల స్వామి. ప్రజల విశ్వాసమే ఆయనకు శాశ్వత బలం.

# కాంగ్రెస్ అభివృద్ధిని చూసి ఓర్వలేక పోతున్నా బిఆర్ఎస్ నాయకులు

తుర్కపల్లి, ఆగష్టు 23 (తెలంగాణ పత్రిక)

ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చేస్తున్న అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ నాయకులు ఓర్వలేక పోతున్నారని కాంగ్రెస్ మండల మాజీ యూత్ అధ్యక్షుడు బాలు యాదవ్ అన్నారు. శనివారం తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లెబోయిన కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ములకలపల్లి గ్రామపంచాయతీని కనీవిని ఎరగని రీతిలో అన్ని విధాలుగా బీర్ల ఐలయ్య అభివృద్ధి చేశారని, శ్రీ



మల్లికార్జున స్వామి దేవాలయానికి 20 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు, కీమా తండా, బొజ్జ తండాకు 12 అంగన్వాడీ సెంటర్లు, జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్ కు ఐదు లక్షల రూపాయలతో ప్రహరీ గోడ, కీమా తండా, బోజ్జా తండాలో నీటి ఎద్దడి నివారణకు బోరు పాయింట్ మంజూరు చేశారని అన్నారు. గ్రామంలో బీర్ల ఐలయ్య అభివృద్ధిని చూసి ఓర్వలేక బీఆర్ఎస్ రోడ్ల మీదికి వస్తే నమ్మే ప్రజలు లేరని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోట బిక్షపతి ,బొడ్డు బాల నరసింహ, బానోతు వీరన్న, తునికి రాజు, గుండెబోయిన రమేష్, జిట్ట రాజు, సిల్వేరు నాగరాజు, సిల్వేరు స్వామి, కసిర బోయిన మల్లేష్, గుండెబోయిన భరత్, వల్లపు వేణుగోపాల్, మల్లెబోయిన దయాకర్ బానోతు చింటూ, రాసాల జీవన్ యాదవ్ పాల్గొన్నారు.

# స్థానిక సమస్యలు తీరేంతవరకు పోరాడుతాం

-బీజేపీ మండల అధ్యక్షుడు సౌల్ల క్రాంతి కుమార్

ముస్తాబాద్ ఆగష్టు 23(తెలంగాణ పత్రిక)

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు ఆదేశానుసారం ముస్తాబాద్ మండల అధ్యక్షుడు సౌల్ల క్రాంతికుమార్ అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల నియమావళి కార్యక్రమాల్లో భాగంగా స్థానిక సమస్యల పట్ల ర్యాలీ నిర్వహించి ఎమ్మార్వో కి వినతిపత్రం అందించారు.ఈ ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్లమెంట్ కో కన్వీనర్ మాజీ మున్సిపల్ చైర్మెన్ ఆడెపు రవీందర్ హాజరై సమస్యలపై వివరించారు. ఈ సందర్భంగా సౌల్ల క్రాంతి మాట్లాడుతూ మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి నిర్మిస్తామని కాలక్షేపం చేస్తున్నారని దాన్ని వెంటనే నిర్మించాలని అన్నారు.డిగ్రీ కాలేజ్ ని మంజూరు చేస్తామని చెప్పి కాలక్షేపం చేస్తున్న నాయకులు కళాశాలను మంజూరు చేయాలని అన్నారు. ఎక్కడపడితే అక్కడ రోడ్డు తవ్వి అలాగే



వదిలేస్తున్నారని అట్టి రోడ్డును యధావిధిగా చేయాలని,రైతులకు చేరవలసిన యూరియా గురించి లెక్కలు చెప్పకుండా కేంద్ర ప్రభుత్వంపై నిందలు మోపుతున్నారని రైతులకు పూర్తి వివరాలు తెలపాలని అన్నారు.ఈ ఇట్టి కార్యక్రమం లో మండల ప్రధానకార్యదర్శులు ఎదునూరి గోపికృష్ణ,బుచ్చేల్లి మహేశ్వరీ,జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మీస సంజీవ్,కరెడ్ల మల్లారెడ్డి,చిట్టినేని శ్రీనివాస్ రావు,కరెడ్ల రమేష్ రెడ్డి,బాధ నరేష్,మెంగని మహేందర్,మండల ఉపాధ్యక్షులు గుండవేని తిరుపతి,కాసోడి రమేష్,బెదుర ప్రశాంత్,కార్యదర్శి నర్ర ప్రశాంత్ రెడ్డి,వరి వెంకటేష్,మీస శంకర్,పద్మ,ఒరగంటి సత్యం,పప్పుల శ్రీకాంత్,బుర్ర శ్రీను,మహేందర్,అజయ్, కనకయ్య,మరియు బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇంచార్జిలు,భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# శాంతియుత వాతావరణం లో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలి

-సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలపై స్పందించవద్దు.
-డీజే లకు అనుమతులు లేవు.
-గణపతి మండప నిర్వాహక సభ్యులతో సమావేశం
-వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి : పోలీస్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్
-వేములవాడ రూరల్ ఎస్సై అంజయ్య

వేములవాడ రూరల్,ఆగస్టు,23, తెలంగాణ పత్రిక.





వేములవాడ రూరల్ మండల పరిధిలో గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని గణేష్ మండప నిర్వాహకుల తో సమావేశం నిర్వహించడం జరిగింది అని వేములవాడ రూరల్ ఎస్ ఐ అంజయ్య తెలిపార. ఈ సందర్భంగా వేములవాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.ప్రతి పండుగ ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరుపుకోవాలని సదుద్దేశంతో ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకునే వారు అన్ని వివరాలతో సంబంధిత పోలీస్ స్టేషన్లో సంప్రదించి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు. నమోదు చేసుకున్న వాటి వివరాల ఆధారంగా ఆన్లైన్ చేయడం విగ్రహాలకు జియో ట్యాగింగ్ చేయడం చేస్తామని, నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంతరాలు జరగకుండా శోభయత్ర సాఫీగా సాగేలా పర్యవేక్షిస్తామన్నారు. గణపతి మండపాల వద్ద జరిగే కార్యక్రమాలకు బాధ్యత వహిస్తూ ప్రతి ఒక్క గణపతి మండప కమిటీ అధ్యక్షుడు ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాలి.గణేష్ మండపాల వద్ద నిర్మాణ కమిటీలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి నిరంతర నిఘా ఉంటుంది. 24-7 నిరంతరం ప్రతి విగ్రహం వద్ద ఇద్దరు తప్పనిసరిగా ఉండాలి. పాయింట్ బుక్ ఏర్పాటు చేస్తాం, బ్లూ క్లోట్స్, పెట్రో కార్ వారు చెక్ చేయడం జరుగుతుంది అన్నారు. మండపాల పేరుతో ఎలాంటి లక్కీ డ్రాలు నిర్వహించకూడదు. అలాగే జూదాన్ని నిర్వహించరాదు. బలవంతపు చందాలు తీసుకోరాదు.గణేశుని మండపాల వద్దకు మద్యం సేవించి రాకుండా కమిటీ నిర్వాహకులు చూసుకోవాలి.ప్రతి మండపం వారు ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించకూడదు. తప్పనిసరిగా విద్యుత్ శాఖ వారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి, అనుమతి లేకుండా మండపాలకు విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేయకూడదు. విద్యుత్ కనెక్షన్లు, లైట్ల ఏర్పాటుకు నాణ్యమైన వైర్లను, పరికరాలను వినియోగించాలి మరియు ప్రమాదము జరగకుండా చూసుకోవాలి. విద్యుత్ షార్ట్ సర్క్యూట్, అగ్ని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ట్రాఫిక్ కు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలన్నారు. విగ్రహాలు ఏర్పాటు చేసే ప్రాంతాల చుట్టూ ప్రక్కల నిమజ్జనం వెళ్లే దారులలో ఎలాంటి ఇబ్బందులు కలగాకుండా ఉండేలాగా ముందుగానే చూసుకోవాలి. కొంతమంది సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారాలు పుకార్లు ఇతరుల మనోభావాలు దెబ్బతినేలా పోస్టులు పెట్టే అవకాశం ఉందని ప్రజలు వాటి పోస్టులను చూసి సంయమనం పాటించాలని, నిజామా ,అబద్ధమా అని స్థానిక పోలీస్ వారిని అడిగి తెలుకోవాలని అన్నారు. ఏలాంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే డయాల్ 100 లేదా స్థానిక పోలీసులను సంప్రదించాలని సూచించారు.సోషల్ మీడియా లో అసత్య ప్రచారాలు చేసి మత ఘర్షణలు జరిగేలాగా లా అండ్ ఆర్డర్ సమస్య కు కారణం అయితే అట్టి వారి పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని హెచ్చరించారు.గణేష్ నిమజ్జనంతో పాటు, మిలన్ -ఉన్ -నబి పండుగలు రావడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా పోలీసులు సూచించిన నిబంధనలు కచ్చితంగా పాటించాలని శోభాయాత్ర సమయంలో పోలీస్ వారికీ శాంతి కమిటీ సభ్యులు సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో వేములవాడ రూరల్ గణేష్ మండప నిర్వాహకులు పాల్గొన్నారు.

# ప్రజలు పండగలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

-గణేష్ నవరాత్రుల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులందరూ పటిష్టమైన చర్యలు చేపట్టాలి
-శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
-నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఆగస్టు 23 (తెలంగాణ పత్రిక)






కొత్తగూడెం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఎస్పీ రోహిత్ రాజ్ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ ప్రతీ కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు.కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు.పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.రాబోయే గణేష్ నవరాత్రుల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను చేయాలని సూచించారు.గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో నియమ నిబంధనలను గురించి వివరించి వాటిని పాటించేలా చేయాలని తెలిపారు.శోభాయాత్ర సమయాలలో డీజేలు పెట్టడం,టపాసులు కాల్చడం వంటివి నిషేధమని గణేష్ ఉత్సవ్ కమిటీ వారికి తెలియజేయాలని సూచించారు.సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలగకుండా శోభాయాత్ర సమయంలో పకడ్బందీగా ట్రాఫిక్ నియంత్రణ ఏర్పాట్లను చేయాలని తెలిపారు.అనంతరం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో పెండింగ్లో ఉన్న పలు కేసుల వివరాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.గంజాయి వంటి మత్తు పదార్ధాలు,మట్కా,జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు.సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి ప్రజలలో అవగాహన కల్పించి తమ తమ నివాస ప్రాంతాల్లో మరియు వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చేయాలని తెలిపారు.ప్రాపర్టీ కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు.సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు.జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి,భాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలని సూచించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు.మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను,మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి మరియు జిల్లాలోని సిఐలు,ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# స్థలాలు కోల్పోతున్న నిర్వాసితుల త్యాగం మరువలేనిది

-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
-6 కోట్లతో రోడ్డు వెడల్పు పనులకు శంకుస్థాపన

వేములవాడ, ఆగస్ట్, 23, తెలంగాణ పత్రిక.



వేములవాడ పట్టణ ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న వేములవాడ పట్టణంలో రోడ్డు వెడల్పు పనులకు ఆదివారం శంకుస్థాపన చేయడం జరుగుతుందని అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.శనివారం వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ వేములవాడ పట్టణ ప్రజలు, రాజన్న భక్తులు ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న రోడ్డు వెడల్పు పనులు ప్రారంభం కానున్నట్లు తెలిపారు. రోడ్డు వెడల్పులో స్థలాలు కోల్పోయిన నిర్వాసితుల త్యాగం మరువలేనిదని వారి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తుందని వారికి ఇప్పటికే 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించడం జరిగిందని తెలిపారు..రాజన్న ఆలయ అభివృద్ధితో పాటు వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని పేర్కొన్నారు. గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మిదిగా శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. మూలవాగులో గుడి చెరువులో మురికి నీరు కలవకుండా సుమారు తొమ్మిది కోట్లతో ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం జరుగుతుందన్నారు. వేములవాడ పట్టణాన్ని టెంపుల్ సిటీగా అభివృద్ధి చేస్తామని రాజన్న భక్తులు ప్రజలు వేములవాడ పట్టణంలో దిగగానే ఒక ఆహ్లాదకరమైన వాతావరణం వారికి కనిపించేలా అభివృద్ధి చేస్తానని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, 10 సంవత్సరాలుగా ప్రజలు ఎదురుచూస్తున్న ఇందిరమ్మ ఇల్లు నూతన రేషన్ కార్డుల మంజూరు సన్న బియ్యం పంపిణీ వంటి అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్నామన్నారు. వేములవాడ పట్టణ పరిధిలో అడుగు స్థలం లేని సుమారు 144 మందికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందని త్వరలోనే మిగతా వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో కాగితాలకు అభివృద్ధి పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పనులను ప్రారంభం చేయడం జరుగుతుందని తెలిపారు. వేములవాడ పట్టణ రాజన్న ఆలయ అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

# కూకట్పల్లి చిన్నారి హత్యపై నిర్భయ ఆర్గనైజేషన్ తీవ్ర ఆగ్రహం

భద్రాద్రి కొత్తగూడెం క్రైం ఆగస్టు 23 ( తెలంగాణ పత్రిక)



కూకట్పల్లి లో 10 సంవత్సరాల సహస్ర అనే చిన్నారిని అమానుషంగా హత్య చేసిన ఘటనపై రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. నిర్భయ ఆర్గనైజేషన్ అధ్యక్షురాలు, న్యాయవాది మల్లెల ఉషారాణి మాట్లాడుతూ, ఈ దారుణానికి పాల్పడిన బాలుడిని కఠినంగా శిక్షించాలని, ఇటువంటి కేసులు భవిష్యత్తులో పునరావృతం కాకుండా తక్షణమే న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. "ఐదు రోజులుగా తెలంగాణ ప్రజలకు నిద్ర లేకుండా చేసిన ఈ సంఘటనలో నిందితుడు బ్యాట్ కోసం వెళ్లాను అనే పేరుతో పోలీసులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశాడు. కానీ ఇలాంటి క్రూరమైన నేరాలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించడం ద్వారానే సమాజానికి బలమైన సందేశం వెళుతుంది," అని ఆమె తెలిపారు. అలాగే తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను చిన్నప్పటి నుండి గమనిస్తూ, వారు ఫోన్ల వినియోగం, స్కూల్ మరియు సమాజంలో ఎలా ఉంటున్నారో క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని సూచించారు. "పిల్లలను కష్టపడి చదివించి మంచి పేరు, ప్రఖ్యాతులు తెచ్చుకునేలా తీర్చిదిద్దకపోతే, ఇటువంటి ఘటనలకు పాల్పడే ప్రమాదం ఉంది," అని ఉషారాణి హెచ్చరించారు.

## శ్రీ గ్రీన్ వుడ్ లో ఘనంగా ఓటు హక్కుపై అవగాహన

రాయికల్ ఆగస్టు 23 (తెలంగాణ ప్రతిక):




జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రంలోని శ్రీ గ్రీన్ వుడ్ పాఠశాలలో ఓటు హక్కు వినియోగం మరియు ప్రాముఖ్యత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పిల్లలు ఐదో తరగతి నుండి పదవ తరగతి వరకు ప్రతి ఒక్కరు ఓటు వేసి తమ అభిప్రాయాలను తెలిపారు. బ్యాలెట్ బాక్సులు, ఓటు వేసే విధానం విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మిట్టపల్లి మహేష్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణలో మరియు ప్రజాస్వామ్యాన్ని ముందుకు తీసుకోవడంలో ప్రతి ఒక్కరు వేసే ఓటు ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుంటుందని. యువత రాజకీయాల్లోకి రావాలని మారుతున్న కాలంలో సేవ చేయాలనే ఉద్దేశం ఉన్న ప్రతి ఒక్కరు కూడా రాజకీయాల్లో రాణించాలని దానికి పునాది విద్యార్థి భవిష్యత్తు నుంచి వస్తుందని తెలిపారు. దీనిలో స్టూడెంట్ ఎలక్షన్లో భాగంగా మొదటి స్థానంలో కాకర వినీస్ రెడ్డి రెండవ స్థానంలో జోగుల రాము నిలిచారు. వీరికి నియామక పత్రాలు అందించి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కాకర శ్రీనివాస్ రెడ్డి హెడ్మాస్టర్ రాజేష్ ఉపాధ్యాయులు, టీచర్స్, పిల్లలు పాల్గొన్నారు

## మండల ఆర్యవైశ్యుల అన్నదానం

దేవరుప్పుల, ఆగస్టు 23 (తెలంగాణ పత్రిక):



మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమావాస్యను పురస్కరించుకొని శనివారం దేవరుప్పులలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు ఇరుకుల శ్రీనివాస్ మాట్లాడుతూ అన్ని దానముల కంటే అన్నదానం గొప్పదని ప్రతి అమావాస్యనం పురస్కరించుకొని దేవరుప్పుల లో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఇరుకుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వనమాల శ్రీనివాస్, కోశాధికారి యామ సంతోష్ కుమార్, మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులు బుక్క రామయ్య, బెలిదే నరసయ్య, గజ్జి సోమయ్య, శ్రీరంగం నరసయ్య, శ్రీరంగం సందీప్, మాశెట్టి గౌతం, వనమాల సురేష్, జూలకంటి మల్లికార్జున్, బుక్క శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మెగాస్టార్ జన్మదిన వేడుక

-ముఖ్యఅతిథిగా హాజరైన శివసేన పార్టీ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు డాక్టర్ గణేష్ గౌటే

తెలంగాణ పత్రిక ఆగస్టు 23




మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా ప్రసాద్ ల్యాబ్ లో చిరంజీవి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సినీ హీరో మాజీ రాష్ట్ర కార్మిక మంత్రి బాబూమోహన్ శివసేన పార్టీ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు గ్రేటర్ హైదరాబాద్ అద్యక్షుడు డాక్టర్ గణేష్ గౌటే హాతవిధీ సినిమా హీరోయిన్ లిల్లీ మధుమిత లక్మన్ సుధాకర్ శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు అనంతరం వారు త్రిశంకి ని సినిమా టైటిల్ లాంచింగ్ లో పాల్గొని చిరంజీవి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు అనంతరం డాక్టర్ గణేష్ మాట్లాడుతూ పద్మ భూషణ్ పద్మ విభూషణ్ డాక్టరేట్ మెగాస్టార్ బ్లెడ్ బ్యాంక్ ఏర్పాటు చేసి కొన్ని లక్షల మంది ప్రాణాలు కాపాడటం జరుగుతుందని తెలిపారు మెగాస్టార్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆ భగవంతుడిని కోరుకుంటున్నట్లు గణేష్ తెలిపారు ఈ కార్యక్రమంలో చిరంజీవి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్



**తుర్కపల్లి, ఆగస్టు 23 (తెలంగాణ పత్రిక)**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శనివారం తుర్కపల్లి మండలం తిరుమలపురం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. గ్రామంలో ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని ఎంపీడీవో లెంకల గీతారెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు నిర్మాణ పనులు జరిగినంతవరకు ఫోటోలు కాప్చర్ పూర్తి చేశారా లబ్ధిదారులకు వాళ్ళ ఎకౌంట్లో డబ్బులు జమ అయ్యాయా అని అడిగి తెలుసుకున్నారు. బేస్మెంట్ లెవెల్ పూర్తయిన వారికి ప్రతి సోమవారం లక్ష రూపాయలు వారి ఖాతాలో జమవుతాయని తెలిపారు. గ్రామంలో రెండు ఇండ్ల లబ్ధిదారుల పేర్లు తప్పు పడ్డాయని తెలపడంతో వెంటనే కరప్షన్ చేసి ఇవ్వాలని సంబంధిత అధికారులను కోరారు. లబ్ధిదారులందరూ త్వరగా ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు పూర్తిచేసుకుని గృహప్రవేశాలు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, ఎంపీఓ వెంకటేశ్వర్లు, హౌసింగ్ ఏఈ నరేష్, పంచాయతీ కార్యదర్శి జ్యోతి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వంగ నారాయణరెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ దొంకెన వెంకటేష్, మాజీ ఉపసర్పంచ్ సముద్రాల వెంకటేష్, వంగ కరుణాకర్ రెడ్డి, చాడ కరుణాకర్ రెడ్డి ,వట్టిపల్లి కృష్ణ, రత్నాల చంద్రశేఖర్, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మోటివేషన్ మరియు మాదకద్రవ్యాల అవగాహన కార్యక్రమం



**నేరేడుచర్ల: ఆగస్టు 23 తెలంగాణ పత్రిక**

శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులకు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ నేరేడుచర్ల హరివిల్లు క్లబ్ ఆధ్వర్యంలో మోటివేషన్ మరియు మాదకద్రవ్యాల పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ ట్రైనర్ పోలిశెట్టి శ్రీధర్ ప్రతి విద్యార్థి కి విద్యార్థి దశ అనేది చాలా ముఖ్యమైనది ఇప్పుడు వారు లక్ష్యాలు పెట్టుకొని దానిని సాధించే విధంగా సమయాన్ని అనుసరించు లక్ష్యాలు సాధించాలని విద్యార్థిని విద్యార్థులకు మోటివేట్ చేయడం జరిగింది. దీనితోపాటు ఇంపాక్ట్ నారీసెల్ రీజనల్ డైరెక్టర్ యాంటీ డ్రగ్ సోల్జర్ అయినా వీరవెల్లి శ్రీలత మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పిస్తూ విద్యార్థులకు అందుబాటులో చాక్లెట్లు బిస్కెట్లు ఐస్ క్రీమ్ ల రూపంలో వస్తున్నాయి కాబట్టి జాగ్రత్తగా ఉండాలని మాదకద్రవ్యాలకు అలవాటు పడకండి మాదక ద్రవ్యాలు వద్దు జీవితం ముద్దు అని చెప్పడం జరిగింది తెలంగాణ ప్రభుత్వం మాదక దవ్యాల ప్రతిజ్ఞను చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి నేరేడుచర్ల ఎస్సై రవీంద్ర నాయక్ ముఖ్య అతిథిగా వచ్చారు.శ్రీవాణి స్కూల్ ప్రిన్సిపాల్ ఎంబీఏ సీతారాం రెడ్డి గారు, ప్రధానోపాధ్యాయులు వెంకటాచారి, పిఇటి శ్రవణ్ ఇతర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## ఆగస్టు 29న ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహణ

**-జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్**

**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు 23 ( తెలంగాణ పత్రిక)**



ఆగస్టు 29న ఉదయం 11 గంటలకు ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్య పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని, ఆసక్తి అర్హత గల అభ్యర్థులు హాజరుకావాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి లో ఖాళీగా ఉన్న 2 సివిల్ సర్జన్ స్పెషలిస్ట్ (1 గైనకాలజిస్ట్, 1 ఆర్థోపెడిక్స్) మంథని సామాజిక ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న 1 గైనకాలజిస్ట్ పోస్టు, సుల్తానాబాద్ లో ఖాళీగా ఉన్న 1 పిడియాట్రీషియన్ పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేసేందుకు ఆగస్టు 29న జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని అన్నారు. ఆసక్తి గల వైద్యులు తమ యొక్క దరఖాస్తు బయోడేటా తో పాటు అన్ని విద్యార్హతల ఒరిజినల్ సర్టిఫికెట్ల తో పాటు జిరాక్స్ ప్రతులు ఒక సెట్ తో హాజరు కావాలని, సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులకు నెలకు లక్ష రూపాయల వేతనం ఉంటుందని , ఇతర వివరాలకు 8499061999, 9491481481 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# స్వచ్ఛంద సంస్థ.. స్వచ్ఛందంగా పని చేయాలి.

**-వృద్ధుల సంరక్షణ బాధ్యత వారసులదే**

**-న్యాయ సహాయం కోసం లాయర్ల ఏర్పాటు**

**-జిల్లా ప్రధాన న్యాయమూర్తి రత్న పద్మావతి**

**రాయికల్ ఆగష్టు 23(తెలంగాణ ప్రతిక):**





వయోవృద్ధుల సంరక్షణ కోసం ఏర్పాటుచేసిన స్వచ్ఛంద సంస్థ ..స్వచ్ఛందంగా పనిచేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి రత్న పద్మావతి అన్నారు. ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలోని నివేదిత వృద్ధాశ్రమాన్ని సందర్శించి ప్రభుత్వ చట్టాలపై, వయోవృద్ధుల సంరక్షణ పథకాలపై అవగాహన సదస్సును శనివారం నిర్వహించారు.వృద్ధాశ్రమంలోని వంటశాలను,వసతి గదులను, డైనింగ్ హాలును,స్టోర్ రూమ్,పరిసరాలను పరిశీలించి తగు సూచనలు,సలహాలు అందించి వృద్ధుల సమస్యలను అడిగి తెలుసుకొని పండ్లు పంపిణీ చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ పలువులు జడ్జిలు మాట్లాడుతూ అందరూ ఉండి కూడా తమ వారిని అనాధాశ్రమంలో ఉంచడం సరైన పద్ధతి కాదని వృద్ధ తల్లిదండ్రులను పిల్లలు ప్రేమతో చూసుకోవాలన్నారు. అనాధాశ్రమంలో ఉన్న వృద్ధులకు తమ వారసుల ద్వారా ఇబ్బందులు ఎదుర్కొనే వారికి న్యాయ సహాయం కోసం వారానికి ఒక్కసారి ఆశ్రమానికి లాయర్లు అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేస్తామని న్యాయసేవాధికార సంస్థ నిరంతరం పనిచేస్తుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వ వయోవృద్ధుల సంరక్షణ చట్టాలున్నాయని తల్లిదండ్రుల పేరట ఉన్న ఆస్తిని వారసులు తీసుకొని సంరక్షణలో నిర్లక్ష్యం చేస్తే స్థానిక తహసిల్దార్,ఆర్డీవోకు ఫిర్యాదు చేస్తే సంరక్షణ ఖర్చులతో పాటు వారసుల వద్ద నుండి ఆస్తిని తిరిగి తీసుకునే హక్కు ఉందన్నారు.స్థానికంగా సమస్య పరిష్కారం కాకుంటే న్యాయ సేవ అధికార సంస్థకు దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు.సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని అందరికీ న్యాయం చేస్తామని అన్నారు.లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100,తదితర అంశాలను వివరించారు. ఆశ్రమంలో మెరుగైన వసతులు,పరిసరాల పరిశుభ్ర వంటి వాటిపైన దృష్టి సారించి సౌకర్యాలు కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయమూర్తులు సుగాలి నారాయణ,సీనియర్ సివిల్ జడ్జ్,న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కే.వెంకట మల్లిక్ సుబ్రహ్మణ్య శర్మ,ప్రిన్సిపల్ జూనియర్స్ సివిల్ జడ్జ ఆర్.లావణ్య,రెండో వ తరగతి న్యాయమూర్తులు గంప కరుణాకర్,ఏజిపి ఓం ప్రకాష్,లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ చంద్ర మోహన్,సతీష్,విజయ్ కృష్ణ,డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ నరేష్,తహసిల్దార్ ఉదయ్ కుమార్, సిడిపిఓ వరలక్ష్మి,ఏఎస్ఐ దేవేందర్,అడ్వకేట్ లు చిట్యాల నిఖిల్, గుగ్గిళ్ళ రాజేందర్,మచ్చ శేఖర్, సింగిల్ విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,మాజీ ఎంపీపీ కాటిపెల్లి గంగారెడ్డి,మాజీ ఎంపీటీసీ కొమ్ముల రాధ ఆదిరెడ్డి,నాయకులు నీరటి శ్రీనివాస్,ఆశ్రమ నిర్వాహకులు భరత్ రెడ్డి, మహిపాల్,వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**-జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఆగస్టు 23 తెలంగాణ పత్రిక**





కొత్తగూడెం : ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ తెలిపారు. శనివారం ఐడిఓసీ కార్యాలయంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల నిర్వహణ, నిమజ్జన ఏర్పాట్లపై రెవెన్యూ, పోలీస్, పంచాయతి రాజ్, అగ్నిమాపక, విద్యుత్, మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించడానికి పకడ్బందీ చర్యలు తీసుకావాలని అన్నారు. అన్ని గణేష్ మండపాలను తప్పని సరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చెప్పారు, వివిధ శాఖల మధ్య సమన్వయం కోసం ముందస్తుగా గణేష్ మండలి నిర్వాహకులు పూర్తి వివరాలు అందించాలని, ఇది ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, మండల స్థాయిలో గణేష్ ఉత్సవాల నిర్వహణపై పోలీస్, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు మొదటి రోజు నుండి నిమజ్జనం వరకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రశాంత వాతావరణంలో అవాంఛనీయ సంఘటనలు తావు లేకుండా నిర్వహించాలని చెప్పారు. మండపాలకు విద్యుత్ ఏర్పాటుకు తప్పని సరిగా విద్యుత్ శాఖ నుండి అనుమతి తీసుకోవాలని చెప్పారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రక్షణ చర్యలుపై విద్యుత్ అధికారులు మండపాల్లో ఆడిట్ నిర్వహించాలని చెప్పారు. విద్యుత్ తీగలకు తగల కుండా ఎత్తు తక్కువ ఉండే విగ్రహాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. మండపాల్లో మైక్ ఏర్పాటుకు పోలీస్ శాఖ అనుమతి తీసుకోవాలని చెప్పారు. మన జిల్లా నుండే కాకుండా ఇతర జిల్లాల నుండి నిమజ్జనానికి విగ్రహాలు వచ్చే అవకాశం ఉన్నందున యంత్రాంగం సూచించిన ప్రాంతాల్లో మాత్రమే అత్యంత భద్రత మధ్య నిమజ్జన కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు. గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ప్రణాళికరూపొందించుకోవాలని, గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని చెప్పారు. నిమజ్జనం రూట్ లో అవసరమైన రోడ్డు మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. వినాయక నిమజ్జనానికి వినియోగించే వాహనాలను ముందస్తుగా రవాణాశాఖ అధికారి నుండి ధ్రువీకరణ తీసుకోవాలని చెప్పారు. ప్రతి గణేష్ మండపం వద్ద అవసరమైన మేర బందోబస్తు ఏర్పాటు చేయాలని, గణేష్ నిమజ్జనం సజావుగా జరిగే విధంగా కట్టు దిట్టమైన భద్రత వ్యవస్థ ఏర్పాట్లుచేయాలని కలెక్టర్ సూచించారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా భక్తిపాటలు మాత్రమే వినిపించాలని, మతాలు, వర్గాల మనోభావాలను గౌరవించాలని చెప్పారు. అధికారులు ఉత్సవ కమిటీ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని, గణేష్ ఉత్సవాలు, నిమజ్జనం సందర్భంగా ఎలాంటి రెచ్చగొట్టే అంశాల జోలికి వెళ్లవద్దని, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా జిల్లా యంత్రాంగానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా క్రేన్లు వినియోగించాలని, గణేష్ నిమజ్జనం జరిగే ప్రదేశాలలో గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల సహకారంతో కలిసికట్టుగా పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని చెప్పారు. భక్తులకు అందించే స్వామి వారి ప్రసాదాలకు ప్లాస్టిక్ వస్తువులు వినియోగించొద్దని పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని చెప్పారు. వ్యర్థాలు వేసేందుకు డస్ట్ బిన్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులను పూజించాలని, రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసే విగ్రహాలు పర్యావణానికి హాని కలిగిస్తాయన్నారు. కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో ఉచిత మట్టిగణపతులు పంపిణీ చేయనున్నామని, ప్రజలు మట్టి విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో ఎస్పీ రోహిత్ రాజ్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాళ్ శ్రేష్ఠ, ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్,అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ శ్రీమతి విద్యా చందన,డిపిఓ చంద్రమౌళి,డీఎంహెచ్ఓ విజయలక్ష్మి, మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్, కొత్తగూడెం, ఆర్డీవో మధు,మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు...ఈ సమావేశంలో కొత్తగూడెం గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి దారా రమేష్, కోశాధికారి వందనపు శ్రీధర్, జి. సత్యనారాయణ, కొల్లు పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బిఎల్ఆర్ సారు మీరైనా మా రోడ్డు పై కనికరం చూపండి

**-రైతుల సొంత ఖర్చులతో రోడ్డు కు ఇరువైపులా కంపచెట్లు తొలగింపు**

**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఆగస్టు 23:**



రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంప చెట్లను ప్రతి సంవత్సరం సొంత ఖర్చులతో తొలగించుకుంటున్న పాములపాడు రైతన్నలు బాటసారిలు...మాడుగులపల్లి మండలం పాములపహాడ్ నుండి కొప్పోలు వరకు రోడ్డు మార్గం నిత్యం ప్రయాణికులు బాటసారులు రైతులు తిరిగే మార్గంలో ఎప్పుడు కంపచెట్లతో ప్రమాదకరంగా మారిన రోడ్డు ను తెలంగాణ రాష్ట్రం రాకముందు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి సహకారంతో మాలి పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో రోడ్డుకు,నల్లవాగు పైన బ్రిడ్జి సిసి రోడ్డు మరమ్మతులు చేయించారు.బారీ వరద ప్రవాహం పెరగడంతో ఆనాడు నిర్మించిన బ్రిడ్జి నేడు శిధిలావస్థకు చేరింది.నాటి నుండి నేటి వరకు పాములపాడు కొప్పుల్ రోడ్డు గురించి అధికారులు ,ప్రజాప్రతినిధులు స్పందించి పట్టించుకున్న దాఖలు లేవు. కొన్ని సంవత్సరాలుగా రోడ్డు కు ఇరువైపులా దట్టమైన కంప చెట్లు పెరిగి ప్రమాదకరంగా మారడంతో అనేకసార్లు అధికారుల , ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లిన ప్రయోజనం శూన్యంగా మారింది.ప్రతి సంవత్సరం రైతులు తమ సొంత ఖర్చులతో కంప చెట్లు తొలగించుకున్న దుస్థితి ఏర్పడింది.గత ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులు రోడ్లు మంజూరు అయిందని కొబ్బరికాయ కొట్టడం వెళ్లిపోవడమే... రోడ్డు పనులు ప్రారంభించిన దాఖలు లేవు...ప్రభుత్వాలు ఏర్పడినప్పుడల్లా రోడ్డు మంజూరు చేస్తున్నారు పనులు మాత్రం చేయడం లేదు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పాములపహాడ్ నుండి కొప్పోలు వరకు సుమారు నాలుగున్నర కిలోమీటర్లకు గాను రెండున్నర కోట్లు మంజూరు అయిందని అనేక సార్లు పేపర్లలో వార్తలు ప్రచూరించడం తప్ప రోడ్డుకు నేటి వరకు ఎలాంటి పనులు చేపట్టలేదు.మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సారు తక్షణమే స్పందించి ప్రత్యేక చొరవ తీసుకొని శిధిలావస్థకు చేరిన బ్రిడ్జి,రోడ్డు పనులు ప్రారంభించాలని రైతులు కోరారు.ఈ కార్యక్రమంలో రైతులు సబ్బు మహేందర్ రెడ్డి, సబ్బు శ్రీనివాసరెడ్డి దామెర్ల బిక్షం , అలుగునూరి ఈదయ్య, గూడెపూరి లక్ష్మీనర్సు, దొమ్మాటి సైదులు, బంటు సైదులు , దామెర్ల శ్రీను, దొమ్మాటి శ్రీరాములు, మల్లయ్య, జానకి రాములు, నాగేశ్వరరావు, బంటు సరోజ, బంటు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# కోటగిరిలో మెగా ఆరోగ్య శిబిరం

**-కోనేరు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో....**

**కోటగిరి తెలంగాణ పత్రిక ఆగస్టు 23.**

కోటగిరి మండల కేంద్రంలో కోనేరు చారిటబుల్ ట్రస్ట్లో ఆధ్వర్యంలో మెగా ఆరోగ్య వైద్య శిబిరాన్ని ట్రస్ట్ నిర్వాహకులు ఎన్నారై కోనేరు శశాంక్ ప్రారంభించారు. పేద ప్రజలకు మెరుగైన వైద్యం సేవలు అందించడమే కోనేరు చారిటబుల్ ట్రస్ట్ లక్ష్యం అని శశాంక్ పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలోని కోనేరు చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో ఉచిత మెగా ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మెడికవర్ హాస్పిటల్ వైద్య నిపుణుల సహకారంతో రోగులకు వైద్య పరీక్షలు చేసి సేవలు అందించారు. మహిళలు, వృద్ధులకు మొత్తం 200 మంది పేషెంట్లకు మెడికవర్ హాస్పిటల్ దాక్టర్లచే ఆరోగ్య పరీక్షలు నిర్వహించి కోనేరు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోనేరు శశాంక్ మాట్లాడుతూ... ఈ ఈ వైద్య శిబిరం తరహాలోనే బాన్సువాడ నియోజకవర్గంలోని ప్రతి మండల కేంద్రంలో ఒక మెగా హెల్త్ క్యాంప్ నిర్వహిస్తామని



ఎన్ఆర్ఐ కోనేరు శశాంక్ అన్నారు. నియోజకవర్గంలో చాలామంది పేదలు మెరుగైన వైద్య సేవలకు దూరంగా ఉన్నారని స్థానికంగా ఉండే ప్రథమ చికిత్సలయాల్లోనే చికిత్సలు తీసుకొని జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కార్పొరేట్ స్థాయి వైద్యులతో వారికి పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి ఆరోగ్య శ్రీ పథకంలో భాగంగా ఉచితంగా వైద్య సేవలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కోనేరు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ వైద్య శిబిరానికి సహకరించిన



మెడికవర్ హాస్పిటల్ మేనేజ్మెంట్, వైద్యులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. స్థానికంగా ఉండి వైద్య శిబిరాన్ని విజయవంతం చేసిన బిజెపి కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఏముల నవీన్, రుద్రూర్ మండల అధ్యక్షులు హరి, పోతంగల్ మండలం మాజీ అధ్యక్షులు ప్రకాష్ పటేల్, సున్నం సాయిలు,స్థానిక నాయకులు పుల్లెల మోహన్ రావు, శ్యామల కులకర్ని , నాగేల్లి శ్రీనివాస్, వడ్ల శ్యామ్, వల్లభాపూర్ గంగాధర్,రాంపూర్ సాయిలు,లింగాపూర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రేగ కాంతారావు స్టైలే వేరు

**-బీఆర్ఎస్ బలోపేతానికి ప్రత్యర్థుల ఊహకందని ఎత్తుగడలు**
**-వేరే పార్టీల నుంచి బీఆర్ఎస్ లోకి జాయినింగ్స్ లో ఆయన వ్యూహాలు నెక్స్ట్ లెవల్**
**-కాంగ్రెస్ బలమైన నేతలు త్వరలో బీ ఆర్ఎస్ లో చేరనున్నారు.**
**-జిల్లాలో బీఆర్ఎస్ కు పూర్వవైభవం తెచ్చేందుకు రేగా అడుగులు**
**-కాంగ్రెస్, బీజేపీ నేతలు బీఆర్ఎస్ వైపు చూసేలా ఆపరేషన్ ఆకర్ష్ కు పదును**
**-ఇప్పటికే పలు పార్టీల నేతలతో సంప్రదింపులు**
**-త్వరలో ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్ లోకి చేరికలు**

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఆగస్ట్ 23 (తెలంగాణ పత్రిక)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఒక వెలుగు వెలిగి ప్రస్తుతం నిస్తేజం ఆవరించిన బీఆర్ఎస్ పార్టీకి పూర్వవైభవం తీసుకువచ్చే దిశగా ప్రయత్నాలు ప్రారంభమ య్యాయి. ప్రత్యర్థి పార్టీల అబద్ధాల మాటలకు బీటలు బారిన జిల్లా గులాబీ కోటకు మరమత్తులు చేయడంపై బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగ్ను దృష్టి సారించారు. పార్టీ నేతలను సమన్వయం చేయడం, పార్టీ కార్యకర్తల్లో మనోధైర్యం నింపడం, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ, కేంద్ర బీజేపీ ప్రభుత్వ వైఫల్యాలను, పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో అమలు చేసిన చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడం వంటి కార్యక్రమాలు రూపుదిద్దు కుంటున్నాయి. ముఖ్యంగా ప్రధాన ప్రత్యర్థి పార్టీలను నిస్తేజపర్చి బీఆర్ఎస్ లో ఉత్తేజం నింపేలా రేగ కాంతారావు వ్యూహరచన చేస్తున్నారు. నిజానికి భద్రాద్రి జిల్లాలో రాజకీయంగా రేగ కాంతారావు స్టైలే వేరు. బీఆర్ఎస్ బలోపేతానికి ఆయన రచించే ఎత్తుగడలు ప్రత్యర్థుల ఊహకందని విధంగా ఉంటాయి.వేరే పార్టీల నుంచి బీఆర్ఎస్ లోకి జాయినింగ్స్ లో ఆయన వ్యూహాలు నెక్స్ట్ లెవల్ అని ప్రత్యర్థులే మెచ్చుకున్న సందర్భాలు కోకొల్లలు.ప్రస్తుతం ఆయన జిల్లా అధ్యక్షుడుగా బీఆర్ఎస్ కు పూర్వవైభవం తెచ్చేందుకు అడుగులు వేస్తున్నారు.కాంగ్రెస్, బీజేపీ నేతలు బీఆర్ఎస్ వైపు చూసేలా ఆపరేషన్ ఆకర్ష్ కు ఆయన పదును పెట్టారు.ఇప్పటికే పలు పార్టీల నేతలతో సంప్రదింపులు జరిపినట్లు సమాచారం. ఇందులో భాగంగా కాంగ్రెస్,బీజేపీల నుంచి బీఆర్ఎస్ లోకి పెద్ద ఎత్తున చేరికలు ఉండేలా రేగా పావులు కదుపుతున్నారు.తొలుత జిల్లాకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నేతలను బీఆర్ఎస్ పార్టీ వైపు చూసే విధంగా చేయడం కోసం పావులు కదపడంలో సఫలీకృతులయ్యారు.రేగ కాంతారావుకి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తో మంచి ట్రాక్ రికార్డ్ ఉంది. కీలక నేతలు బీఆర్ఎస్ లో చేరడంలో ప్రధాన భూమిక పోషించిన రేగ కాంతారావు గులాబీ బాస్ కేసీఆర్ దృష్టినాకర్షించిన సందర్భాలు కూడా అనేకం తనదైన స్టైల్ లో ఇతర పార్టీలకు చెందిన ముఖ్య నాయకులను బీఆర్ఎస్ లో చేర్పించడంపై దృష్టి సారించారు. ఇప్పటికే కాంగ్రెస్ లో తీవ్ర అసంతృప్తితో ఉన్న పలువురు జిల్లా నేతలను రేగకాంతారావు సంప్రదించినట్లు సమాచారం. అధికారం లేనప్పుడు పార్టీ కోసం ఆస్తులు పోగొట్టుకొని మరీ పని చేసిన తమకు పార్టీ అధికారంలోకి వచ్చినా ఎలాంటి గుర్తింపు లేదని



పలువురు కాంగ్రెస్ నాయకుల్లో పెద్ద ఎత్తున అసంతృప్తి వ్యక్తమవుతోంది. అలాగే ఎన్నికల హామీలు అమలు చేయకపోవడం వల్ల ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల పెల్లుబికుతున్న ఆగ్రహ జ్వాలలు, కేసీఆర్ పాలనే అద్భుతంగా ఉందని వ్యక్తమవుతున్న అభిప్రాయాలు చూసి కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు.ఈ నేపథ్యంలో ముందే బీ ఆర్ఎస్ లో చేరాలనే ఆలోచనతో ఉన్నారు.అలాగే జిల్లాలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎంపీ ఒంటెద్దు పోకడలతో జిల్లాలో పలువురు కాంగ్రెస్ నేతలు కూడా గుర్రుగా ఉన్నారు. అలాంటి వారందరికీ గాలం వేసి బీ ఆర్ఎస్ లో చేరేవిధంగా రేగ కాంతారావు చాపకింద నీరులా ఇప్పటికే పని ప్రారంభించారు. బీ ఆర్ఎస్ వర్గాల ద్వారా అందిన సమాచారం మేరకు పార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి పెద్ద ఎత్తున చేరికలు ఉండనున్నాయి.

# కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం వామపక్ష, ప్రజాస్వామ్య ఉద్యమాలకు తీరని లోటు

**-సీపీఐ ఆదిలాబాద్ పట్టణ సమితి ఆధ్వర్యంలో ఘనంగా సురవరంకు నివాళులు**
**-సిర్ర దేవేందర్ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట చంద్రమౌళి, సీపీఐ ఆదిలాబాద్ పట్టణ కార్యదర్శి**

**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ -ఆగస్టు 23 :-**

సుప్రసిద్ధ కమ్యూనిస్టు యోధుడు, సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటేరియన్ సురవరం సుధాకరరెడ్డి మరణం వామపక్ష, ప్రజాస్వామ్య ఉద్యమాలకు తీరని లోటని సీపీఐ ఆదిలాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి మరియు సిపిఐ ఆదిలాబాద్ పట్టణ కార్యదర్శి చంద్రమౌళి అన్నారు.సీపీఐ ఆదిలాబాద్ పట్టణ సమితి ఆధ్వర్యంలో సీపీఐ జిల్లా కార్యాలయం భుక్తాపూర్ లో సూరవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా సీపీఐ ఆదిలాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి సిర్ర దేవేందర్ మరియు పట్టణ కార్యదర్శి చంద్రమౌళిలు. మాట్లాడుతూ సురవరం ఆరోగ్యం క్షీణించడంతో హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారన్నారు. సిపిఐ రాష్ట్ర 4వ మహాసభలు ముగిసిన కొద్ది నిమిషాలకే



తమ ఆత్మీయ నేత సురవరం మరణించిన వార్త తెలియడంతో సిపిఐ నాయకులు, పార్టీ శ్రేణులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారన్నారు. సురవరం సుధాకర్రెడ్డి 1942, మార్చి 25న ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కాన్రేవ్పల్లిలో జన్మించారు. ఆయన తండ్రి వెంకట్రామ్రెడ్డి. తెలంగాణ వైతాళికుడు, గోల్కొండ పత్రిక సంపాదకులు సురవరం ప్రతాపరెడ్డి స్వయాన సుధాకర్రెడ్డికి పెదనాన్న అవుతారన్నారు.ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అధ్యక్ష ప్రధాన కార్యదర్శిగా, అనంతరం కాలంలో ఎస్ఎఫ్, వైఎఫ్ జాతీయ అధ్యక్ష ప్రధాన కార్యదర్శిగా ఢిల్లీలో ఉంటూ దేశవ్యాప్త విద్యార్థి, యువజన ఉద్యమాల వ్యాప్తికి విశేష కృషి చేశారు. ఈ సందర్భంగా ఆయన నేతృత్వంలో పనిచేసిన అనేక మంది విద్యార్థి, యువజన నాయకులు తరువాత కాలంలో వివిధ రాష్ట్రాల్లో రాజకీయ నాయకులుగా ఎదిగారన్నారు.సురవరం సుధాకర్రెడ్డి చక్కని వాగ్ధాటి, విషయ స్పష్టత కలిగిన వక్త. ఒకతరం విద్యార్థి, యువజనులకు ఆయనో ఆకర్షణ. గుర్తింపు పొందిన పార్లమెంటేరియన్ గా కీర్తి గడించారన్నారు. 2008 నుండి సిపిఐ డిప్యూటీ జనరల్ సెక్రటరీగా పనిచేసిన తదుపరి 2012లో పాట్నాలో పార్టీ 21వ మహాసభలో ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు. పుదుచ్చేరి (2015), కొల్లాం(2018) మహాసభలో తిరిగి ఎన్నుకోబడిన సుధాకరరెడ్డి 2019 జులై 24న పార్టీ జాతీయ సమితి సమావేశంలో ఆరోగ్య కారణాలతో రిలీవ్ అయ్యారన్నారు. సురవరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని సీపీఐ పార్టీ తరపున తెలియజేస్తున్నామన్నారు. ఈ నివాళి కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మెస్రం భాస్కర్, చిల్కా దేవిదాస్, జిల్లా కౌన్సిల్ సభ్యులు గెడం కేశవ్, కట్ట కృష్ణస్వామి, యఐ్ ప్రతినిధి సాయన్న, సామజిక కార్యకర్త వి. వి ప్రసాద్, సిపిఐ సీనియర్ నాయకులు కే కిష్టయ్య, బత్తుల గంగారెడ్డి, జి వెంకటస్వామి, గజాంగుల రాజు, కే.గణపతి, నర్సింగ్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

## మిలాద్ ఉన్ నబి కమిటీ సభ్యులతో కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌష్ ఆలం సమావేశం

**– శాంతియుతంగా పండుగ జరుపుకోవాలి**



**కరీంనగర్ టౌన్,రాపాక శంకర్, ఆగస్టు 23(తెలంగాణ పత్రిక)**

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్లో శనివారం మిలాద్ ఉన్ నబి పండుగ సందర్భంగా నగరంలోని మర్కజీ మిలాద్ కమిటీ, సున్నీ మర్కజీ మిలాద్ కమిటీ, మదరసా అన్వార్ ఉల్ ఉలూమ్ కమిటీల పెద్దలతో పోలీసు కమిషనర్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పోలీసు కమిషనర్ మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాలు, మిలాద్ ఉన్ నబి పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని కమిటీ సభ్యులను కోరారు. పండుగలకు అవసరమైన అన్ని భద్రతా ఏర్పాట్లు కల్పిస్తామని హామీ ఇచ్చారు. మిలాద్ ఉన్ నబి పండుగ సందర్భంగా పది రోజుల పాటు నిర్వహించే జల్సాలు, చివరి రోజు జరిగే జులూస్ శాంతియుతంగా జరగాలని ఆయన సూచించారు. శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా సాధారణ షరతులతో కూడిన అనుమతి ఇస్తున్నామని పేర్కొన్నారు. శాంతియుత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని కమిటీ సభ్యులను కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ ఏసీపీ వెంకటస్వామి యాదగిరిస్వామి , ఇన్స్పెక్టర్లు రాంచందర్ రావు, సృజన్ రెడ్డి , జాన్ రెడ్డి , ఎస్సై భాస్కర్ రెడ్డి లు మిలాద్ ఉన్ కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

## 100 శాతం అక్షరాస్యత సాధించడం ఉల్లాస్ లక్ష్యం

**– ఉల్లాస్ జిల్లా కోఆర్డినేటర్ విజయకుమార్ రెడ్డి**



**దేవరుప్పుల, ఆగస్టు 23 (తెలంగాణ పత్రిక):**

గ్రామాల్లో నిరక్షరాస్యులకు చదువు నేర్పడం కొరకు ఉద్దేశించిన వయోజన విద్య కార్యక్రమం "ఉల్లాస్" ( అండర్ స్టాండింగ్ ఆఫ్ లైఫ్ లాంగ్ లెర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ) ఒకరోజు మండల స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని దేవరుప్పుల మండలంలోని జెడ్పిహెచ్ఎస్ కామారెడ్డి గూడెంలో నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి దేవరుప్పుల మండలంలోని 32 గ్రామపంచాయతీలకు చెందిన 32 మంది వివోఏలు, ఆయా గ్రామ పంచాయతీలకు చెందిన ప్రాథమిక పాఠశాలల నుండి ఒక్కో ఉపాధ్యాయుడు చొప్పున మొత్తం 64 మందికి శిక్షణ ఇచ్చారు. చదువు నేర్చుకోబోయే వారి కోసం 'అక్షర వికాసం' పాఠ్యపుస్తకాలను, బోధించే వాలంటీ ఉపాధ్యాయుల కోసం 'మార్గదర్శి' పుస్తకాలను, ఉల్లాస్ ప్రోచర్లను పంపిణీ చేశారు. మండలంలోని శిక్షణార్థులు ఈనెల 26న వాలంటీర్ టీచర్లకు గ్రామ స్థాయి శిక్షణను అన్ని గ్రామాలలో అందజేస్తారని ఎంఈఓ జి. కళావతి తెలిపారు. క్షణ శిబిరాన్ని సందర్శించిన ఉల్లాస్ జిల్లా కోఆర్డినేటర్ విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, చదువు నేర్పించడం వలన కలిగే ప్రయోజనాలను లబ్ధిదారులకు వివరిస్తే ఈ కార్యక్రమం విజయవంతం అవుతుందని, 100% అక్షరాస్యతను సాధించడం మనందరి లక్ష్యమని, త్వరలోనే 90 రోజుల బోధన కార్యక్రమం మొదలవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి జి తిరుపతిరెడ్డి, జి సుహాసిని ఆర్ పిలుగా వ్యవహరించారు. ఏపీఎం శోభ కార్యక్రమానికి హాజరై ఉల్లాస్ ను విజయవంతం చేయాలని సి ఏ లకు సూచించారు. కార్యక్రమంలో జి రవీందర్ రెడ్డి, బి. యాకె స్వామి, జి రామచందర్, ఎం నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## అమావాస్య సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం



**నేరేడుచర్ల: ఆగస్టు 23 తెలంగాణ పత్రిక**

వాసవి కన్యక పరమేశ్వరి సేవ కమిటీ నేరేడుచర్ల అధ్వర్యంలో అమావాస్య సందర్భంగా " మహా అన్నదానం " దాదాపు 500 మందికి జరిగింది . దాతల సహాయ సహకార లతో జరిగినది. కావున దాతలందరికి మిద్వారా ప్రత్యేక దాన్యవాదములు తెలియచేయుచున్నాం ఇందులో పాల్గొన్నారు .. రాచకొండ శ్రీనివాసరావు . కొత్త లక్ష్మణ్ .. పుటుకురి నటరాజు .. కందిబండ శ్రీనివాసరావు .. పోలిశెట్టి వెంకటేశ్వర్లు... జులరి అశోక్... బోనగిరి అంజయ్య... పోతుగంటి సత్యనారాయణ ... పాలువాయి కృష్ణమూర్తి ...నీలా శ్రీనివాస్ ... చెరుకు రాము.. గుంటూరు శ్రీనివాసు ...నోముల రామారావు ... పాలువాయి గోపాలకృష్ణ .. విరవెల్లి శ్రీనివాస్ ... వయిడిమర్రి వాసు .. కంది బండ రవి....కొత్తరాము వజ్రపు చిన్న వెంకటేశ్వర్లు .. పుటుకురి చిన్న సైదయ్య ...కంది బండ సైదయ్య... చెక్క గురునాధం ... అనిల్ గుప్త ...చారి పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# ఇచ్చోడా ఆసుపత్రి లో నిరుపయోగంగా పడి ఉన్న అంబులెన్సు




తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - ఆగష్టు 23 :-

ఎంపీ నిధులచే సమకూర్చిన బోథ్ నియోజకవర్గం అంబులెన్స పేద ప్రజలకు అత్యవసర పరిస్థితిలో ఉపయోగపడడానికి గతంలో 2014 కాలంలో ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ ఎంపీ నిధుల సహకారంతో అంబులెన్స్ ఏర్పాటు చేశారు బోథ్ నియోజకవర్గంలో కేంద్రం లో లేకుండా ఇచ్చోడ ఆసుపత్రిలో ఉంచారు.అప్పటినుండి ఇప్పటివరకు నిరుపయోగంగానే ఉంది లక్షలు వెచ్చించి పెట్టిన ప్రజా ధనం వృధా అవుతుంది. ఈ అంబులెన్సు కు సంబంధించిన డ్రైవర్ ను 104 సిబ్బంది ని సమకూర్చారు. డ్రైవర్ కు అంబులెన్స్ పని లేకపోవడంతో ఆసుపత్రిలో గల సిబ్బంది దగ్గర విధులు నిర్వహిస్తున్నారు. అంబులెన్స్ నిరుపయోగంగానే ఉంది,డ్రైవర్ కు పని లేకుండా పోయింది,పేద ప్రజలకు అందని ద్రాక్షలా మారింది. ఇప్పటికైనా జిల్లా వైద్యాధికారి ఆలోచన చేసి బోథ్ నియోజకవర్గ కేంద్రంలో అంబులెన్స్ ను పెట్టి ప్రజలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు వాపోతున్నారు.

## హాథిరాం బాపు మఠం కూల్చివేతని నిలిపివేయాలి

మునగాల - ప్రతినిధి, ఆగస్టు 23, (తెలంగాణ పత్రిక)



కలియుగ దైవంగా భావించే తిరుపతిలోని శ్రీశైలం వెంకటేశ్వర స్వామి ఆలయంలోని దిగ తిరుపతిలో హాతిరాం బాపునడియాడిన,హాతి రాంబాపు మఠం కూల్చివేతను నిలుపుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి టిడిపి గిరిజన విభాగం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ కమిటీ, %వాన్గూూ% కేంద్ర కమిటీ తరపున మరి మరి మని తెలంగాణ తెలుగుదేశం పార్టీ గిరిజన విభాగం మాజీ వైస్ ప్రెసిడెంట్ బానోతు వెంకటరామ్ నాయక్ అన్నారు. తిరుమల తిరుపతిలోని స్థానికంగా హాథిరాం బాపు మఠం కూల్చివేత కార్యక్రమమునకు నిరసనగా భారతదేశంలోని బంజార సంత్ సాధువులు బంజారా ప్రజా ప్రతినిధులు, బంజారా సంఘాలు మరియు తిరుమలలోని స్థానికంగా ఉన్నటువంటి వేలాదిమంది హతి రాంబాపు భక్తులు గత కొన్ని రోజులుగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్న అతి ముఖ్యమైన పరిస్థితిని కూడా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలకించి. భారతదేశంలోని 15 కోట్ల మంది బంజారాల దైవం హతి రాం బాపు చారిత్రక మఠం కూల్చివేత ఆదేశాలను తక్షణం రద్దు చేసి కోట్లాది మంది బంజారాల మన్ననలు పొందుతారని ఆశిస్తున్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

బోయినిపల్లి (తెలంగాణ పత్రిక, ఆగస్టు, 23)



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం లో ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోరేం, గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ బాలు, తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఐదువేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు వేముల చిరంజీవి, ఉపాధ్యక్షుడు రాజశేఖర్,ప్రధాన కార్యదర్శి మహమ్మద్ షాదుల్లా, కోశాధికారి రోమాల తిరుపతి,సభ్యులు రెడ్డవేణి తిరుపతి, దుంపటి శ్రీనివాస్, బుర్ర శివ, మజీద్, సంపత్, పాల్గొన్నారు.

## బోథ్ నియోజకవర్గం పొలాల అమావాస్య ఎద్దుల పండుగ

-కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్,
బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

(తెలంగాణ పత్రిక, ఆగస్టు, 23)



ఆదిలాబాద్ జిల్లా నియోజకవర్గం లో ఘనంగా అధికారికంగా తాంసీ మండల కేంద్రం నందు జరిగిన లిపొలాల అమావాస్య ఎద్దుల పండుగ జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, స్థానిక బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, ఇతర ప్రజా ప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు, పాల్గొని పండుగను విజయవంతం చేశారు. అత్యంత సుందరంగా అలంకరించిన ఎద్దులకు బహుమతులను ప్రదానం చేశారు.

# ఆగస్టు 26న విదేశాల్లో ఉపాధి అవకాశాల పై కలెక్టరేట్ లో అవగాహన సదస్సు

-జిల్లా పరిశ్రమల అధికారి ఏ. కీర్తి కాంత్
-ఆసక్తి గల నిరుద్యోగులు ఆగస్టు 26 అవగాహన సదస్సు సద్వినియోగం చేసుకోవాలి
-టామ్ కామ్ ఉపాధి అవకాశాల పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా పరిశ్రమల అధికారి

పెద్దపల్లి, ప్రతినిధి ఆగష్టు 23 ( తెలంగాణ పత్రిక)

ఆగస్టు 26న విదేశాల్లో ఉపాధి అవకాశాల పై కలెక్టరేట్ లో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని లిజిల్లా పరిశ్రమల అధికారి ఏ. కీర్తి కాంత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ ఓవర్సీస్ మాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (TOMCOM) ద్వారా రాష్ట్ర యువతకు సురక్షితమైన చట్టబద్ధమైన విదేశీ ఉపాధి అవకాశాలను కల్పించడం జరుగుతుందని అన్నారు. టామ్ కామ్ విదేశీ నియామకదారులతో అనుసంధానం చేసి, అవసరమైన డాక్యుమెంటేషన్, శిక్షణ, ప్లేస్‌మెంట్ వంటి సదుపాయాలు అందిస్తోందని తెలిపారు.జపాన్ లో ప్రస్తుతం నర్సింగ్ కేర్ (14-16 లక్షలు వార్షిక ప్యాకేజ్), జర్మనీ లో ఎలక్ట్రిషియన్ ( 32.76- 34.80 లక్షలు వార్షిక ప్యాకేజ్), ఇజ్రాయెల్ లో కన్స్ట్రక్షన్ వర్కర్: (19.20 లక్షలు వార్షిక ప్యాకేజ్), ఫిజీ -ఫిట్టర్ / ఎలక్ట్రిషియన్ / సర్వీస్ టెక్నీషియన్ ( 6-10 లక్షలు వార్షిక ప్యాకేజ్)గ్రీస్ - హౌస్‌కీపింగ్ / వెయిటర్ / ఎలక్ట్రిషియన్ / మేసన్ (12 లక్షలు వార్షిక ప్యాకేజ్), ఇతర అవకాశాలు పోర్చుగల్, యుఏఈ దేశాల్లో అందుబాటులో ఉన్నాయన్నారు.ఆగస్టు 26న పెద్దపల్లి కలెక్టరేట్ సమావేశ మందిరంలో టామ్ కామ్ ద్వారా విదేశాలలో ఉపాధి అవకాశాల పై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఆసక్తి గల హాజరై తమ సందేహాలను నివృత్తి చేసుకొని టామ్ కామ్‌లో నమోదు చేసుకోవాలని ఆయన కోరారు టామ్‌కామ్‌కి దరఖాస్తు చేసుకోవడానికి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జనరల్ మేనేజర్, జిల్లా పరిశ్రమల కేంద్రం, గది నం. 231 ఆగస్టు 26 వరకు సంప్రదించాలని జిల్లా పరిశ్రమల అధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు

# విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

-జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ , జడ్జి కే స్వప్న రాణి

పెద్దపల్లి, ప్రతినిధి ఆగష్టు 23 ( తెలంగాణ పత్రిక)




రోజురోజుకు పెరుగుతున్న నేరాలను అరికట్టేందుకు ప్రతి విద్యార్థి చట్టాలపై అవగాహన పెంచుకోవాలని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ జడ్జ్ స్వప్నరాని అన్నారు. శనివారం సుల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో చట్టాలపై విద్యార్థులకు అవగాహన సమావేశాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా జడ్జి స్వప్న రాణి మాట్లాడుతూ ఉన్నత న్యాయస్థానాలు అందరికీ న్యాయం జరగాలన్న ఉద్దేశంతో అన్ని కోర్టుల్లో లీగల్ సర్వీసెస్ అథారిటీల ద్వారా న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహిస్తూ చట్టాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. అన్యాయం జరిగిన వెంటనే లీగల్ సర్వీసెస్ అథారిటీని సంప్రదిస్తే ఉచితంగా న్యాయం అందిస్తారని తెలిపారు. యువతను చెడు మార్గాన నడిపించేందుకు వారి స్వార్థం కోసం చెడు వ్యసనాలకు అలవాటు చేస్తున్నారని చాకెట్ల రూపంలో అందుబాటులోకి తెస్తున్నారని వాటికి దూరంగా ఉండాలన్నారు. చెడు వ్యసనాలకు అలవాటు పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు, చదువుతూనే ఏదైనా సాధించవచ్చునన్నారు.మైనర్లు వాహనాలు నడపరాదని మైనర్లు వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే వారి తండ్రులను జైలుకు పంపుతారని తెలిపారు. వాహనాల చట్టం , సోషల్ మీడియా, సైబర్ క్రైమ్ చట్టంపై పలువురు న్యాయవాదులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో న్యాయవాదులు టి నరేష్ పటేల్ , ఆర్ ఝాన్సీ, శరత్ తో పాటు పాఠశాల ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జానహిత పాదయాత్ర ను విజయవంతం చేయండి

-బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బీంరెడ్డి మహేశ్వర్ రెడ్డి

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఆగస్టు, 23)



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం చొప్పదండి నియోజకవర్గం లో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఆధ్వర్యంలో ఆదివారం తలపెట్టిన జనహిత పాదయాత్రను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి, తెలిపారు . అలాగే బోయినిపల్లి మండలంలోని కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి వర్గ విభేదాలు లేవని తెలిపారు. బోయినిపల్లి లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో చొప్పదండి నియోజకవర్గం లోని గంగాధర మండల ఉప్పరమల్యాల, నుండి మధురానగర్, వరకు జనహిత పాదయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు ఈ పాదయాత్రకు రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణులు హాజరైతున్నందున బోయినిపల్లి మండలం నుండి అధిక సంఖ్యలో నాయకులు,కార్యకర్తలు, ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. బోయినిపల్లి కాంగ్రెస్ పార్టీలో వర్గ విభేదాలు ఉన్నాయని ప్రతిపక్ష పార్టీలు రాద్ధాంతం చేస్తున్నాయని కానీ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పనిచేస్తున్నామని ఎలాంటి విభేదాలు లేవని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పిట్టల రమేష్, నాయకులు కొప్పుల నగేష్, ద్యావ మహిపాల్ రెడ్డి, నల్లమోహన్, బోయిని పరుశురాం,తదితరులు పాల్గొన్నారు.

# చేయూత పింఛన్ దారుల మహాగర్జన సన్నాహక సదస్సును విజయవంతం చేయాలి

అనంతగిరి : ఆగష్టు 23 (తెలంగాణ పత్రిక )



ఈనెల 31న కోదాడలో నిర్వహించే వికలాంగుల,వితంతులు,వృద్ధులు చేయూత పెన్షన్ దారుల మహా గర్జన సన్నాక సదస్సులో పాల్గొని విజయవంతం చేయాలని బి హెచ్ పి ఎస్ రాష్ట్ర మహిళా నాయకురాలు రావి స్నేహలత చౌదరిపిలుపునిచ్చారు. శనివారం మండల పరిధిలోని రంగయ్య గూడెం గ్రామంలో పింఛన్ దారులు కలిసి రాష్ట్ర ప్రభుత్వ నుండి జరుగుతున్న అన్యాయాన్ని వారికి వివరించి సన్నాహక సదస్సుకు ఆహ్వానించారు.ఈ సందర్భంగా రావి స్నేహలత చౌదరి మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం వికలాంగులకు 6000 వృద్ధులకు వితంతువులకు నేత గీత బీడీ కార్మికులకు 4000 చేయూత పెన్షన్లు అందిస్తానని ఇచ్చిన మాట తప్పిందన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాలు మేరకు సెప్టెంబర్ 9న హైదరాబాద్ పరేట్ గ్రౌండ్లో జరిగే చేయూత పెన్షన్ దారుల మహా గర్జన విజయవంతం చేసేందుకుగాను కోదాడ లో నిర్వహిస్తున్న మహాగర్జన సన్నాహక సదస్సు లో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాంజీ చాంద్ తదితరులు పాల్గొన్నారు.

## హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ విఫలం

- మేకల ప్రభాకర్ యాదవ్



గంగాధర ఆగష్టు 23 (తెలంగాణ పత్రిక) :

గంగాధర మండలం మధురనగర్‌లో అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రవణ్‌కుమార్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేకల ప్రభాకర్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన రైతు రుణమాఫీ, మహిళలకు నెలకు 2500, వృద్ధులకు 4000 పెన్షన్, ప్రతి ఆడబిడ్డకు తులం బంగారం, రైతులకు 15వేల రైతు భరోసా వంటి హామీలు అమలు చేయలేదని విమర్శించారు. కేంద్ర నిధులతోనే గ్రామాభివృద్ధి జరుగుతుందని, వాటిని కాంగ్రెస్ తమ సొంతం అని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. రేపు గంగాధరలో జరగనున్న కాంగ్రెస్ పాదయాత్రకు ముందు హామీలపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ ప్రజలను మోసం చేశాయని, రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెబుతారని మేకల ప్రభాకర్ యాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేసిన మాజీ కౌన్సిలర్ బావ0డ్ల మంజుల మధు



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి)

కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని గాంధీ నగర్ లో వినాయక చవితిని పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ బావ0డ్ల మంజుల మధు శనివారం ఉచితంగా కాలనీ వాసులకు మట్టి గణపతి పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు అందరూ మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడాలని వారు సూచించారు, అందరూ కలిసికట్టుగా పండుగను జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com